website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం




బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక

సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఓరుగంటి మల్లిక్

విడిప్రతి : రూ. 15/-

మే 2017 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-



కళా తపస్వి శ్రీ కె. విశ్వనాథ్‌కి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు లభించిన సందర్భముగా శుభాకాంక్షలతో....

ప్రత్యేక వ్యాసం లోపలి పేజీల్లో....

మయూర్ అగరుబత్తీలు



మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు



ఉచితం
మయూర్
టాయ్‌క్లీన్
టాయిలెట్ క్లీనర్‌తోపాటు
45-00 రూ॥ల
విలువ గల
మయూర్ హెర్బల్ ఫినాయిల్
ఉచితం

# అద్భుతం ! ఆశ్చర్యం !! ఆనందం !!!



సాయిబాబా ఆత్మీయ పత్రికైన "సాయిసన్నిధి" పత్రికను తమ గ్రామాల్లోని
బాబా మందిరాల్లో పంచుతామంటే తమ కుటుంబంలోని సమస్యలు తీరడం....
అమ్మాయి/అబ్బాయి వివాహం కుదరడం.... మానసిక శాంతి కలగాలని....
ఆర్థిక సమస్యలు, కుటుంబ ఆస్థి తగాదాలు....
కోర్టు వ్యవహారం ఇంకా ఒకటేమిటి భక్తిశ్రద్ధలతో బాబాను
స్మరించుకొని నా సమస్యతీరితే బాబా మందిరంలో "సాయిసన్నిధి" పత్రికలు
నా శక్త్యానుసారం ఉచితంగా పంచుతామని కోరుకోవడం ఆలశ్యం
బాబా తనపై సమస్య వేసుకుని పరిష్కరించడం జరుగుచున్నది.
ఇది అద్భుతం కాదా ! ఆశ్చర్యం కాదా !!
ఆనందం కాదా మీరే చెప్పండి !!!

**బాబా మందిరంలో బాబా ఎదుట నిలచి**
**తమ కోర్కెలను భక్తి శ్రద్ధలతో చెప్పుకొని కోరికలు నెరవేరిన తర్వాతనే**
**" సాయిసన్నిధి " పత్రికలు బాబా మందిరంలో పంచిన భక్తులు వీరు....**

**ఇంకెందుకు ఆలశ్యం మీరు కూడా భక్తిశ్రద్ధలతో బాబాను మనసులో**
**మీ కోర్కెను చెప్పుకుని ఆ కోర్కె నెరవేరితే ' సాయిసన్నిధి ' పత్రికలు**
**మీ శక్త్యానుసారం పంచుతామని మ్రొక్కుకొని మీ సమస్యలను పరిష్కరించుకోండి !**

సాయిసన్నిధి ప్రతుల కోసం : **సాయిసన్నిధి,**
బాబా భక్తుల ఆత్మీయ మాస పత్రిక
శివాలయం వీధి, మార్కాపురం- 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595, 99124 17906

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గథామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

<u>గమనిక</u>:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. <u>చిరునామా</u> :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING
I.F.S.Code: S.B.I.N0012918
SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720,
I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.
**డి.డి.లు యజ్ఞోపవీతం,** <u>మార్కాపురం</u> పేరుతో పంపవచ్చు.
యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

| | |
|---|---|
| 1.దేశభక్తి | 2.హిందుత్వం |
| 3.ఆస్తికత్వం | 4.సదాచారాల సంరక్షణ |
| 5.వేదాల పరిరక్షణ | 6.శీలత |

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.

మేనేజర్, యజ్ఞోపవీతం, పక్రటనల విభాగం.



ప్రారంభం: అక్టోబర్-2004


# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.




### గాయత్రి మంత్రం

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్




**సంపుటి : 15(9) మే-2017 సంచిక : 2**


నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించు కోవాలి.(15-9-1895న బ్రహ్మావాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు. *పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.*-స్వామి వివేకానంద.

## విషయసూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | : 5 |
| జూన్‌నెల ముహూర్తాలు,పండుగలు,సెలవులు | : 6 |
| కళాతపశ్వికి దాదాసాహెబ్ పాల్కే అవార్డు | : 7, |
| కార్పోరేషన్‌వార్తలు | : 8 |
| వార్తలు | : 9,10,11 |
| **ధారావాహికం:**ఉపనిష్కథలు-అమరుడెవరు? | : 12,13, |
| కరణకమ్మ పేరు ఎలా వచ్చింది? | : 14 |
| **ధారావాహికం:** వ్యక్తిత్వ వికాసం- సౌకేందుకు వజ్రపుటుంగరం | : 15 |
| గరుడ ప్రకారం ఈసూచనలు పాటిస్తే అంతా విజయాలే! | : 16 |
| **ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం | : 17,18 |
| బౌద్ధావతారం -శ్రీయం.చంద్రశేఖరశర్మ,బెంగుళూరు | : 19 |
| ఎవరు బ్రాహ్మణులు? ఏది బ్రాహ్మణ వాదం? | :20,21 |
| **ధారావాహికం:** వికాసమంత్రాలు-5 | : 21 |
| సంధ్యావందనం బ్రాహ్మణుల ప్రధాన కర్తవ్యం | : 22 |
| త్రిపురాంతక క్షేత్రంలో జరిగే పూజా కార్యక్రమ వివరాలు | : 23 |
| **ధారావాహికం:** రామాయణంలో వివిధ పాత్రలు- శ్రీలక్కరాజు | : 24 |
| పూజలో కొబ్బరికాయ కుళ్ళితే,పువ్వువస్తే . .. దేనికి సంకేతం | : 25 |
| మనిషిమరణించినా వినియోగపడే అవయవాలు | : 26 |
| మీ సహకారంతో బ్రాహ్మణుల ఘనతను ప్రపంచానికి చాటుతాం | : 27 |
| **ధారావాహికం:** పురాణ మీమాంస -శ్రీకప్పగంస్తుల | : 28 |
| **ధారావాహికం:** మహిళాపేజి:క్రిష్‌తీస్తున్న "మణికర్ణిక"చిత్రం | : 29 |
| **ధారావాహికం:**ఆరోగ్య యజ్ఞం-ఈసూచనలు పాటిస్తే టెక్షన్‌నుండి విముక్తి | : 30 |
| **ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం | : 31 |
| **ధారావాహికం:**చిన్నారుల పేజి-శీలసంపద | : 32 |
| మహాశక్తిరూపిణి-కవిత | : 33 |
| మే రాశిఫలాలు | : 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : 36 |
| హైదరాబాద్‌వివాహ సమాచారం | : 37 |
| వార్తలు | : 38 |



email : yagnopaveetham@gmail.com
Website : www.yagnopaveetham.com

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985748012.
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

### విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.
శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.
శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.
శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:8096875111.
శ్రీసోమయాజుల రవీంద్రశర్మ,తోఫ్రాన్,మెదక్‌జిల్లా,సెల్:9440324181.
శ్రీలోకా రమేష్ చంద్ర,కనిగిరి,ప్రకాశంజిల్లా,సెల్: 9912309893.

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది. ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్ పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలుపంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్‌చేయ వచ్చును.**

### పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావం దనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.**మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐ కి లేదా సిండికేట్ బ్యాంకు అకౌంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.

**2.**మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్‌కు ఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.

**3.**నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు **బ్యాంకు సర్వీసు చార్జీలు రూ.57.50అదనంగా చెల్లించాలి.** అలా చెల్లించక పోతే మీరు మాకు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.

**4.**పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంప వచ్చు.

**5.**సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

**మరోముఖ్యవిషయం:** మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందు కోసం పైకం పంపింది తెలుపుతూ సెల్**9966250595**కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.

- సంపాదకులు.

## ఏప్రిల్ నెలలో 'యజ్ఞోపవీతం కటుంబంలో చేర్పించిన ఆత్మీయులు

మానెల్లూరు ప్రతినిధి శ్రీవంకా శ్రీహరి ప్రసాదరావు-5వార్షిక చందాలు
మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీ ఏ.సుదర్శనరావు,-3వార్షిక చందాలు
మా ఆత్మీయులు శ్రీయస్.నరసింహారావు,ఖమ్మం-3వార్షిక చందాలు
మా ఆత్మీయులు శ్రీడా॥ బి.సూర్యనారాయణ,వెంకటగిరి-ఒక వార్షికచందా.
త్రిపురాంతకం అఖిలబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం వారు -5 వార్షికచందాలు

## సంపాదకునితో ముఖాముఖి

ఈ శీర్షికను వచ్చే నెలనుంచి ప్రారంభిస్తున్నాము. పత్రిక సంబంధించిన విషయాలు,లేదా బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్‌కు సంబంధించిన విషయాలు,బ్రాహ్మణ సంఘాలు ఇతరత్రా సమాచారం కోసం పాఠకులు నేరుగా ప్రశ్నలు పంపవచ్చు.వాటికి సంపాదకులు నేరుగా సమాధాన మిస్తారు.

ప్రశ్న క్లుప్తంగా ఉండాలి.ప్రశ్న అర్థవంతంగా ఉండాలి. ఒక పోస్టుకార్డు మీద మాత్రమే వ్రాసి పంపాలి.

***సంపాదకులనితో ముఖాముఖి,కేరాఫ్ యజ్ఞోపవీతం,శివాలయం వాధి,మార్కాపురం-523313,ప్రకాశంజిల్లా,ఏ.పి,కు పంపండి.***

### పాఠకులపేజీ

**ఈ పేజీ పూర్తిగా పాఠకులకే కేటాయించబడింది. యజ్ఞోపవీతం పత్రికలో ప్రచురింపబడిన వ్యాసాలపై, శీర్షికలపై,లేఖలు వ్రాయవచ్చు.**

పాఠకులపేజి,కేరాఫ్ యజ్ఞోపవీతం,
5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316


### యం.ఓ పంపే చందాదారులకు సులువైన మార్గం

మీరు పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపుతున్నారు. అలాగాక మీ ఊరిలోని పోస్టాఫీస్ ఆన్‌లైన్ సదుపాయం వున్నవారు ఈ విధంగా చేయవచ్చు. **ఓరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును.** మీరు ఈ. యం.ఓ కు అయ్యే రూ.100/-లకు రూ.5/- పోస్టల్ కమీషన్ **ఖర్చు కూడా లేకుండా** నేరుగా మాఖాతాకు జమచేయవచ్చు. అయితే మీరు ఏరోజు, ఎంత మొత్తం, ఎందుకోసం జమచేసింది ***మాసెల్:9966 250 595/ 9440458966కు యస్.యమ్.యస్ తప్పక పంపాలి.*** అలాచేయలేని వారు పోస్టాఫీసులో **0.50** పైసల కార్డు తీసుకుని మీరు పైకం కట్టిన తేది, ఎందు కోసం, ఎంత మొత్తం పంపింది మా కార్యాలయానికి తప్పక తెలియపర్చాలి. ***అలా చేయకపోతే మాకు వివరాలు తెలియక మీరు కోరుకున్నది పంపడానికి వీలు పడదని గమనించగలరు.***

**యజ్ఞోపవీతం,శివాలయంవీధి, మార్కాపురం-523316, పక్రాశంజిల్లా,ఆంధప్రదేశ్**

**భయంకరమైన ఊహల కంటే ప్రస్తుతం ఉన్న భయమే నయం.**

గాయత్రి యంత్రం






సంపాదకీయం

# శంకరజయంతులు ఎవరికోసం?

తెలుగు రాష్ట్రాల్లో శంకజయంతి ఉత్సవాలు అనాదిగా సాంప్రదాయబద్ధంగా నిర్వహించబడుతున్నాయి.చాలా సంతోషించదగ్గ విషయం. బ్రాహ్మణ సంఘాలు ఎక్కడైనా ఉన్నాయంటే వారు చేసే ఏకైక కార్యక్రమంగా రూపుదిద్దుకొంటుంది. అయితే...ఇటీవల ఈ కార్యక్రమం కూడా మొక్కుబడి కార్యక్రమంగా భక్తిశ్రద్ధలు లేకుండా తాము బ్రాహ్మణ సంఘ నాయకులమని చెప్పుకొనేందుకు వినియోగించుకొనేలా ఉపయోగపడుతుంది.గతంలో స్వచ్ఛంధంగా చేసే పురోహితులు ఉండేవారు.పూజా కార్యక్రమాలు ఎంతో భక్తిశ్రద్ధలతో చేయడం జరిగేది. రాను రాను పురోహితులు వారి వృత్తి వ్యాపకాలతో బిజీ అయిపోయారు. శంకరజయంతి నిర్వాహకులు సంభావన ఇచ్చినా,వారు తమస్థాయికి వచ్చే సంభావన రాదని వారు దూరమవుతున్నారు. ఇహ నిర్వాహకులు బ్రాహ్మణులందరూ సకుటుంబంగా హాజరయ్యే కార్యక్రమంలో తాము బ్రాహ్మణ సంఘ నాయకుడ్నని ప్రచారం చేసుకోవడానికి తద్వారా తమకు గుర్తింపు ఆశిస్తూ,తద్వారా లబ్దిపొందే స్థితిలో ఉన్నారు.దీనికితోడు మరోమానియా తయారయ్యింది. అర్హతను బట్టీ గాక వారికి అనుకూలమైన వారికి ఆ హాజరైన మందిలో శాలువకప్పి వారి గొప్పతనాన్ని చాటుకోవడం జరుగుతున్నది. భక్తిశ్రద్ధలు కొరవడుతున్నాయి. బ్రాహ్మణుడు ఆదర్శవంతుడిగా ఉండాలి. అలాగాక మనం ఈ విధమైన గొప్పలకు,స్వలాభాలకు పాల్పడ్డంతో శంకరజయంతి నిర్వహణ అపహాస్యమవుతుంది.

శంకరజయంతి జరుపడానికి కొన్ని ప్రాంతాల్లో పెద్ద ప్రహసనంలా తయారయ్యింది. జయంతి జరిపే స్థలం,చందాల సేకరణ, వర్గాలకు దారితీస్తున్న స్థితి అక్కడక్కడా జరుగుతున్నది. శంకరజయంతిలో సామూహిక ఉపనయనాలు,సామూహిక భోజనాలు. పూజాదికాలపై శ్రద్ధ లేక కేవలం భోజనాలకు హాజరుకావడం, ఆ భోజనాలకోసం హడావిడిపడడం భోజనాలు అనంతరం తమ ఇళ్ళకు వారు వెళ్ళిపోవడం చాలా ప్రాంతాల్లో జరుగుతున్నదే. భోజనాలకు ముందుగానీ ఆ తర్వాత గానీ మనస్థితి గతులమీద చర్చగానీ,వివిధ అంశాలమీద ప్రసంగాలు కూడా కరువవుతున్నాయి. ఇక కొందరు స్వార్ధపరులకు శంకరజయంతికి డబ్బులు దండుకొనేందుకు మార్గమయ్యిందని ఇలా చెప్పడానికి బాధపడుతున్నాం. శంకరజయంతి పేరుతో చందాల వసూలు చేస్తూ,దానిలో మిగుల్చుకుంటున్న స్వార్ధపరులు ఉన్నారు. జమాకర్చులు చెప్పరు. అవి వసూలుచేసిన వారి జోబులకే చేరుకుంటున్నాయి. ఇది సామాన్య బ్రాహ్మణునికి తెలియదు. ఇది మన బ్రాహ్మణ కార్యక్రమం అని ధారణంగా చందాలిస్తే అదికాస్త స్వార్ధపరులు స్వాహాకు ఉపయోగపడుతుంది. హే శంకరాచార్య నీవే వారికి మంచి బుద్ధిని ప్రసాదించు!



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com



# వైశాఖ మాస మహత్మ్యం
# జులై ముహుర్తాలు,పండుగలు,

వైశాఖ మాస మహత్మ్యం

వైశాఖమాసంలో జలదానము మిక్కిలి శ్రేష్ఠమమైనది. అందుకే వైశాఖ మాసంలో చలివేంద్రాలు కట్టించి,దాహమేసిన వారిని దాహము తీర్చిన సమస్త పాపాలూ నశిస్తాయి. దప్పిక తీర్చుటకు లంగానీ..ఎండకు గొడుగును గానీ,పాదాలకు పాదరక్షలు గానీ శరీర తాపం తగ్గుటకు విసనకర్రను గానీ దానమిస్తే సమస్తపాపాలు తొలగిపోతాయివైశాఖ మాసం ఆరంభం కాగానే ఒక బీద బ్రాహ్మణునకు కలశం నిండా జలం పోసి దానం చేసి నమస్కరిస్తే అన్ని దానిల కన్నా ఈ దానం మిక్కిలి ఫలము పొందుతాడు. ఈ మాసంలో ఒక బ్రాహ్మణుడికి గొడుగును దానం చేస్తే విష్ణుమూర్తి సంతోషించి సకలైశ్వర్యాలు ఇస్తాడు. కాలిజోళ్ళు(పాదరక్షలు) ఎవరు దానమిస్తారో ఆ పుణ్యాత్ముడు తన అవసాన కాలాన యమకింకరులు తనను తీసుకుని పోవుటకు వచ్చినపుడు ఆ యమకింకరులను నిర్భయంగా తరిమికొట్టి విష్ణు సాయుజ్యాన్ని పొందుతాడు. ఉత్తమ బ్రాహ్మణుడికి జలపాత్ర,విసనకర్ర,గొడుగు,కాలిజోళ్ళు దానమివ్వాలి. అన్నిదానాలకంటే అన్నదానం గొప్పది.ఎండలో అలసి వచ్చిన విప్రునకు తన శక్తి కొలది స్వల్పమైననూ భోజనము పెడితే కోటి దానాలు చేసిన పుణ్యఫలం కలుగుతేంది.

జూన్ నెల ముహుర్తాలు

1వతేది గురువారం జ్యేష్ట శుద్ధ అష్టమి మఖ కర్కాటక ఉదయం.9.24ని॥లకు వివాహం,గృహప్రవేశం.

2వతేది శుక్రవారం జ్యేష్ఠ శుద్ధ నవమి ఉత్తర మేష తెల్ల॥ 3.59ని॥లకు వివాహం.జ్యేష్ట శుద్ధ నవమి ఉత్తర మఖర రాత్రి.10.44ని॥లకు వివాహం.

4వతేది ఆదివారం జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి చిత్తా మేష తెల్ల॥ 3.51ని॥లకు వివాహం,జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి హస్త కర్కాటక ఉద॥ 9.12ని॥లకు వివాహం,గృహారంభం.జ్యేష్ట శుద్ధ ఏకాదశి చిత్తా మకర రాత్రి.10.36ని॥లకు వివాహం.

14వతేది బుధవారం జ్యేష్ఠ బహుళ పంచమి ధనిష్ట మేష తెల్ల॥ 3.12ని॥లకు వివాహం.

15వ తేది గురువారం జ్యేష్ఠ బహుళ షష్ఠి శతభిషం వృషభం తెల్ల॥ 4.35ని॥లకు వివాహం,జ్యేష్ఠ బహుళ షష్ఠి శతభిషం మకరం రాత్రి.9.53ని॥లకు వివాహం.


17వతేది శనివారం జ్యేష్ఠ బహుళ అష్టమి ఉత్తరాభాద్ర మేష తెల్ల॥ 3గంటలకు వివాహం,జ్యేష్ట బహుళ అష్టమి ఉత్తరాభాద్ర మకర రాత్రి.9.45ని॥లకు గృహప్రవేశం.

18వ తేది ఆదివారం జ్యేష్ఠ బహుళ నవమి రేవతి మేష తెల్ల॥ 2.56ని॥లకు వివాహం,జ్యేష్ఠ బహుళ నవమి రేవతి మకర రాత్రి.8.01ని॥లకు గృహప్రవేశం.స30వతేది శుక్రవారం ఆషాడ శుద్ధ సప్తమి ఉత్తర కన్య మధ్యాహ్నం.12.17ని॥లకు వ్యాపారం.

జులై నెల 24వతేది ఆషాడ మాసం నుండి ఆగష్టు 24వ తేదీ వరకు ముహుర్తాలు లేవు.

## జులై నెల పండుగలు,సెలవులు

**1వతేది మహిషాసుర మర్దినీ దేవీ పూజ**
**4వతేది తొలి ఏకాదశి.**
**5వతేది చాతుర్మాస్య వ్రతారంభం.**
**6వతేది పునర్వసు కార్తె**
**9వతేది గురుపూర్ణిమ,వ్యాస పూర్ణిమ**
**10వతేది బోనాల పండుగ.చాతుర్మాస్య ద్వితీయ**
**12వతేది సంకటహర చతుర్ది**
**16వతేది దక్షిణాయన కాల ప్రారంభం.**
**20వతేది పుష్యమి కార్తె.**
**21వతేది మాస శివరాత్రి**
**27వతేది నాగ చతుర్ధి**
**28వతేది నాగ పంచమి.గరుడ పంచమి**
**29వతేది సూర్యపూజ**






బ్రాహ్మణ ఆణిముత్యం మన శ్రీకాశీనాథుని విశ్వనాథ్. కళాతపశ్వి ఆయన. ఈయన ప్రతిభాపాటవాలను గుర్తించి ఆయనకు మే 3వతేదీన దాదాసాహెబ్ పాల్కే అవార్డును రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ చేతులమీదుగా అందుకోవడం బ్రాహ్మణ జాతంతా గర్వపడిన విషయం. ఈరోజుల్లో కూడా ప్రతిభకు పట్టం గట్టడం. అదీ బ్రాహ్మణుని గురించి గౌరవించడం పరమానందంగా ఉంది . ఈసందర్భం గా విశ్వనాథ్‌గారిని మరోసారి మనం (గతంలో ఆయనకు 1992లో పద్మశ్రీ వచ్చినపుడు) మీకు పరిచయం చేస్తు న్నాం. సారీ ఆయన్ను మీకు పరిచయం చేయడమేమిటి? అలాకాదు ఆయన గొప్పతనాన్ని మరోసారి మనసారా మననం చేసుకొని భావితరా లకు అందిద్దామని ప్రయత్నిస్తున్నాం.

విశ్వనాథ్‌గారి జననం 19 ఫిబ్రవరి 1930, జన్మ స్థలం: గుంటూరు జిల్లా రేపల్లె. ఎనభైఏడేళ్ళ వయసులో కూడా సినిమా ఫంక్షన్లకు ఆయన హాజరవుతున్నారు. ఇంకా చిత్రనిర్మాణంపట్ల ఆసక్తి ఉంది. కథకోసం అన్వేషణ చేస్తున్నారు. యస్.పి.బాలసుబ్ర హ్మణ్యం, నటుడు చంద్రమోహన్ వీరికి దగ్గరి బంధువులు.

శ్రీవిశ్వనాథ్‌గారి సతీమణి పేరు జయలక్ష్మీ, వీరికి ముగ్గురు పిల్లలు. పద్మావతి, నాగేంద్రనాథ్, రవీంద్రనాథ్.

**ప్రభుత్వ పురస్కారాలు:-**

1992లో పద్మశ్రీ, 2017లో దాదాసాహెబ్ పాల్కే అవార్డు.

విశ్వనాథ్ తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అనేక సినిమాలు తీసారు. ఆరుసార్లు రాష్ట్రప్రభుత్వంచే నంది అవార్డులు పొందారు. పది సార్లు ఫిలింఫేర్ అవార్డ్స్, 53 చిత్రాలకు దర్శకత్వం వహించారు. రఘుపతి వెంకయ్య అవార్డును అందుకున్నారు.

విశ్వనాథ్‌గారి శంకరాభరణం-(1978), సాగర సంగ మం (1983) ప్రపంచవ్యాప్తంగా మంచిపేరు ప్రఖ్యాతులు లభిం చాయి. పూర్ణోదయ క్రియేషన్స్ ద్వారా వారు దర్వకత్వం వహించిన శంకరా భరణం, స్వాతిముత్యం, సాగరసంగమం, సూత్ర ధారులు వంటి చిత్రాలను రష్యన్‌లో అనువదింప బడ్డాయి.

విశ్వనాథ్ తెలుగు చలన చిత్రం లో దర్శకునిగా సినీరంగ ప్రవేశం చేశారు. గౌరవం అనే చిత్రం ఉత్తమ చలన చిత్రంగా నంది అవార్డును గెలుచుకుంది. చెల్లెలి కాపురం, శారద, ఓ సీతకథ, జీవనజ్యోతి మహిళాచిత్రాలు. సింబ్రిక్ సినిమాలు సిరిసిరిమువ్వ నైపుణ్యకళాత్మక చిత్రంగా రూపొందించబడ్డాయి.

**అంతర్జాతీయ గౌరవం:-**

1981-ఫ్రాన్స్ బెసాన్‌కన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పబ్లిక్ బహుమతి శంకరాభరంకు లభించింది.

2014-లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ గల్ఫ్అవార్డు, దుబాయ్ అవార్డు. నేషనల్ అవార్డ్సు మరికొన్ని

1980-బెస్ట్ పాపులర్ చిత్రంగా నేషనల్ ఫిలిం అవార్డు ప్రొవైడింగ్ హోల్సమ్ ఎంటర్టైన్మెంటు క్రింద -శంకరాభరణం

1986లో ఉత్తమదర్శకుడు అవార్డుగా స్వాతిముత్యం.

1987లో ఉత్తమదర్శకుడిగా శృతి లయలు.

1992లో రఘుపతి వెంకయ్య అవార్డు జీవితసాఫల్య అవార్డు.

1995లో బెస్ట్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ అవార్డు (నంది)-శుభసంకల్పం.

2000లో ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డు- కలిసుందాం రా! చిత్రం.

**సినిమా ఎక్స్ప్రెస్ అవార్డు:** 1988లో ఉత్తమ దర్శకుడు సినిమా ఎక్స్ప్రెస్ అవార్డు స్వర్ణకమలంకు లభించింది.

**సినిమా అవార్డ్స్:-**

జీవిత సాఫల్య అవార్డు-2008లో లభించింది.

ఫిలింఫేర్ అవార్డు:-ఉత్తమకథ అవార్డు-ఈశ్వర్.

**ఫిలింఫేర్ అవార్డులు:-**

**ఉత్తమ దర్శకునిగా**-ఓ సీతకథ, 1975లో శుభలఘ్నం, 1982లో సాగరసంగమం, 1986లో స్వాతిముత్యం, 1987లో శృతిలయలు, 1994లో జీవిత కాల అచీవ్‌మెంట్ అవార్డు, 1995లో ఉత్తమ దర్శకునిగా శుభ సంకల్పంకు లభించింది. **డాక్టరేట్: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యా లయం విశ్వనాథ్‌కు డాక్టర్ ఇచ్చి గౌరవించింది..**

# తిరుమల తిరుపతి దేవస్థాన చైర్మన్‌గా ఐ.వై.ఆర్‌ను నియమించాలి!



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ప్రభుత్వ సెక్రటరీ అనంతరం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ తొలి ఛైర్మన్‌గా రెండు రికార్డును ఆంధ్రప్రదేశ్ చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంది. అటువంటి వ్యక్తిని సోషల్ మీడియాలో ఆయన్ను యంయల్.సిగా తీసుకుని దేవాదాయశాఖామాత్యునిగా చంద్రబాబు నియమించనున్నారని ప్రచారం జరిగింది.ఐ.వై.ఆర్ నిజాయితీపరుడుగా మంచి పేరున్నది. ఆయన తిరుమల తిరుపతి దేవస్థాన కార్యనిర్వాహణాధికారిగా పనిచేసిన అనుభవం ఉన్నది కనుక ఆయన్ను టి.డి.డి.చైర్మన్‌గా నియమితులు చేయాలని పలు బ్రాహ్మణ సంఘాలవారు కోరుకుంటున్నారు. అయితే ఒక బ్రాహ్మణునికి అవకాశం ఇస్తారా? అన్నది అనుమానించదగ్గ ప్రశ్న. ఈ అవకాశం ఇస్తే ఆయన చిత్తశుద్ధితో పనిచేయగలరన్న విషయం చంద్రబాబుకు కూడా తెలియంది కాదు.అయితే కమ్మదనాన్ని దాటి బ్రాహ్మణునికి అవకాశందక్కగలదా అనేదే ప్రశ్న.13జిల్లాల్లో నియమితులైన కార్పొరేషన్ కోఆర్డినేటర్లు ఒకటీంగా ముఖ్యమంత్రిని కలిసి అభ్యర్థిస్తే మంచిది.

# వివాదాల్లో గుంటూరుజిల్లా బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ కన్వీనర్

గుంటూరుజిల్లా బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ సభ్యునిగా ఉన్న శ్రీదర్ ఎప్పుడూ వార్తల్లో వ్యక్తే. ఏదో ఒక వివాదంలో ఉండే మనస్తత్వం అయింది ఆయనది. గతంలో బ్రాహ్మణ కార్పొరేషన్ యం.డి వెంకట్ స్కిల్ డవలప్‌మెంట్ తరగతి కోసం కాలేసిలో ఏర్పాటు చేసిన సభ విషయంగా కళాశాల యాజమాన్యంతో ఘర్షణ పడి వివాదాల్లో పడ్డాడు. అది సమసిపోయిందనుకునే లోపలే మరో వివాదం మయ్యింది. ఏప్రిల్ 28వతేదీన శ్రీధర్ ఇచ్చిన పత్రికా ప్రకటన కార్పొరేషన్‌పై దుష్ప్రచారం ఆపకుంటే నకిలీ సంఘాల భాగోతం బయటపెడతాం అన్న పేరుతో వచ్చింది. దీంట్లో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ నాయకుడు జ్వాలాపురపు శ్రీకాంత్ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం స్థాయిని మరచి తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ,పద్ధతి మార్చుకోకపోతే లబ్దిదారులతో తగి బుద్ధి చెప్పిస్తానని శ్రీధర్ పేర్కొన్నారు.ఈ ప్రకటనలో కార్పొరేషన్ డైరెక్టర్లు గుమ్మా నాగరాజు,డి.వి,శ్యామారావు,దువ్వూరి సురేష్,కె.సుబ్బారావుల ఫోటోతో ఆ వార్త ప్రచురించబడింది. దీనిమీద వివాదం చెలరేగడంతో ఈ డైరెక్టర్లు నలుగురు శ్రీధర్‌కు ఖాళీలెటర్‌ప్యాడ్ పేపరుపై సంతకాలు చేసి ఇచ్చామని,తమకు ఆ పత్రికా ప్రకటనకు సంబంధంలేదని వారు వాట్సాఫ్ ద్వారా అందరికీ సమాచారం తెలిపారు. వారి ఇచ్చిన వివరణలో ఇటువంటి పొరపాట్లు భవిష్యత్తులో చేయమని,ఏ బ్రాహ్మణుడు కూడా బాధ పడకూడదని,ఎక్కడా నకిలీ సంఘాలు లేవని,అందరూ కలిసికట్టుగా బ్రాహ్మణుల కోసం పనిచేస్తామని వారు వివరణ ఇచ్చుకున్నారు.దీనిపై కొందరు కార్పొరేషన్ డైరెక్టర్లనే మోసం చేసిన శ్రీధర్‌ను జిల్లా కోఆర్డినేటర్‌గా తొలగించి,అతనిపై 420కేసు పెట్టాలని కొందరు కార్పొరేషన్ వారిని డిమాండ్ చేస్తున్నారు.

# ముద్రగడ తరహాలో బ్రాహ్మణ ఉద్యమం-జ్వాలాపురి శ్రీకాంత్



అనంతపురం జిల్లా బ్రాహ్మణ కార్పొరేషన్ కోఆర్డినేటర్‌గా ఉన్న ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్ తన బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ పదవికి ఇటీవల రాజీనామా చేసారు.అనంతరం ఆయన ఒక పత్రికాప్రకటన ఇచ్చారు.ఉద్యమానికి నాందిగా తన పదవికి రాజీనామా ఇచ్చినట్లు తెలిపారు.రాష్ట్రముఖ్యమంత్రిపై ఆయన విమర్శాస్త్రాలు సంధించారు. కాపుల డిమాండ్ల సాధన రిజర్వేషన్ల కోసం మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం చేస్తున్న ఉద్యమం తరహాలోనేబ్రాహ్మణుల ఉద్య మానికి సన్నద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు.ఇప్పటికే చాలామంది బ్రాహ్మణ సంఘాల నాయకులు వై.సి.పికి అనుకూలంగా ఉన్నారన్నారు.ఉద్యమం చస్తే తప్ప ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించరన్నారు.కాపు ఉద్యమం ప్రారంభించిన తూర్పుగోదావరిజిల్లాలోనే బ్రాహ్మణ ఉదంయమం చేపట్టాలని నిర్ణయించిందని శ్రీకాంత్ అన్నారు.రాష్ట్రంలో 5లక్షల పై చిలుకు బ్రాహ్మణులున్నారని,బ్రాహ్మణుల కోసం పాదయిత్రలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు.ఎన్నికల హామీ ప్రకారం రూ.500కోట్లు కేటాయించగలనని తెలిపి, కనీసం 3ఏళ్ళకు రూ.200కోట్లు కూడా బడ్జెట్ కేటాయించలేదని ఆయన అన్నారు. తాను జిల్లా కోఆరిడనేటర్లకు ఇచ్చే గౌరవ వేతనాన్ని తీసుకోకుండా పనిచేసానన్నారు.చాణిక్యపథకం విశేష స్పంధన ఉన్నా తగునిధులు మంజూరు లేకపోవడంతో ఆ పథకం నిర్వీర్యమవుతున్నదన్నారు.

మార్చలేని దానిని భరించక తప్పదు మరి.

# హేమలంబ అనే సంకల్పంలో చెప్పాలి!

-శ్రీమేరికపూడి సీతాపతిరావు,గుంటూరు.

ఈ తెలుగు సంవత్సరం పేరులో గందరగోళం ఏర్పడింది. మన సంధ్యావందన సంకల్పంలో తప్పక సంవత్సర నామధేయం చెప్పాల్సిఉంది. సంవత్సర నామధేయం సక్రమంగా చెప్పకపోతే ఫలితముండదని పెద్దల మాట. సంస్కృత పండితులు పంచాంగాలు వ్రాయరు. పంచాంగం వ్రాసేవారికి సంస్కృత పాండిత్యముండదు. వాళ్లు విన్నదాన్నే ,తోచిన పదాన్ని వ్రాస్తారు. పురాణాల ప్రకారం ఈ సంవత్సర నామం **"హేమలంబ"** సంకల్పంలో **"హేమలంబ"** నామ సంవత్సరే అనే చెప్పాలి. హేమలంబ పదానికి **"హేమ సంపత్తి: లంబతే అనస్రంసతే అస్మిన్"**సంపద నశించే సంవత్సరం అని అర్ధం వస్తుంది. ఈ పదానికి అగ్ని పురాణం,గరుడ పురాణం, భవిష్య పురాణం,బృహత్సంహిత మొదలైన పురాణాల్లో ఈ పేరే కనిపిస్తుంది.కనుక **సంకల్పంలో హేమలంబ అని పలకండి.** వచ్చే సంవత్సరం విలంబ .కొందరు విలంబి అని వ్రాసినా అది కూడా విలంబ నామమే ప్రసిద్ధము.

## ఆంధ్రా రాజధానిలో 32 అడుగుల భగవద్రామానుజుల విగ్రహం

తాడేపల్లి: గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం రాజధాని గ్రామమైన పెనుమాకలో శ్రీవైష్ణవ క్షేత్ర ఆవరణలో 32 అడుగుల శ్రీభగవద్రామానుజుల విగ్రహాన్ని శ్రీత్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి మే 1వతేదీన ఆవిష్కరించారు. అనంతరం అర్చన కార్యక్రమం త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి నిర్వహించారు.అర్షసంస్కృతిని,ధర్మాన్ని పరిరక్షించడానికి వెయ్యి సంవత్సరాల క్రితం భగవద్రామానుజులు ఈ లోకంలో అవతరించారని అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి తెలిపారు. శ్రీవైష్ణవ క్షేత్ర వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటరత్న రామానుజ దాసన్,కార్యదర్శి ఆతుకూరి వెంకట నరసింహారావు,కోశాధికారి కటకం చిన్న వెంకట రామలింగేశ్వర రావు భగద్రామానుజాచార్య విగ్రహ నిర్వహణ కమిటీ అధ్యక్షులు కుంచెం శ్రీనివాస్, ధనప్రసాదరావు, లక్ష్మీనారాయణ, శ్రీరామ్, మాజేటి సూర్యవేణుగోపాల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వార్తలు


### ఒంగోలులో శంకరజయంతి ఉత్సవాలు

శంకర జయంతి సందర్భంగా ఏప్రిల్ 30వతేదీన ఒంగోలు బ్రాహ్మణ సేవాసమితి వారు **"శుభప్రద"** కమ్యూనిటీ హాలు నందు 30మంది వటువులకు ఉచిత సామూహిక ఉపనయనములు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ప్రముఖ వేద పండితులు మఠంపల్లి దక్షిణామూర్తి శాస్త్రి నిర్వహించారు. ఉపనయన యాజ్ఞిక సామాగ్లను ఒంగోలు బ్రాహ్మణ సమితి వారు అందజేశారు.ఆలూరు వెంకట రమణారావు వటువులకు రాగిపాత్ర, ఉద్దరిణి,అరివేణం బహుకరించారు.సమితి అధ్యక్షులు సి.వి.యల్. సుబ్రహ్మణ్యం తల్లితండ్రులు కీ।శే।। చివులుల గోపాల కృష్ణమూర్తి, కనకమ్మ జ్ఞాపకార్థం వటువులకు సంధ్యావందనం పుస్తకములు,సిడి.లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ముదివారి వెంకట కృపాసాగర్,దేనువకొండ వెంకట సుబ్బారావు,యం.వి.యస్. శర్మ, హరి ప్రేమనాథ్,ఉమ్మిడి బాలాజి,కామేశ్వరరావు,శివ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో వంద అడుగుల ఆదిశంకరాచార్య విగ్రహం

– శ్రీస్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజి వెల్లడి.

నూతన రాజధాని అమరావతిలో జగద్గురు ఆదిశంకరాచార్యుల వంద అడుగుల విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు సంకల్పించామని విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి ఏప్రిల్ నెల 30వతేదీన తెలిపారు.అద్వైత స్థాపనకు హిందూ జాతిని ఏకత్రాటి పైకి తెచ్చి జాగృతపర్చిన మహనీయుడు ఆదిశంకరాచార్యులు అని కొనియాడారు. గుంటూరులోని బృందావన్ గార్డన్స్ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారికి మర్రెడ్డి రామకృష్ణారెడ్డి,మృదుల దంపతులు శ్రీవత్స చిహ్నాంకిత రత్న ఖచ్చిత సువర్ణ వక్షస్థలాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమాల్లో స్వామి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తొలుత స్వామివారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి అనంతరం విశేష పూజలు చేశారు.ఆ తర్వాత స్వామివారి చేతుల మీదుగా సువర్ణ వక్షస్థలాన్ని దేవస్థానానికి బహుకరించారు.



**యజ్ఞోపవీతం వివాహబంధం-5 అతిత్వరలో విడుదల కానున్నది.**

మీ అబ్బాయి / అమ్మాయి పేరు ను నమోదు చేసుకోవడానికి కేవలం మార్చి నెలాఖరులోగా కలదు. **ఈ పుస్తకంలోని ఆఖరు పేజీలోని కూపన్ పూర్తిచేసి,రూ.100/-పంపితే ప్రచురించబడుతుంది.** కవర్‌పై యజ్ఞోపవీతం వివాహబంధం-5 కొరకు కేరాఫ్ యజ్ఞోపవీతం,5/51,శివాలయంవీధి,మార్కాపురం-523316కు పంపగలరు

వార్తలు

# జై శ్రీరామ్! ...నిండుసభలో భారత్ మాతాకీ జై ! అన్న ముస్లీం అధికారి



ప్రజల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన సభలో ఓ ముస్లీం ఉన్నతాధికారి **జై శ్రీరామ్** అంటూ నినాదాలు చేశారు. ఉత్తరప్రదేశ్ మొరాదాబాద్ పంచాయితీ భవన్‌లో సమాచార హక్కు చట్టంపై అవగాహన కోసం సభ ఏర్పాటు చేశారు. ఆ సభకు ముఖ్యఅతిధిగా హాజరైన ఆ రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ హఫీజ్ ఉస్మాన్ మాట్లాడుతూ ప్రజలకు పూర్తిస్థాయిలో స్వేచ్ఛ కల్పించిన ప్రపంచంలోని ఏకైక దేశం ఇండియానే అని పొగిడాడు. తలాక్ అనే అంశాన్ని వ్యతిరేకిస్తూ సౌదీ అరేబియా విధించిన సెన్సార్ షిప్‌పై కూడా విమర్శలు గుప్పించారు. అయితే ఈ సభ సమన్వయ కర్త మత పరమైన అంశాలను మూట్లాడవద్దు. ఇది అధికారిక కార్యక్రమని తెలిపారు.అంతే ఆగ్రహం వ్యక్తం చేసిన ఉస్మాన్ పదే పదే **జై శ్రీరామ్! భారత్ మాతాకీ జై !** అన్నారు. అయితే ఉస్మాన్ తీరుపై మత పెద్దలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

### ఘనంగా రైల్వేకోడూరులోశ్రీ ఆది శంకరాచార్యుల జయంతి

రైల్వేకోడూరు పట్టణంలోని శ్రీప్రస్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏప్రెల్ 30వతేదీన శ్రీజగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాఆయి. రైల్వేకోడూరు,ఓబులవారిపల్లి చిట్వేల్ మండలాల నుంచి బ్రాహ్మణులు ఈ కార్యక్రమమునకు హాజరయ్యారు. ఆలయంలోని ఆదిశంకరాచార్యుల విగ్రహమునకు అభిషేకములు,అర్చనలు చేశారు. హిందూమత ఆదిగురువు శంకరాచార్యుల జయంతిని ప్రభుత్వం ప్రతి ఏటా అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలన్నారు. అమరావతిలో ఆదిశంకరాచార్యుల విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఏర్పాటుచేయాలని బ్రాహ్మణులు డిమాండ్ చేశారు. బ్రాహ్మణులు ఆదిశంకరాచార్యులకు శాస్త్రోక్తంగా పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి మొక్కుబడులు తీర్చుకున్నారు,ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ గౌరవాధ్యక్షులు బండాత్మకూరు సుదర్శనశర్మ,అధ్యక్షులు వి.పవన్‌కుమార్ శర్మ,బ్రాహ్మణ కార్పరేషన్ కో.ఆర్డినే0టర్ నరసింహాశర్మ,కార్యదర్శి ఏ.రాజగోపాల్‌శర్మ,కోశాధికారి యం.సుబ్రహ్మణ్యశర్మ యువజన సంఘ అధ్యక్షులు డి.తూగేశ్వరశర్మ,బ్రాహ్మణ సంఘ నాయకులు వి.రామచంద్రయ్య,వేణుగోపాల్,టీచర్ సురేష్,కిరణ్,నరసింహమూర్తి, అనిల్‌శర్మ,రామదాసు,సుబ్బారావు,నాగరాజుశర్మ,మహిళా సంఘ అధ్యక్షురాలు బాలామణెమ్మ తదితరులు పాల్గోన్నారు.

# చెన్నైయ్‌లో గిన్నీస్ రికార్డు కచేరి

### 440మంది విద్యార్థులతో కీ బోర్డుపై



పపంచ కార్మిక దినోత్సవం రోజున చెన్నైయ్‌లో నూతన గిన్నీస్ రికార్డు నమోదుఅయ్యింది. 440మంది విద్యార్థులు ఒకచోట చేరి కీబోర్డు కచేరి నిర్వహించి,ఈ రికార్డు సృష్టించారు. మే 1వతేదీన ఉదయం శాంథోమ్‌లోని ఒక పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. **"మెల్లిఫ్లోజ్ ఆన్ కీ బోర్డు","మధుర ధ్వని సంగీత సభ"** ల ఆధ్వర్యంలో జరిగిన కచేరీలో రాష్టంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 7 నుంచి 17 ఏళ్ళ విద్యార్థులు పాల్గొన్నారు. రఘుపతి రాఘవ రాజారామ్, తాయ్,మన్నే వణక్కం లాంటి దేశభక్తి గీతాలను కీ బోర్డుపై వాయించి ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా **"మెల్లిఫ్లోజ్ ఆన్ కీ బోర్డు"** సభ్యుడు యం.యస్.మార్టిన్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థపై అవగాహనలో భాగంగా ఈ కచేరీని నిర్వహించామని, ఈ కచేరి గిన్నీస్ రికార్డును నమోదు చేసిందన్నారు.

### బ్రాహ్మణ కార్పొరేషన్ కో.ఆర్డినేటర్‌కు సన్మానం

ఏ.పి.బ్రాహ్మణ కార్పోరేషన్ నియోజకవర్గమునకు నూతనంగా నియమితులైన కో.ఆర్డినేటర్ చిందుకూరు నరసింహాశర్మను బ్రాహ్మణ సేవా సంఘం తరుపున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నరసింహవర్మ మాట్లాడుతూ కార్పొరేషన్ ద్వారా నియోజకవర్గంలోని పేద బ్రాహ్మణుల సంక్షేమానికి కృషిచేస్తామన్నారు.

### వేటపాలెంలో సీతారామబ్రాహ్మణ భక్తిసమాజ సమారాధన!

స్థానిక శ్రీచెన్నకేశవదేవస్థాన ప్రాంగణంలో శ్రీసీతారామ కళ్యాణం అనంతరం వేటపాలెంలోని సీతారామ బ్రాహ్మణ భక్తి సమాజంవారు ఏప్రెల్ 9వతేదీన సమారాధనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభాకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రకాశంజిల్లా బ్రాహ్మణ కార్పోరేషన్ శ్రీమతి కామరాజుగడ్డ కుసుమకుమారి విచ్చేసి, కార్పోరేషన్ పథకాల గురించి వివరించారు. చీరాల కోఆర్డినేటర్ కే.వి. హెచ్.సత్యనారాయణ, వారణాశి మల్లికార్జునరావు,దగ్గుపాటి బాకృష్ణమూర్తి,సాంబశివరావు,యం.గోపాలకృష్ణయ్య,స్వర్ణ ప్రయోగరావు తదితరులు ప్రసంగించారు.

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**

# నెల్లూరు బాలాజీనగర్ బ్రాహ్మణ సేవాసంఘం నూతన కార్యవర్గం

నెల్లూరు బాలాజీనగర్ బ్రాహ్మణ సేవాసంఘ అధ్యక్షునిగా శనగవరపు సత్యనారాయణ,ఉపాధ్యక్షులుగా పాముల మురళీ కృష్ణ, వంకా శ్రీహరి ప్రసాదరావు, కార్యదర్శిగా మామెళ్లపల్లి కాంతారావు,సంయుక్తకార్యదర్శి తొండపి శ్రీనివాసరావు, దుద్దు కూరు రమేష్,కోశాధికారి కె.వి.మోహన్ కార్యవర్గసభ్యులు గా 13మందిని,గౌరవాధ్యక్షులుగా కురువాడ సత్యనారాయణ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**జిల్లాలో1616మంది బ్రాహ్మణులు కార్పొరేషన్ ద్వారా లబ్ధి**

ప్రకాశంజిల్లాలో 2015-2016లో 563మంది,2013-17 లో 1616మంది బ్రాహ్మణ కార్పొరేషన్ద్వారా లబ్దిపొందారని జిల్లా కోఆర్డినేటర్ కుసుమకుమారి తెలిపారు. 2016-17లో 635మంది కస్యప పథకం ద్వారా వెయ్యరూపాయలు పెన్షన్ పొందుతున్నారని,గరుడ పథకం ద్వారా 59మంది లబ్దిపొందా రని, వివిధ పథకా ద్వారా కార్పొరేషన్ రూ.4కోట్ల 63లక్షల 64వేలు పంపిణీ చేసిందని ఆమె వివరిం చారు.చాణిక్య పథకం ద్వారా 59మంది ఋణాలు పొందారని ఆమె తెలి పారు.క్రెడిటసొసైటీలో సభ్యత్వం పొందిన వారికి గ్రూపులుగా చేయబడుతుందని ఆమె అన్నారు.జిల్లాకార్పొరేషన్ కార్యాల యంలో జరిగిన ఈసమావేశంలో తెలుగు దేశంసీనియర్ నాయ కులు టి.వి.శ్రీరామమూర్తి,పొన్నలూరి శ్రీనివాసఫణి,సుజాత, డా॥రాయసం నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## కనిగిరలో కన్నులపండుగలా జరిగిన శంకరజయంతి ఉత్సవాలు



కనిగిరి: కనిగిలో బ్రాహ్మణ సంఘ ఆధ్వర్యం లో శంకరజయంతి ఉత్సవాలు కన్నుల పండుగలా జరిగింది.ఈసందర్భంగా శ్రీశంకరాచార్యుల చిత్రపటాన్ని పురవీధుల్లో ఊరేగించారు.అయిదు మందికి సామూహిక ఉపనయన కార్యక్రమం నిర్వహించారు.ఏకాదశ రుద్రాభిషేకం జరిగింది ఇంటర్లో ప్రతిభను కనపర్చిన వారికి పరుశు సత్యగోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జ్ఞాపికలు బహుకరించారు. ముఖ్య అతిధిగా సంఘుభోట్ల శివయ్య శాస్త్రి,పెట్లూరి కోదండరామయ్య,యం.పి.డి.వో వి.నాగరాజు,వెలుగొండ యం.పి.డి.వో వేమూరి గౌరి, ఇ.వో.నారాయణ స్వామి వార్లు పాల్గొన్నారు. (రమేష్చంద్ర)

**వార్తలు**

# అర్చకులకు హిందూ తత్వంపై శిక్షణ

**- ఏ.పి.అర్చక శిక్షణ మిషన్ ఏర్పాటు**

దేవాలయాల్లో అర్చకులకు హిందే తత్వం,జీవన విధానం,పురాణాలు, ఇతిహాసాలు,ఉపనిషత్తులపై శిక్షణ ఇప్పించేందుకు ఆంధ్రప్రదేశ్ అర్చక శిక్షణ కేంద్రం,అర్చక శిక్షణ మిషన్లను రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో పూజలు, ధార్మిక విధుల గురించే కాక తితిదేలు ఆలయాల్లో అర్చకులపాత్రపై చర్చించారు. ఈకార్యక్రమంలోనే శిక్షణ కేంద్రం,మిషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయంచారు. ఈ మేరకు మే 3వతేదీన దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి జే.ఎస్.వీ.ప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు. ఏ.పి.అర్చక శిక్షణమిషన్ కేంద్రాలకు సంచాలకులు వేదాంతర,రాజగోపాల చక్రవర్తిని నియమించారు.

**కొల్హాపూరు మహాలక్ష్మికి కంచి స్వామి బంగారుపల్లకి**

మహారాష్ట్రలోని కొల్హాపూరు మహలక్ష్మి ఆలయంలో మే నెల 2వ తేదీన జరిగిన కార్యక్రమంలో కంచి కామకోటి పీఠాధిపతి జయేంద్ర సరస్వతి రూ.8 కోట్ల విలువైన బంగారు పల్లకిని, వెండి విగ్రహాన్ని అమ్మవారికి అందజేశారు. స్థానిక వ్యాపారులు వీటిని తయారు చేయిం చారు. సుమారు 26కిలోల బంగారంలో పల్లకిని రూపొందించారు. ఈ కార్యక్రమంలో కొల్హాపూరు కరువేరి మఠం శంకరాచార్యులు, మంత్రాలయం శ్రీరాఘవేంద్ర మఠం పీఠాధిపతితో పాటు పలువురు ప్రముఖులు ప్రముఖులు పాల్గొన్నారు.

**బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లాకోఆర్డినేటర్ పదవికి శ్రీకాంత్ రాజీనామా**

అనంతపురం బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్గా ఉన్న ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్ తన జిల్లా కోఆర్డినేటర్ పదవికి రాజీనామాచేశారు.చాణిక్య పథకం ద్వారా దరకాస్తుచేసుకున్న యువకులకు ఋణసదుపాయం కలుగజేయడంలో కార్పొరేషన్ విఫలమయ్యిందని,బడ్జెట్ కేటాయింపుతో తగిన ప్రాధాన్యత ఇవ్వనందుకు నిరసనగా తాను తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

గమనిక: ప్రతినెలా ఒక్కొక్క జిల్లా వివాహ సమాచారం - ప్రచురిస్తాము. వివవాహ పరిచయ వేదికల వారు సంప్రదించగలరు. -సంపాదకులు

**యజ్ఞోపవీతం పత్రిక ఆత్మీయునిగా మీరు మరో ముగ్గురు ఆత్మీయులను పరిచయం చేయండి! యజ్ఞోపవీతం పత్రిక అభ్యున్నతికి సహకరించండి!!**

# ఉపనిషత్కథలు: అమరుడెవరు?



ఇది అధర్వణ వేదానికి సంబంధించిన ప్రశ్నోపనిషత్తు ఆధారంగా నడిచిన కథ. ప్రాణులు ఎలా పుడుతున్నారు.మనిషంటే ఎవరు? భగవంతుడు ఎవరు? భగవంతుడికీ మనిషికీ ఉన్న సంబంధం ఏమిటి? అనే విషయాల్ని తెలుసుకో వడం కోసం ఆరుప్రదేశాల నుండి ఆరుగురు శిష్యులు బయల్దేరి తమకు కలిగిన సందేశాన్ని పిప్పలాద మహర్షి ద్వారా తీర్చుకుని జ్ఞానవంతులైన కథ.

సుకేశుడి తండ్రి భరద్వాజుడు. సత్యకాముడి తండ్రి శిబి.సౌర్యాయణి తండ్రి సౌర్యుడు.కౌశల్యుడి తండ్రి అశ్వలాయనుడు.ఈ ఆరుగురు గొప్ప తపస్సంపన్నులు, వాళ్ళ కొడుకులు ఆరుగురు మంచి స్నేహితులు, బుద్ధిమంతులు. చెప్పగానే అర్ధం చేపుకోగలిగిన శక్తి ఉన్న వాళ్ళు. తండ్రులకి తగిన కొడుకులు. వాళ్ళకి పరబ్రహ్మాన్ని గురించి తెలుసుకోవీలనే కోరిక కలిగింది. ఆ కోరిక పెరిగి పెరిగి పెద్దదైంది.ఒక మంచి సమయం చూసుకుని ఆరుగురు కలిసి పరబ్రహ్మాన్ని గురించి చెప్పగల గురువుని వెతుక్కుంటూ ఆయన దగ్గరకు బయలు దేరారు.

ఆరోజుల్లో పిప్పలాద మహర్షి గొప్ప పండితుడు. జ్ఞానవంతుడు.శాస్త్రాల్లో గొప్ప జ్ఞానం కలిగివుండడమే కాకుండా మహాతపస్సంపన్నుడు కూడా ప్రాపంచిక విషయాల్లో పూర్తిగా విరక్తి కలిగినవాడు. విప్పలం అంటే రావి.రావిపళ్ళను తప్ప వేరే ఏవీ తినేవాడు కాదు. అవితినే జీవించేవాడు. అందువల్లే ఆయనకి ఆయనకి పిప్పలాదుడు అనే పేరు వచ్చింది.

పూర్తిగా శాస్త్రాలన్నింటినీ తెలుసుకున్నవాడు. పరిపూర్ణమైన బ్రహ్మ నిష్ఠకలవాడు అయిన పిప్పలాద మహర్షిని గురించి ఆ స్నేహితులు ఇంతకు ముందే విన్నారు. ఆయన్ను కలుసుకొని తమ కోరిక చెప్పాలనుకున్నాడు.బ్రహ్మతేజస్సుతో వెలిగిపోతున్న ఆయన్ను చూడగానే తమకు పరబ్రహ్మ గురించి బోధించగలరని,తమకు కలిగిన సందేహాలన్నీ తీర్చగలరని నమ్మకం కలిగింది.

మంచి సమయం చూసుకుని సమిధలు,దర్భలు, పువ్వులు,పళ్ళు పట్టుకొని పిప్పలాద మహర్షి దగ్గరికి వెళ్ళాడు. **దేవుడి దగ్గరకి గానీ సాధువులు,సన్యాసులు,మహాత్ముల దగ్గరకు గానీ గర్భిణీస్త్రీలు,చిన్నపిల్లల దగ్గరకు గానీ ఒట్టిచేతులతో ఎవరూ వెళ్లగూడదు.ఏదో ఒకటి తీసుకొని వెళ్ళాలన్నది మన భారతీయ సాంప్రదాయం.**

పిప్పలాద మహర్షి ఒక చెట్టు నీడలో ఏకాంతంగా కూర్చొని ధ్యానం చేసుకుంటున్నాడు. పరబ్రహ్మను గురించి తెలుసుకోవాలనే కోరికతో స్నేహితులు ఆరుగురు మహర్షి దగ్గరకి వచ్చారు. చేతులు జోడించి వినయవిధేయలతో నిలబడ్డారు. మహర్షి ధ్యానం పూర్తయ్యాక కళ్ళుతెరచి ఎదురుగా నిలబడిన ఆరుగురి స్నేహితులను చూచాడు. ఆయన కళ్ళు తెరవగానే వాళ్ళు తమతో సమిధలు మొదలైనవి ఆయనకు సమర్పించి సాష్టాంగ నమస్కారములు చేశారు. తమ తమ గోత్రనామాలు చెప్పుకొని నమస్కారం చేసి, చేతులు కట్టుకొని నిలబడ్డారు.మహర్షి కొంచెంసేపు మాట్లాడకుండా వాళ్ళవైపు చూసాడు.తర్వాత వాళ్లను కూర్చోమని చెప్పి, వచ్చిన పని ఏమిటని అడిగారు.

సుకేశుడు,స్నేహితులు మహర్షితో మహాత్మా! మేము పరబ్రహ్మ స్వరూపం గురించి తెలుసుకోవాలని చాలా కాలంగా అనుకుంటున్నాము. బ్రహ్మజ్ఞానం పొందాలని కోరికతో మీ దగ్గరికి వచ్చాం. మాకు కలిగిన సందేహాలన్నింటినీ మీరు తీరుస్తారన్న ఆశతో ఉన్నాం. మమ్మల్ని అనుగ్రహించి,మాకు బ్రహ్మజ్ఞానాన్ని బోధించండి అని అడిగాడు. వాళ్ళ మాటలు విని పిప్పలాద మహర్షి ఆ స్నేహితులతో కుమారులారా! మీరు ఇంద్రియ నిగ్రహంతో బ్రహ్మచర్యం వ్రతదీక్షని పొంది తపస్సు చేసుకుంటూ గురువుకు సేవచేస్తూ ఒక సంవత్సరం ఇక్కడే ఉండండి. మీ ప్రవర్తన ఎలా ఉందో మీ నియమనిష్టలు ఎలా ఉన్నాయో చూచి నాకు తృప్తిగా అనిపిస్తే మీరు కోరినట్లే బ్రహ్మజ్ఞానం ఉపదేశిస్తాను.మీ సందేహాలకి నాకు తెలిసిన విధంగా సమాధానాలు కూడా ఇస్తాను అని అన్నారు.

మహర్షి చెప్పిన మాటలను తమ తల్లితండ్రులకు తెలియజేసి మహర్షిదగ్గరే ఉండిపోయారు. ఇంద్రియ నిగ్రహం,బ్రహ్మచర్య వ్రతం, తపస్సులతో ఒక సంవత్సర కాలమును పూర్తిచేశారు. మనస్ఫూర్తిగా గురువుగారికి సేవ కూడా చేశారు. ఒకరోజు పిప్పలాద మహర్షి వాళ్ళను పిలిచి కుమారులారా! మీరు ఇప్పుడు పరబ్రహ్మాన్ని గురించి తెలుసుకొనేందుకు అర్హత పొందారు.మీ సందేహాలేమిటో అడగండి. నాకు తెలిసినంతవరకు తెలియజేస్తాను అన్నారు.

కంటికి కనిపించేది ఈ లోకానికి సంబంధించింది అయిన ప్రశ్నని మొదటి ప్రశ్నగా మొదలు పెట్టారు. ఆరుగురిలో ఒకడైన కబంది లేచి ఓ **పూజ్యుడా! ఈ చరాచర ప్రపంచంలో ఉన్న ప్రాణులన్నీ దేనివల్ల పుడుతున్నాయి అనే సందేహం నన్ను చాలాకాలంగా**

మిగతా ప్రక్కపేజీలో . . .

**12వ పేజీ తరువాయి. . .**



**పీడిస్తుంది. దయతలచి నాకు కలిగిన ఈ సందేహాన్ని తీర్చండి అని అడిగాడు.**

పిప్పలాద మహర్షి అతడు అడిగిన సందేహాన్ని విని కుమారా! ఈ చరాచర ప్రపంచంలో ప్రాణికోటిని అంతటిని సృష్టించేవాడు ప్రజాపతి. అతడికి కలిగిన సంకల్పం వల్లే ఈ సృష్టి అంతా జరిగింది. తన సంకల్పం నెరవేరడం కోసం అతడు ఏకాగ్రతతో తపస్సు చేశాడు. సృష్టి చేయడంలో తనకు సహాయ పడడం కోసం అన్నాన్ని ,ప్రాణాన్ని సృష్టించాడు. ఇక్కడ ప్రాణం అంటే అగ్ని అని అర్థం. ఈ రెండిటిలో ఉండే శక్తి సహాయంతోనే మొత్తం సృష్టి జరిగింది.

బ్రహ్మ సృష్టించిన అన్నం, అగ్ని అనే రెండిటిలో అన్నాన్ని భక్షించి అగ్ని సూర్యుడు,అన్నం చంద్రుడు ప్రజాపతి నిర్మించిన ఈ ప్రపంచంలో స్థూలరూపంతోను, సూక్ష్మరూపంతోనూ ఉండే పంచభూతాల్లో భూమి, నీరు, నిప్పులు స్థూలరూపం కలిగి ఉన్నాయి. ఆకాశం వాయువుల యొక్క రూపం సూక్ష్మరూపం.

ప్రాణమే సూర్యుడిగా ఉదయించి తనకు గల గొప్ప ప్రకాశంతో అన్ని దిక్కుల్లోనూ వ్యాపించి, ఆ ప్రదేశాల్లో ఉండే ప్రాణాలన్నింటిని తన కిరణాలన్నింటినీ తన స్వరూపాలుగా చేస్తున్నాడు అంటే సూర్యుడు తూర్పు దిక్కుల్లో ఉదయించి తన బంగారు రంగు కిరణాలన్ని అన్ని వైపులా ప్రసరించి అన్ని దిక్కులకు ప్రాణాన్ని అందిస్తున్నాడు. ప్రాణం అంటే శక్తి, అందరికీ శక్తినిచ్చేవాడు సూర్యుడు. ఇతడే విశ్వరూపం కలిగిన వాడు. అందరికీ ఆత్మగా ఉన్నవాడు అని చెప్పారు మహర్షి.

ఆయన చెప్పింది విని **గురుదేవా! అంతటా వ్యాపించిన సూర్యుడు స్వరూపాన్ని కూడా తెలుసుకోవాలని ఉంది. దాన్ని గురించి కూడా వివరించండి అని అడిగాడు కబంధి.**

కబంధి సందేహానికి పిప్పలాద మహర్షి ఈ విధంగా వివరణ ఇస్తున్నారు. సూర్యుడు విశ్వమే రూపంగా లెక్కలేనన్ని కిరణాలతో ఉన్నాడు. అందువల్లే ఈ విశాలమైన ప్రపంచ మొత్తంలో ప్రకాశవంతమైన అతడి కిరణాలు వ్యాపించి ఉన్నాయి. అతడు గొప్ప జ్ఞానవంతుడు.అన్ని ప్రాణులకి ఆశ్రయమిచ్చేవాడు. ఒకే ఒక జ్యోతిర్మయుడు. జగత్ మొత్తానికి అతడే కన్ను. ప్రాణకోటికి ప్రాణమైన అగ్ని. అతడి ప్రకాశంలో ఒక చిన్న కణం మాత్రమే.

మహర్షి చెప్పింది విని కబంధి **గురువర్యా! ప్రాణులు ఏ విధంగా సూర్యున్ని పొందుతున్నాయి?** అని అడిగాడు. ఆప్రశ్నకి పిప్పలాదుడు **సూర్యుడి వల్ల ఏర్పడిన సంవత్సరమే ప్రజాపతి. ఆ ప్రజాపతికి రెండు మార్గాలున్నాయి. అవే ఉత్తరాయణం దక్షిణాయణం. ఈ ప్రపంచంలో పుట్టి తాను జీవించడానికి ధనాన్ని సంపాదించడం భార్యాబిడ్డల పోషణ భోగాలనుభవించడం వంటి కోరికలు తీర్చుకోవడం కోసం యజ్ఞం చేయడంవంటి వైదిక కర్మలు చేయడం, దేవుడ్ని పూజించడం. వైశ్వదేవం వంటివి చేయడం. చెరువులు,బావులు వంటివి నిర్మించడం.అన్నదానం చేయడం మొదలైన కర్మలు చేసేవాళ్ళు దక్షిణాయన మార్గం ద్వారా చంద్రలోకాన్ని పొందుతారు. వాళ్ళు చేసిన పుణ్యం మొత్తం పూర్తవగానే మళ్ళీ పుడుతుంటారు.** ఈ మార్గాన్ని మృత్యుమార్గం,పితృయానం అని అంటారు. ఈ మార్గంలో ప్రయాణించిన వాళ్ళు పుడుతూ, చస్తూ ఉంటారు.

ఈవిధంగా కాకుండా బ్రహ్మచర్యాన్ని అవలంభించి తపస్సు చేసి శ్రద్ధ,ఆత్మ జ్ఞానాల ద్వారా ఆత్మయొక్క స్వరూపాన్ని ప్రాణ స్వరూపుడైన సూర్యుడి అసలైన స్వరూపాన్ని తెలుసుకున్న వాళ్లు ఉత్తరాయణ మార్గం ద్వారా సూర్యలోకాన్ని పొందుతారు. సూర్యలోకంలో భయం,నాశనం ఉండదు. ఒకసారి సూర్యలోకాన్ని పొందడం చాలా గొప్పవిషయం. జ్ఞానం లేనివాళ్ళు దీన్ని పొందలేరు.

నాయనా! ప్రపంచం మొత్తం సూర్యునిలోనే ఉండి రథ చక్రాలు తిరిగినట్టు ఆగకుండా ఎప్పుడూ తిరుగుతూనే ఉంటుంది. స్థూల రూపం సూక్ష్మరూపం అనే రెండు రూపాలతో సృష్టి మొత్తానికి ఆధారమైన సూర్యరూప బ్రహ్మం ఈ చరాచర సృష్టికి ఒకే ఒక కారణంగా ఉన్నాడు. బ్రహ్మచారి! అన్నమే ప్రజాపతి. అన్నం నుంచే రేతస్సు కలుగుతుంది. ఆ రేతస్సు నుంచి జనులు పుడుతున్నారు. **"ఎవరిలో తపస్సు బ్రహ్మచర్యం ఉన్నాయో ఎవరో సత్యప్రవర్తన కలిగి ఉంటారో వాళ్ళకి మాత్రమే స్వర్గలోక ప్రాప్తి కలుగుతుంది"** అని చెప్పారు.

కబంధికి మహర్షి చెప్పింది విన్నాక తనకు కలిగిన సందేహాలన్నీ తీరాయన్న తృప్తితో,ఆనందంతో పరవశించాడు. కృతజ్ఞతతో గురువుగారి పాదాలకి నమస్కారం చేసి పాదధూళిని తీసుకున్నాడు.

జరిగిన సంభాషణ మొత్తం విన్నాక ఆరుగురి స్నేహితులలో ఒక్కడైన విదర్భ ఋషి కొడుకు భార్గవుడు మహర్షిని వినయంగా అడిగాడు. **గురువర్యా! ఒక మనిషి శరీరాన్ని ఎంతమంది దేవతలు భరిస్తున్నారు? వారిలో ఈ శరీరానికి ప్రకాశాన్ని ఇచ్చేవాళ్ళు ఎంత మంది ఉన్నారు? వీళ్లలో గొప్పవారు ఎవరు? దయచేసి నా సందేహాన్ని తీర్చండి అని అడిగాడు.**

పిప్పలాద మహర్షి భార్గవుడ్ని ప్రేమగా చూస్తూ భార్గవా! ఆకాశం,వాయువు,అగ్ని,జలం,భూమి ఈ ఐదు మహాభూతాలు. నోరు,చేయి,కాలు మొదలైన దేవతలుగా ఈశరీరాన్ని ధరిస్తున్నాయి.

*మిగతా వచ్చే సంచికలో . . .*

# కరణకమ్మ అనే పేరు ఎలా వచ్చింది?


కరణ కర్మలు వైదీక బ్రాహ్మణులలో ఒక శాఖవారు. ఋగ్వేదులు. ఋగ్వేదులయ్యును యజుశ్శాఖీయులలో తెలగాణ్యులు మొదలగు వారితో వివాహాది సంబంధములు గలవారు కొందరు ఉన్నారు.వారు కర్ణఋక్కులను అనబడుదురు. ఇతర శాఖీయులతో ఎట్టి సంబంధం లేని ఋగ్వేదులు కరణ కర్మలు అని అనబడుదురు. **కర్మణి ఋచ: యేషాం తే కర్మఋచ:** అనగా కర్మకాండలో ఋగ్వేద మంత్ర సంస్కారం మాత్రమం గలవారు ఎవరో వారు కర్మఋక్కులు. **కరణే కర్మణీ చ ఋచ: యేషాం తే కరణ కర్మాణ:** అనగా వివాహాది సంబంధముల యందును,వైదీకి కర్మల యందును కేవలం ఋగ్వేదశ్శాఖా సంబంధ ముందువారు ఎవరో వారు కరణకర్మలు" అని .. ఈ రెండు తెగల వారిలో మన కథాపురుషులు కరణకర్మ శాఖీయులు.

## భక్తులు ఇలా చేస్తే ఆలయానికి వెళ్ళక పోయినా అంతటి ఫలితాన్ని పొందవచ్చట!

హిందువుల్లో చాలామందికి గుడికి వెళ్ళి పూజలు చేయడం అలవాటు. పూజలు చేయకున్నా చాలామంది కేవలం దైవాన్ని దర్శించడం కోసం ఆలయాలకు వెళతారు. దీనితో వారు అనుకున్నది నెరవేరుతుందని,సమస్యలు తీరిపోతాయని వారి విశ్వాసం. అయితే ఇలా జరగాలంటే కచ్చితంగా ఆలయానికి వెళ్ళాల్సిందే నని కొందరి భావన. అలా వెళితేనే ఫలితం ఉంటుందని వారు నమ్ముతారు. కానీ ఆలయానికి వెళ్లకుండానే దైవాన్ని ప్రార్ధించవచ్చు. అలా చేసిన ఆలయానికి వెళ్ళినంతటి ఫలితాన్ని ఇస్తుందట. **ఇంతకీ ఏమి చేయాలంటే . . .**

ఏ ఆలయంలోనైనా సాధారణంగా గర్భగుడి అనేది ఖచ్చితంగా ఉంటుంది. దానిమీద గోపురం నిర్మిస్తారు. అది చాలా ఎత్తుగా ఉంటుంది. అంతేకాకుండా కొన్ని ఆలయాలకు గర్భగుడితోపాటు గుడిముందర ఉండే ద్వారం కూడా ఎత్తుగా గోపురం మాదిరిగా నిర్మిస్తారు.ఈ క్రమంలో భక్తులు ఎవరైనా ఆలయానికి వెళ్లలేకపోతే కేవలం ఆ గోపురాన్ని చూసి మనసులో దైవాన్ని ప్రార్ధిస్తే చాలట. ఇలా చేసినా ఆలయానికి వెళ్ళినంతటి ఫలితం కలుగుతుందట. అందుకే ఏ ఆలయంలోనైనా గోపురాన్ని అంత ఎత్తుగా నిర్మిస్తారట. దాంతో ఎంత దూరం నుంచైనా భక్తులు దాన్ని చూసి దైవాన్ని ప్రార్ధించుకునేందుకు వీలు కలుగుతుంది.

ఇక ఆలయానికి వెళ్ళిన ఫలితం కలగాలంటే చేయాల్సిన పని ఇంకొకటి ఉంది. అదేమిటంటే దానం చేయడం **ఏ వ్యక్తి అయినా తాను సంపాదించే దాంట్లో నుంచి 1/16 వంతును దానం చేయాలి. అలా చేసిన ఆలయానికి వెళ్ళినంతటి పలితం కలుగుతుందట. అంటే ఉదాహరణకు ఎవరైనా వ్యక్తి రూ.200/- సంపాదిస్తున్నారని అనుకుందాం. అపుడబు అతను ముందు చెప్పినట్లుగా 200/16 అంటే రూ.12.50పైౖ॥ల దానం చేయాలన్నమాట.** అప్పుడు కూడా ఆలయానికి వెళ్ళి పూజలు చేసినంతటి ఫలితం కలుగుతుందట.



## నెమలి ఈకలు ఇంట్లో పెట్టుకుంటే ఏం జరుగుతుందో తెలుసా?

నెమలి ఈకలు అంటే ఇష్టం ఉండనివారు ఎవరు చెప్పండి. చిన్నారులు మొదలుకొని పెద్దల వరకు వాటిని ఇష్టపడతారు. చిన్నారులు అయితే నెమలి ఈకలను పుస్తకాల్లో పెట్టుకుంటారు. చాలా మంది పెద్దలు కూడా చిన్నప్పుడు లాగే చేసి ఉంటారు. ఈ క్రమంలోనే నెమలి ఈకలను అనేక వర్గాలకు చెందిన ప్రజలు అదృష్టంగా భావిస్తారు. కేవలం మన దేశంలోనే కాదు..ఇంకా ఇతర దేశాల్లోనూ నెమలి ఈకలను ఏకంగా ఇంట్లో పెట్టుకుంటారట. అవును.మరి అయితే అసలు అలా నెమలి ఈకలను ఇంట్లో పెట్టుకుంటే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం!

**1.**గ్రీకులు నెమలిని పూజిస్తారు. దాన్ని వారు తమ దైవంగా భావిస్తారు. నెమలి ఈకలను స్వర్గానికి చిహ్నంగా ,వాటికి ఉండే కళ్లను స్వర్గానికి ద్వారాలంటూ వారు భావిస్తారట. అందుకే వారు నెమలి ఈకలను ఇండ్లలో పెట్టుకుంటారు.

**2.**నెమలి అంటే సాక్షాత్తు లక్ష్మీదేవి స్వరూపమని హిందువులు నమ్ముతారు.నెమలి ఈకలను ఇంట్లో పెట్టుకుంటే సమస్యలన్నీ పోయి,ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందట. డబ్బు బాగా సంపాదిస్తారని నమ్ముతారు.లక్ష్మీదేవి స్వరూపం కనుకనే శ్రీకృష్ణుడు తన నెల్లిన నెమలి ఫించాన్ని ధరిస్తాడు.

**3.**చైనా,జపాన్ వంటి దేశాలకు చెందిన ప్రజలైతే నెమలిని ప్రేమకు,ఆప్యాయతకు,ఆత్మీయతకు చిహ్నంగా భావిస్తారు.అది అదృష్టాన్ని తెచ్చిపెడుతుందని వారు నమ్ముతారు.అందుకే వారు నెమలి ఈకలను ఇంట్లో పెట్టుకుంటారు.

**4.**నిష్కల్మషత్వానికి,నిష్కపటానికి నెమలి చిహ్నమని బౌద్ధ మతస్తులు భావిస్తారు. నెమలిని స్వచ్ఛమైన జీవిగా వారు చూస్తారు. అందుకే దాన్ని పూజిస్తే సుఖసంతోషాలు తెచ్చి పెడుతుందని వారు నమ్ముతారు.

**చావడానికి కంటే బతకడానికే ఎక్కువ ధైర్యం అవసరం.**

# వ్యక్తిత్వ వికాసం నాకెందుకు వజ్రపుటుంగరం

ఒకప్పుడు ఒక సన్యాసి దట్టంగా చెట్లు పెరిగి ఉన్న ప్రదేశంలో తపశ్చర్యలు ఆచరిస్తూ వచ్చాడు.

ఇలావుండగా ఒకరోజు ఆ సన్యాసి సమీపంలో పారుతున్న ఏటిలో స్నానం చేసి నడిచి వస్తున్నాడు.

అప్పుడు దారిలో ఆయన కూర్చుని ధ్యానం చేసే చోటుకు కాస్త దూరంలో గడ్డినేల మీద ఒక వజ్రపుటుంగరం దగ ధగా మెరిసిపోతూ పడి ఉండడం ఆయన కంట పడింది.

వజ్రపుటుంగరం ఆయనకు అక్కరలేదు. దానిపట్ల ఆయనకు అనురక్తిలేదు. కాబట్టి ఆయన గడ్డినేల మీద పడి ఉన్న ఆ వజ్రపుటుంగరాన్ని తీసుకోలేదు.

తర్వాత ఆయన కళ్లు మూసుకుని ధ్యానంలో నిమగ్నుడయ్యాడు. కళ్ళుమూసుకున్న స్థితిలో ఆయనకు సమీపంలోని గడ్డి నేల మీద ఏదో శబ్దం వినిపించింది.

అప్పుడు ఆ సన్యాసి ఎవరో వస్తున్నారు. ఆ వ్యక్తి, ఆ వజ్రపుటుంగరాన్ని తీసుకోని అని అనుకున్నాడు.

అడుగుల చప్పుడు కాస్త దూరంలో వినరాగానే వచ్చిన వ్యక్తి వెళ్ళిపోయాడని అనుకొని ఆ సన్యాసి కళ్ళు తెరచి చూచాడు.

చూడగా వెళ్ళినది మనిషి కాదు. అదొక పశు వు. ఈ విధంగా ఆరోజు అడుగుల శబ్దం విన్నప్పుడల్లా ఆ సన్యాసి ఎవరో వ్యక్తి వస్తున్నాడు అతడు ఆ వజ్రపుటుం గరాన్ని తీసుకోని అని అనుకోసాగాడు. అక్కడనుంచి ఆ వ్యక్తి వెళ్ళి పోయారని శబ్దాన్ని బట్టి ఊహించి వచ్చిన వ్యక్తి వజ్రపు టుంగరాన్ని తీసుకున్నాడా? అని కళ్ళు తెరచి చూచాడు.

ఈ అనుభవం ఆ సన్యాసికి మొదటిరోజు నాలుగైదు సార్లు కలిగింది. ఆరోజు ఆదారిలో వెళ్ళిన నలుగురైదుగురు వ్యక్తులు వజ్రపుటుంగరాన్ని తీసుకోకుండానే వెళ్ళిపోయారు.

మూడవ రోజు సన్యాసి ఎవరో వ్యక్తి వస్తున్న అడుగుల శబ్దాన్ని విని కళ్లు తెరచి చూచాడు.

అప్పుడు వృద్ధుడైన ఒక రజకుడు వీపుమీద బట్టల మూటను మోసుకుంటూ రావడం సన్యాసికి కనిపించింది అతనికి. అతడికి వృద్ధాప్యం కారణంగా గూని ఏర్పడింది. కాబట్టి అతడు వంగి నేలను చూస్తున్నట్లే నడిచి వస్తున్నాడు.

తన సమీపంలోకి వచ్చిన ఆ రజకునితో సన్యాసి అదుగో చూడండి. మీరు వస్తున్న దారిలో ఒక వజ్రపుటుంగరం



దాన్ని మీరు తీసుకోండి అని చెప్పాడు.

అందుకు ఆ వృద్ధుడైన రజకుడు నేను వస్తున్న దారిలో గత మూడు రోజులుగా ఆ వజ్రపుటుంగరాన్ని చూస్తూనే ఉన్నాను స్వామీ! నేను నా శ్రమతోనే జీవించాలని అభిలషిస్తు న్నాను. శ్రమ పడకుండా అయాచితంగా లభించే ఈ వజ్రపుటుం గరం నాకు అక్కర లేదు. శ్రమించకుండా లభించేది ఏదీ నాకు అవసరం లేదు. నా కెందుకు వజ్రపుటుంగరం? అని జవాబిచ్చాడు.

ఆ దారిలో కొందరు వ్యక్తులు వెళ్లనే వెళ్ళారు. కానీ వారిలో ఏ ఒక్కరూ ఆ వజ్రపుటుంగరాన్ని చూడకపోవడంతో దాన్ని తీసుకోలేదు. మూడురోజులుగా వజ్రపుటుంగరాన్ని చూస్తున్న ఆ రజకుడు ఇతరులకు స్వంతమైన ఏదీ నాకు అక్కర లేదు. ఉచితంగా లభించేది ఏదీ నాకు వద్దు. నా శ్రమను నమ్ముకొనే జీవిస్తాను అని అన్నాడు.

జనులు తమ శ్రమతోనే జీవితం గడపాలి. శ్రమించ కుండా తిని కూర్చోవడం దొంగతనంతో సమానమని పై ఉదంతం లోని రజకుడు మనకు చెప్పక చెపుతున్నాడు.

**పాఠకులకు విజ్ఞప్తి:-**

బ్రాహ్మణ ప్రముఖులు, బ్రాహ్మణ సత్రాలు (నిత్యాన్నదాన) వివ రాలు, వేదపాఠశాలల వివరాలు పంపండి ఉచి తంగా ప్రచురిస్తాం. అలాగే బ్రాహ్మణ ట్రస్టులు గురించి పం పండి వాటిని మీపేరుతో ప్రచురిస్తాం. -సంపాదకులు.

పాఠకుల సేవలో మాకిది 9 సంవత్సరము.
సాయి సన్నిధి
సంపాదకులు: ఓరుగంటి మల్లిక్ బాబా భక్తుల ఆత్మీయ మాస పత్రిక
షిర్డీ సాయిబాబాకే అంకితమైన వ్యాసాలు, కథలు, సీరియల్స్ కలిగిన మాస పత్రిక. ప్రతినెల షిర్డీ వార్తలు చూడవచ్చును.

| | |
|---|---|
| వార్షిక చందా | : రూ. 200/- |
| 3 సం॥రాలకు | : రూ. 580/- |
| 5 సం॥రాలకు | : రూ. 950/- |
| జీవిత చందా (14 సం॥) | రూ. 2000/- |

సాయిసన్నిధి ప్రతుల కోసం : సాయిసన్నిధి, శివాలయం వీధి, మార్కాపురం- 523 316. ప్రకాశం జిల్లా. సెల్ : 99662 50595, 99124 17906

'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.

అవినీతి అడవిలో అంటుకున్న నిప్పులాంటిది. అది మొదలయితే తొందరగా ఆగదు.

# గరుడ పురాణం ప్రకారం ఈ సూచనలు పాటిస్తే మీ జీవితం విజయపథంలో దూసుకెళుతుంది!

గరుడ పురాణం గురించి చాలా మందికి తెలుసు కదా. దర్శకుడు శంకర్‌తీసిన **"అపరిచితుడు"** సినిమా ఏమో గానీ ఆ పురాణం గురించి చాలా మందికి తెలిసిపోయింది. దీంతో చాలా మంది దాన్ని కొని చదివేందుకు ఆసక్తి చూపారు కూడా.అయితే అందులో ఏముంటుందో అందరికీ తెలుసు కదా! మనిషి చనిపోయాక ఏమవుతాడు? అతని ఆత్మ ఎక్కడికి వెళ్తుంది. దానికి ఏమవుతుంది..? నరకంలో అతనికి ఎలాంటి శిక్షలు వేస్తారు? వంటి అంశాలు గరుడ పురాణంలో ఉంటాయి. అయితే...ఇవే కాదు, గరుడపురాణంలో ఇంకా ఇతర అనేక విషయాలు ఉంటాయి.వాటిలో మన నిత్య జీవితానికి చెందిన కొన్ని ముఖ్యమైన సూచనలు కూడా ఉన్నాయి. మనం జీవితంలో విజయం సాధించాలంటే ఏం చేయాలో కూడా అందులో కూడా అందులో ఉంది. ఈ క్రమంలో మన సక్సెస్ కోసం ఉపయోగపడే సూచనలు అందులో ఏమున్నాయో ఇపుడు తెలుసుందాం.

**1.**నిత్యం శుభ్రమైన దుస్తులను ధరించాలి. మురికిగా ఉన్న దుస్తులను ధరించ కూడదు. అలా చేస్తే మన దగ్గర లక్ష్మీదేవి ఉండదట. డబ్బు ఇట్టే ఖర్చు అవుతుందట. ఎంత సంపాదించినా నిలవదట.

**2.**మనకు చక్కని ఆరోగ్యాన్ని,పోషకాలను అందించే ఆహారాన్ని తీసుకోవాలట. అలా తీసుకుని ఆరోగ్యంగా ఉండాలట. అనారోగ్యాలతో బాధపడుతూ ఉండేవారు జీవితంలో ముందుకు వెళ్ళలేరట.

**3.**నిత్యం కచ్చితంగా వ్యాయామం చేయాలట. మానసికంగా,శారీరకంగా ధృఢంగా ఉండాలట. అలా ఉంటేనే విజయం దరి చేరుతుందట.

**4.**సమాజంలో ఉన్న తోటి మనుషులకు సహాయ పడాలట. ఒకరు ఎక్కువ,ఒకరు తక్కువ అనే బేధ భావం కలిగి ఉండరాదట.

***ఈ సూచనలు పాటించిన వారికి ఎల్లప్పుడూ విజయం కలుగుతుందని గరుడపురాణం పేర్కొన్నది.***

# టిఫిన్ తిని స్నానం చేస్తున్నారా? అది మంచి అలవాటేనా? అలా చేస్తే ఏమవుతుది?

శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవడం కోసం స్నానం చేయాల్సిందే. స్నానం వల్ల శరీరం శుభ్రం అవడమే కాదు,మనస్సుకు కూడా ఆహ్లాదం లభిస్తుంది.ఎంతో ప్రశాంతత చేకూరుతుంది. అయితే కొందరు రోజుకు ఒకసారి చేస్తారు. ఇంకొందరు రెండు సార్లు చేస్తారు. ఇంకా కొందరైతే రోజుల తరబడి స్నానం చేయరు.దీని గురించి పక్కన పెడితే అసలు స్నానం ఎప్పుడు చేసినా ఏం కాదు.కానీ భోజనం చేసిన తరువాత మాత్రం చేయకూడదు. అవును. అది నిజమే. మన పెద్దలే కాదు,సైంటిస్టులు కూడా ఈ విషయాన్ని చెబుతున్నారు. అయితే... అసలింతకీ భోజనం చేసాక..స్నానం ఎందుకు చేయకూడదు? చేస్తే ఎమవుతుది? అన్న విషయాన్ని ఇపుడు మనం తెలుసకుందాం.


భోజనం చేశాక మన శరీరంలో రక్తం ఎక్కువగా జీర్ణాశయానికి సరఫరా అవుతుంది. ఎందుకంటే తిన్న ఆహారాన్ని జీర్ణం చేసేందుకు కూడా శక్తి అవసరం. కనుక ఆ శక్తిని అందించేందుకు జీర్ణాశయానికి ఎక్కువగా రక్తం సరఫరా అవుతుంది. అయితే తిన్న వెంటనే స్నానం చేస్తే అప్పుడు మన శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించే పనిలో పడుతుంది. అప్పుడు రక్తం మన జీర్ణాశయానికి కాక చర్మం వైపు సరఫరా అవుతుంది. దీంతో జీర్ణక్రియకు ఆటంకం కలుగుతుంది.

ఒకవేళ మనం తిన్నాక చన్నీళ్ళ స్నానం చేస్తే అపుడు రక్త నాళాలు వెడల్పు అవుతాయి. దీంతో పెద్ద ఎత్తున రక్తం సరఫరా అయి అది ఎక్కువ ఉష్ణాన్ని చర్మం ద్వారా బయటికి పంపుతాయి. దీంతో శరీరం సాధారణ ఉష్ణోగ్రతకు చేరుకుంటుంది. ఈ ప్రక్రియ ముగిసేంత వరకు జీర్ణాశయానికి రక్తం సరిగ్గా అందదు. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాక గ్యాస్,ఆసిడిటీ వంటి సమస్యమలు వస్తాయి. అందుకే అలా సమస్యలు రాకుండా ఉండడం కోసమే తిన్న వెంటనే స్నానం చేయకూడదని చెబుతారు. మరి భోజనం చేశాక ఎంత సేపటి వరకు స్నానం చేయవచ్చు? అంటే అందుకు కనీసం 45 నుంచి 60నిముషాలు ఆగడం మంచిది. అప్పటికీ ఆహారం దాదాపుగా జీర్ణమైపోయి ఉంటుంది. కనుక తిన్నాక గంటకు నిరభ్యంతరంగా స్నానం చేయవచ్చు. ఎలాంటి సమస్యా ఉండదు. అయితే బ్రాహ్మణులు స్నానం చేశాకే మిగతా పనులు చేయాల్సి ఉంటుంది.

వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం

ధారా వాహికం

# ఆధ్యాత్మ రామాయణం



-శ్రీ గోటేటి శ్రీరామారావు,చెన్నై, ప్రముఖాంధ్ర సంపాదకులు.

*గతసంచిక తరువాయి. . .*



**రె**క్కలు లేనందున మెల్లి మెల్లిగా ఆ ఆశ్రమమునకు పోగలిగితిని. చంద్రుడను ముని పుగవుడు ననుజూచి సంపాకి ఇదంతా ఏమిటి? ఏమి ఈ వికృతరూపము? ఎవరు కల్పించిరి? ఈ రెక్కలు ఎందువలన కాలిపోయినవి అని ఆయన ఆదరముగా ప్రశ్నించగా నా చేతలన్నీ తెలిపి మునిపుంగవా! రెక్కలు ఆడుకున్న నాకుజీవన మెక్కడ? దావానలమున పడి మరణింతునని అంటిని.దయార్ద్రహృదయుడైన ఆముని నామాట విను తర్వాత నీ ఇచ్చవచ్చినట్లు చేయుము. దు:ఖములకు దేహమే మూలము. ఈ దేహము కర్మల వలన ప్రాప్తి యగును. అహం కారము అనాది అది అవిద్యా సంబంధిత జడము.ఇది దేహములో తాదాత్మ్యము చెందిన కారణంగా దేహము చేతనాయుక్తమగు చున్నది. అహం కారము కారణముగా దేహమే నేనను బుద్ధి కలుగు చున్నది. అది సంసారమునకు మూలమై తద్వారా సుఖములు పొందు చున్నది. సర్వదా జీవుడు నేను దేహము,నేను కర్తను అని సంకల్పించుచూ కర్మలు చేయుచున్నాడు.ఆయా కర్మ ఫలములచే అవశుడై బద్ధు డగుచున్నాడు. పాప పుణ్య కర్మల కారణమున జనన మరణ సంసార చక్రమును పడి తిరుగుచు న్నాడు. సాధకుడు మాత్రము యజ్ఞయాగాదులచేత నిక్కముగా నాచే పుణ్యకర్మలను జరిగినవి. స్వర్గము కేగి సుఖములు పొందు దును అంటూ సంకల్పించుచున్నాడు. చాలాకాలము పుణ్యము అనుభవించి పుణ్యరాశి క్షీణించగానే కర్మకారకుడై క్రింద చంద్ర మండలంపై పడుచున్నాడు. పిమ్మట చంద్ర కిరణముల మూలమగు పొగమంచుతో కలిసి భూమిపైధాన్యా దుల యందు చాలాకాలము నిలిచి తదుపరి నాలుగు విధములైన బోజ్యములు పురుషునిచే భుజింపబడి రేతస్సుగా మారి ఋతుకాలమునందు స్త్రీ యోని యందు ప్రవేశించి ఒక్క రోజులోని రజస్సుతో కలిసి గర్భస్థ పిండముగా పరిణామము చెంది గట్టి తనము పొందుచున్నాడు.


తర్వాత అయిదు రాత్రములలో బుడగగా మారి పిదప ఏడు రాత్రులలో మాంసపు ముద్దయై తదుపరి పదునైదు దినము లలో రుధిరము నింపుకొని పిమ్మట ఇరువది అయిదు రాత్రములు గడువక మునుపే ఓ అంకురం ఏర్పడుచున్నది. మరొక మాసం గడిచిన వెనుక వరుస క్రమమున మెడ,శిరము,భుజములు,వెన్నె ముక,పొట్ట అను ఐదు అంకములుగా అవయవములు జనించు చున్నది.ఇలా ఒక దాని నొకటి మరి రెండు నెలలకు కాళ్ళు, చేతులు, పార్శ్వములు,నడుము, మోకాళ్ళు క్రమముగా ఏర్పడు చున్నవి.ఈ క్రమము మారనిది.మూడవ మాసమున అంగ సంధులు, నాలుగవ నెలలో వేళ్ళు,ఐదవ నెలలో ముక్కు,చెవులు, నేత్రములు ఆసమయములోనే దంత వరుస, గోళ్ళు, ఆరవ మాసమున చెవుల రంధ్రములు ఏర్పడును. ఈ సమయమందునే స్త్రీ,పురుష బేధముతో యోనిలింగము, నాభి ఉత్పన్నమగుచున్నవి. ఏడవ నెల యందు రోమములు,కేశములు,ఎనిమిదవ నెలలో సర్వాంగములు ఉత్పన్నమగుచున్నవి.

ఓ పక్షిరాజా! ఈ విధముగా స్త్రీ గర్భాశయ మున గర్భము వృద్ధియగును. తొమ్మిదవ మాసమందు జీవునకు పూర్తిగా చేతనాశక్తి సిద్ధించును. గర్భస్థ పిండము తన నాభిలో లగ్నమై యున్న నాళము లోని సూక్ష్మరంధ్రముల ద్వారా తల్లి భుజించిన అన్న రసము గ్రహించి వృద్ధిపొందును. తన కర్మల వల్లనే అతడు గర్భమున మరణించక యుండును. ఆ సమయమున తన పూర్వ జన్మము నందలి కర్మలను తలచుకొను చూ జఠరానములచే సంతృప్తు డగుచూ జీవుడు ఈ విధముగా అనుకొనుచుండును.

పూర్వము వేనకు వేలు యోనులలో జన్మించి,నేను కోట్లాది బంధువులతోను సంబంధం అనుభవించితిని అభాగ్యుడగు నేను కల నందైనను శ్రీవిష్ణు భగవానుని స్మరించలేదు సరికదా! నా కుటుంబ పోషణమునందే ఆసక్తుడనై న్యాయముగనో అన్యాయ ముగనో ధనార్జన చేయుట యందునే ఉంటిని. ఇపుడు తత్ఫలితంగా ఈ గర్భ దు:ఖమును అనుభవిస్తున్నాను.నశాశ్వతమగు ఈ దేహమునే నిత్యమని భావించి దీని తృష్ణలో చిక్కితిని. ఎన్నడూ హితమునకై సాధన చేయలేదు. నా కర్మాను సారముగా నేనీ విధముగా బహు దు:ఖము నందుచున్నాను. ఇప్పుడీ నరక సమాన మగు గర్భము నుండి ఎపుడు బయట పడుదునో తెలియదు. ఇహ మీదట శ్రీవిష్ణు భగవానునే ఉపాసించెదను.ఇట్లు విచారించు ఆ జీవుడు యోని యంత్ర పీడుతుడై నరకము నుండి పాపివెలుపల పడినట్టు అతి కష్టముతో బయటపడును. ఆ సమయమున అతడు దుర్గంధ భరితమగు వ్రణముల నుండి క్రిందపడిన పురుగు వలె నుండును. అటుపై బాల్యాదివస్థలందు దు:ఖమును పొంద వలసినదే! ఓ గృధమా! తర్వాత కలుగు యవ్వనాది కాలమునందు దు:ఖములు నీ వెరింగినవే! అనుభవించినవే కనుక నేను వర్ణింప పనిలేదు. ఇవ్విదమగు దేహఅధ్యాస్నముచేత ఉత్పన్నమైన దేహాభిమాన కారణమున జీవులకు నరక గర్భాది వాసనము కలుగుచున్నవి. కావున జీవుడు ఆత్మను ప్రకృతి కి అతీతమైనదిగా స్థూల సూక్ష్మ దేహము కన్నా భిన్నముగా గుర్తిస్తూ దేహాదులందు మమతను వీడి ఆత్మజ్ఞాని కావలెను. అజ్ఞాన జనితమగు మోహము నశించినపుడు నీ దేహము ప్రారబ్దవశమున నిలిచిన నిలుచు

**మిగతా ప్రక్కపేజీలో . . .**

17వ పేజీ తరువాయి భాగం . . . . .



గాక! పోయినా పోవును గాక! యోగి యగు వానికి అజ్ఞాన జన్యములగు సుఖదు:ఖములు అంటవు.

కావున నీ ప్రారబ్ధము క్షయము కానంత వరకు కుబుసము వీడని సర్పము వలె సంతోషముగా దేహమును ధరించి యుండుము. ఇంతియును గాక అత్యంత ప్రీతికరమగు మాటను చెప్పుచున్నాను. ఆలకింపుము. త్రేతాయుగమున పరమాత్ముడగు నారాయణుడు దాశరధియై రావణ సంహారార్ధము భార్యసీతతో తమ్ముడు లక్ష్మణునితో వెళ్లును. తన ఆశ్రమములో యెవ్వరూ లేని సమయము చూచి రావణడు సీతను కపట వేషధారియై,దొంగయై అపహరించును. ఆమెను వెతకుచూ వానరులు నీవున్న సముద్ర తీరమునకు రాగలరు. కాలవశమున వారితో నీకు సమాగమగును. అపుడు సీత ఉనికిని తెలుపుము. అప్పటికప్పుడే నీకు క్రొత్తగా రెండు రెక్కలు రాగలవు అంటూ వానరా శ్రేష్టులారా! నాకు చంద్రమునీశ్వరుడట్లు చెప్పినారు చూడుడు. విచిత్రముగా నాకు రెండు రెక్కలు కోమలముగా వచ్చినవి. మీకు శు భమగుగాక! మీరు నిశ్చయముగా సీతను చూచెదరు,అసాధ్యమైన సముద్రమును దాటుటకు ప్రయత్నింపుడు.సృష్టి,స్థితి,లయ కారకు డగు రాముని భక్తులూ,ప్రియులూమీరు, ఈపాటి సముద్రమును దాటుటకు శక్తి చాలనివారా? అని చెప్పి చంపాతి ఉవ్వెత్తున ఆకాశ మార్గమున ఎగిరి పోయినది.

సీతాన్వేషణకై తహ తహలాడుచున్న వానర పుంగవులు ఆనందకందితులైరి.ఆ మహాసాగరమును చూచుచూ ఈ మహాసము ద్రము మొసళ్ళతోనూ,సుడిగుండములతోనూ,ఉవ్వెత్తున ఎగసే కెరట ములతోనూ భయంకరముగా నున్నవి.ఈ తరంగములు ఆకాశమునం టుతూ దాటరానిదిగా ఉన్నది.ఏ తీరున దాటగలమో నని పరస్పరము మాటలాడుకొను చుండుట విని,అంగధుడు వానరులారా! మీరంతా అత్యంత బలసాలురు, సూరులు,పరాక్రమములు చూపగలవారు. మీరు ఎవరు సాగరమును లంఘించి,రా.కార్యము నిర్వహింపబడు దురో వారే వానరకోటికి ప్రాణదాత.విచారించపనిలేదు. కదలిరండు. అనంగానే ఎవ్వరూ ఏమియూ పలకకుండిరి.

అపుడు అంగధుడు మరలా వానర వీరులను ఉద్దేసిస్తూ.. ప్రతీ ఒక్కరూ కార్య విజయానికి తమ తమ బలములను వివరింపు డని,తిరిగి పలుకగనే ఒక్కొక్కరూ పది యోజనములు దాటగలమని, ఇరవై యోజములు దాటగలమని,ఇలా ఒక్కొక్కరే చెప్పుకొని పోయిరే తప్ప,ఒక్కరునూ వంద యోజనములు దాటి వెళ్లగలమని చెప్పలేదు. చివరకు జాంబవంతుడు నూరు యోజనములు దాటగలనని చెబుతూ పూర్వకాలమున శ్రీవిష్ణుమూర్తి త్రివిక్రముడై పాదప్రసారము చేసినపుడు ఆయన చరణములు చుట్టుచూ భూభాగమునకు సరిపడుయున్న దానికి 21మారులు ప్రదక్షిణము చేసితిని. ఇపుడు వృద్ధుడనైతిని. ఇపుడు లంఘింప శక్తి జాలదు అనెను.

తోడుతనే అంగధుడు నేను నూరు యోజనములు లడఘిం చగలను. తిరిగి వచ్చుటకు శక్తి ఉండునో,ఉండదో తెలియుట లేదు. అనిన తోడనే జాంబవంతుడు మహావీరా! అంగదా! నీవు యువరాజువు మాకు నియామకుడవు.అధికారివి.నీవు వెడలి మరలా తిరిగి వచ్చుటకు సమర్ధుడవైననూ నిన్ను నియోగింపరాదు అని జాంబవంతుడు అనెను.

అయినచో అందరమూ ఈ దర్భలపై శయనింతము. ఈ పనిని ఎవరూ చెయ్యనిచో ఎటుల జీవించగలము? అంటూ ఢీలా పోవగా జాంబవంతుడిట్లనెను- నాయనా! ఎవరివలన కార్యము జయింపనగునో అతనిని చూపించెదను అనుచూ హనుమా! ఈ కార్యము నీవు చేయ సమర్ధుడవై ఉండగా ఏలా ఇలా ఉదాశీనుడుగా ఉంటివి. నీవు సాక్షాత్తు వాయు పుత్రుడవు. మహాబలా! నీ సామర్ధ్యము తెలుపుము. మహాత్ముడగు వాయుదేవు నిచే రామకార్యార్ధమై నీవు అవతరించినావు.పుట్టిన తోడనే సూర్య బింబమునుగని ఫలమని భావించి పట్టుతిందునని తలచి బాల్య చేష్టచే ఆకశమునకేగి అక్కడ నుండి 500యోజనముల ఎత్తు నుండి నేలపై పడితివి. నీ బల దర్పమును ఎవరు వర్ణింపగలరు లెమ్ము హనుమా! లెమ్ము రామకార్యము సాధించి,మమ్ములను రక్షింపుము.

జాంబవంతుడాడిన పలుకులు హనుమను అత్యంత హర్షితుడ్ని,ఉత్తేజితుణ్ణి కావించినవి. చట్టున లేచి ఒక్క సింహనాధ ము చేసినారు.అపర త్రివిక్రమునిగా పర్వతమంత ఎత్తుకు ఎదిగి నాడు. పట్టరాని సంతోషము హిమవన్నగముల పెరిగిన ఆవేశము తో లేచినాడు. వానరోత్తములారా! సముద్రము లంఘించి లంక నంతయూ భస్మము కావించి,రావణుని సకుటుంబముగా వధిం చి,జనకనందిని సీతను తీసుకొని వత్తును.రావణుని మెడలో త్రాడుకట్టి సపర్వతముగా లంకను పెకలించి రామప్రభువు ముందు పడవేతును. లేదా సుభలక్షణ యగు జానకిని చూచి, భాషించి తిరిగి వత్తును. ఈ మాటలు వినిన వెంటనే జాంబవంత డు హర్షాంకితుడై నాయనా! హనుమా! నీకు శుభమగుగాక! జీవించియున్న జానకీ మహాలక్ష్మిని చూచిరమ్ము. తదుపరి రామలక్ష్మణ సహితుడవై నీ పౌరుషపరాక్రమములు చూపించ వచ్చును. నీకు మంగళమగు గాక! ఆకాశమున నీవు పోవునపుడు నీకు భద్రమగును గాక! రామకార్యార్ధమై పోవు నిన్ను వాయు దేవుడు అనుసరించుగాక! ఈ విధముగా జాంబవంతుని ఆశీస్సులు వానరుల అభినందనలు గైకొని ఆనందావేశములతో హనుమ మహాపర్వతము వలె విశాలకాయుడై పెనుపాముల వంటి సుదీర్ఘ బాహువులు కలిగినవాడు పర్వతమంత ఎత్తుకు ఎదిగినవాడై హనుమంతుడు సర్వభూతములకు ఆనంద ఆశ్చర్యములు కలిగించెను.

**కిష్కిందాకాండ సమాప్తము.**

**వచ్చేనెలలో సుందరాకాండ ప్రారంభం!**

మీలో మీకు తెలిసిన దానికంటే ఎక్కువ ధైర్యం ఉంటుంది.

# బౌద్ధావతారము

సేకరణ: శ్రీయం.చంద్రశేఖరశర్మ,బెంగుళూరు

**బు**ద్ధుడు విష్ణువు యొక్క అవతారం.భూలోకమున వేదవిహితములైన కర్మలు ఆచరింపబడుచూ,ధర్మము నాలుగు పాదాలా చక్కగా నడుచుచుండెను. దానితో ప్రజలెల్లరూ స్వర్గము నే పొందుచుండిరి. యమలోకమున ఎవరునూ పోకుండిరి.

అందువలన యమధర్మరాజుకు పని అన్నదే లేక పోయెను.అందరునూ స్వర్గముననే ఉండిపోవుటచే దేవతలకు, మానవులకునూ .నేను భూలోకమున అవతరించి ప్రజలకు వేదములందు గౌరవమును పోగొట్టి బేధమే లేకుండా పోయెను.

దానితో ఆందోళన చెందిన యముడును,ఇతర దేవతలునూ వైకుంఠమునకు వెళ్ళి శ్రీమన్నారాయణునితో మొర పెట్టుకునిరి. అపుడాతడు మీరు విచారించవద్దు.ప్రజలకు వేదములందు గౌరవమును పోగొట్టి వారిని కర్మభ్రష్టులు గావించి స్వర్గానర్హులను చేసెదనని చెప్పి పంపెను.

చెప్పిచ చొప్పున విష్ణువు శాక్యవంశపు రాజైన శుద్ధోదనునకు మహామాయ యందు పుత్రునిగా జన్మించెను. ఇతడే బుద్ధుడు. బౌద్ధమతమును లోకమున వ్యాపింప చేసెను.(పూర్వగాథాలహరి–శ్రీవేమూరి శ్రీనివాసరావు,తణుకు కృతజ్ఞతలతో)

# దండకారణ్యము

**పూ**ర్వకాంలో దండగుడు అను ఒక రాజు ఉండేవాడడు అతని పేరుమీద ఏర్పడిన అరణ్యము దండకారణ్యము. ఇది వింధ్యా పర్వతమునకు దక్షిణ భాగాన నర్మదా గోదావరీ నదుల మధ్యన విస్తరించి ఉన్నది. ప్రసిద్ధికెక్కిన పద్నాగులు అరణ్యాలలో ఇది ఒకటి.

వైవస్యత మనువు కుమారుడైన ఇక్ష్వాకుడు శ్రీరాముని వంశమునకు మూలపురుషుడు ఆ ఇక్ష్వాకునకు నూరుగురు పుత్రులుండిరి. వారిలో దండకుడు ఒకడు. వాడు కడు దుర్మార్గుడు. అందరినీ అనేక బాధలకు గురి చేసెడివాడడు. అతని అకృత్యములను భరించలేని ఇక్ష్వాకుడే అతనిని రాజ్యమునుండి తరిమికొట్టెను.

అప్పుడు విధ్యపర్వత దక్షిణ ప్రాంతమునకు చేరుకుని,అక్కడ మధుమంత మణి పురాన్ని నిర్మంచుకుని ఆ ప్రాంతమునంతటినీ పరిపాలించసాగెను. ఆ సమయంలో తన ప్రవృత్తికి తగినట్లు అక్కడున్న రాక్షసులతో మైత్రిని పెంచుకున్నాడడు. తదగుణంగా రాక్షస గురువైన శక్రాచార్యునికి శిష్యుడయ్యాడు.

ఒకనాడు దండకుడు శుక్రుని ఆశ్రమమునరు వెళ్ళినపుడు శుక్రుని పుత్రికయైన అరజను చూసాడు. ఆమె చాలా అందెగత్తె. అట్టి జవ్వనుని చూడగానే మోహపరవసుడై ఉచ్చనీచముల మరచి ఆమెను బలాత్కరించ ప్రయత్నించాడు. గురుపుత్రిక సోదరితో సమానమని ఆమె ఎంత బ్రతిమాలుకున్ననూ వాడు వదిలి పెట్టలేదు.

శుక్రునికి ఈవార్త తెలిసి,దండకునిపై కోపించి వాడు సర్వనాశనము అగునట్లునూ,అతని రాజ్యముపై నంతటను మట్టివాన కురిసి నామరూపములు లేకుండా నశించునట్లు శపించెను.

ఆ శాప ఫలితంగా మధుమంత నగరము,దాని పరిసర ప్రాంతములన్నియూ మట్టిదిబ్బలయ్యెను. ('దక్కను పీఠభూమి) కాల క్రమమున ఆ ప్రదేశమంతటనూ చెట్టూ చేమలు మొలిచి భయంకరాణ్యముగా మారెను. అదియే దండకారణ్యము.

ఉత్తర రామాయణంలో–పూర్వగాధాలహరి...శ్రీ వేమూరి శ్రీనివాసరావుకు కృతజ్ఞతలతో. . . సేకరణ: శ్రీయం.చంద్రశేఖరశర్మ,బెంగుళూరు

**యజ్ఞోపవీతం జీవితచందా రూ.2,000/- చెల్లించి, బ్రాహ్మణ అభ్యున్నతికి కృషిచేయండి!**

**జీవితచందాదారునికి సంధ్యావందన వి.సి.డి+సంధ్యావందనం పుస్తకం పంపబడును**

**యజ్ఞోపవీతం పత్రిక ప్రతి బ్రాహ్మణుల హృదయస్పందన.**

**10మంది తో వార్షిక చందా రూ.200/-చొ॥న రూ.2000/- చెల్లించిన మరో కరికి ఉచితంగా పత్రిక పపంబడుతుంది.**

**వివరాలకు: 9966250595.సంప్రదించండి.**

# ఎవరు బ్రాహ్మణులు? ఏది బ్రాహ్మణ వాదం? ధర్మసందేహం

సేకరణ: సర్వభట్ల కుమార్,నెల్లూరు.

ఎవరో బూతులు తిట్టే విధంగా తప్పుడు సాంప్రదాయాన్ని ఆచరించమని "బ్రాహ్మణిజం" ఏనాడూ ఎవరికీ చెప్పలేదు. నాగరికత వికసిస్తున్న తొలినాళ్ళలో శుచిగా ఉండమని,పరిసరాలను పరిసుభ్రంగా ఉంచుకోమని చెప్పింది. అలా లేని వాళ్ళు దూరంగా ఉండాలన్న నియమాన్ని పెట్టింది. సుచి,శుభ్రత పాటించడం కోసం మాత్రమే. ఇక మనిషి పరిణామక్రమం తొలినాళ్ళనుంచే శ్రమ విభజన స్పష్టంగా వేళ్ళూరుకుంది. ఓదిమ్మరిగా సంచరించే మానవుడు మరికొంతమంది తనలాంటివారిని కలుపుకొని సమూహంగా ఆ తర్వాత ఇంకొందరిని ప్రోగేసుకుని తెగలుగా ఏర్పడి సంఘజీవిగా రూపాంతరం చెందుదున్న తరుణంలో నైపుణ్యం,మూథస్సు ఆధారంగా పనివిభజన జరిగింది. పాలించే తత్వం ఉండేవాళ్ళు క్షత్రియులని,బోధించే మేథస్సు కలిగిన వాళ్ళు బ్రాహ్మణులని,వ్యాపార మెళుకువలు తెలిసిన వారు వైశ్యులని మిగిలిన వృత్తులలో చాతుర్యం కలవాళ్ళు శూద్రులు అని వర్ణవిభజన జరిగి,చాతుర్వర్ణ వ్యవస్థ ఏర్పడింది. ఈ ప్రక్రియ ముమ్మాటికీ సహజసిద్ధంగా చోటు చేసుకుందేకానీ,బ్రాహ్మణిజానికి ఇది ఏ మాత్రం సంబంధం లేని అంశము.

ఆకారణముతో నిందించి,కుట్రతో దుమ్మెత్తి పోయటానికి వర్ణవ్యవస్థ ఏర్పాటులో బ్రాహ్మణులకు వీసమెత్తు పాత్ర కూడాలేదు. పైగా అది బ్రాహ్మణుల్ల మేథస్సు చూసి, మిగిలినవాళ్ళు అక్కసు పడటం మినహా ఇంకోటి కాదు అని గుర్తించాలి.

తాము ఆచరించి, ఆమంచి అలవాట్లను ఇతరులకు కూడా ఆచరించాలని చెప్పడమే బ్రాహ్మణుల వాదం. బ్రాహ్మణులు,బ్రాహ్మణవాదం రెండూ అవిభాజ్యం.వాటిని మనం విడదఅసి చూస్తున్నాం. బ్రాహ్మణ కులంలో పుట్టిన వారంతా బ్రాహ్మణులు,బ్రాహ్మణ వాదులూ కారు. ఇందుకు ఫలానవారు ఉదాహరణ అనడం అవివేకం. మూర్ఖత్వం తప్ప వేరొకటి కాదు.ఇక ఇక్కడ తర్కమంతా బోధించేవారి బోధనలన్నీ సబబేనా? అయితే మాత్రం అసలు వాళ్ళే ఎందుకు బోధించాలి అని ప్రశ్నించే అభ్యుదయ భాజాలం పైనే.

వీటికి సమాధానం రావాలంటే అసలు బ్రాహ్మణులు ప్రపంచానికి బోధించినందేమిటి? దాంట్లో మంచి ఉందా? లేక చెడునే బోధించాలా? అసలు బ్రాహ్మణ వాదం సూత్రీకరించింది ఏమిటి? అనే అంశాలను లోతుగా చర్చించాలి.ఆమాటకొస్తే సర్వకాల సర్వావస్థలో నూటికి నూరు శాతం లోక కళ్యాణ కోసం.తపిస్తూ అహరహం సర్వాజనా: సుఖినోభవంతు అని ఆకాంక్షించిందే బ్రాహ్మణిజం అనడంలో అతిశయోక్తిలేదు.

0.పూర్వకాంలో సంసార జీవిగా ఉన్న మానవునికి నదుల ప్రాధాన్యత వివరించి,సంఘజీవిగా మార్చింది "బ్రాహ్మణిజం".తాను తినే కందమూలాలతోపాటు పచ్చి మాంసం తినే ఇతరులకు ఆహారాన్ని ఉడకబెట్టుకు తింటే శ్రస్త్రయస్కరమని బోధించింది బ్రాహ్మణిజం.

0.ఉడికించక ఆహారం అట్లానే తింటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని సూచించింది బ్రాహ్మణ వాదం.

0.పసుపుతో తినే పదార్థాలలో చెడు బ్యాక్టీరియాను నివారించవచ్చునని చెప్పిందే బ్రాహ్మణ వాదం.

0.నివసించే పరిసరాలను పేడతో అలికితే ఆ ప్రాంతంలో క్రిములు, కీటకాలు నశించి,అక్కడ నివసితులకు రోగాలు రాకుండా సూత్రీకరించింది బ్రాహ్మణవాదం.

0.ఊరు పొలిమేరలో అమ్మవారి ప్రతిష్ఠ చేస్తే దుష్టశక్తులు ఊరిలోకి ప్రవేశించవని,అనేక అరిష్టాలు గ్రామం దరిచేరకుండా ఉంటాయని సూచించింది బ్రాహ్మణవాదం.

0.ఆడది శక్తిస్వరూపిణి అంటూ స్త్రీలను గౌరవించాలి,పరాయి మహిళలు తల్లితో సమానమని ఉద్భోదించి ఆనాటి తెగల్లో స్త్రీ,పురుషుల మధ్య ఆచరణలో ఉన్న సెక్సు విశృంఖ లత్వాన్ని కట్టడి చేసింది బ్రాహ్మణవాదం.

0.కట్టుబాట్లు లేని ప్రాశ్చాత్యసంస్కృతిలోని సెక్సు పాశవికం మన దగ్గర లేకుండా చేసింది బ్రాహ్మణిజం.

0.చావు పుట్టుకల పాపపుణ్యాలను ప్రభోదించింది బ్రాహ్మణవాదం.

0.ఒక మనిషి చస్తే అయ్యో పాపం! అనడం ఆయన/ఆమె ఆత్మకు శాంతి చేకూరాలనడం బ్రాహ్మణవాదం.

0.చనిపోయినవారి శరీరాలను దహనం చేయాలి,ఖననం చేయాలన్న సంస్కరాలను సమాజానికి నేర్పింది బ్రాహ్మణిజం.

0.విశ్వశాంతికి ప్రకృతివైపరీత్య పరిస్థితులకి మానవాళికి కాపాడు కోవడానికి కరువు పరిస్థితుల్లో ప్రకృతిని ప్రసన్నం చేసుకోవడానికి ఆనాటి రోజుల్లోనే శాస్త్రీయంగా శాస్త్రోక్తంగా యజ్ఞయాగాదులు చేయించింది బ్రాహ్మణవాదం.

మిగతా ప్రక్కపేజీలో . . .

20వ పేజీ తరువాయి . . .

0.ఇక అన్యులకు గుడి ప్రవేశాలను నియంత్రించి,నిషేదించింది బ్రాహ్మణులు అనడం దాన్ని బ్రాహ్మణ వాదానికి ఆపాదించడం ఓ పెద్ద కుట్ర,సుద్ధతప్పు.గుడి నిషేధం మధ్యయుగాలనాడు సమాజంపై ముమ్మాటికీ రాచరికం విసరిన పంజా తాలూకు మరక మాత్రమే.

0.విభిన్న కులాలకు చెందిన ఋషులను ,మహర్షులను వాళ్ళ కులాలకు

అతీతంగా ప్రచారంలోకి తెచ్చి,వాళ్ళను కొలిచింది బ్రాహ్మణ వాదం.బ్రాహ్మణుడు ఏనాడూ తన కులంవాళ్ళను దేవుళ్లను చేయ లేదు.మీకు తెలిసిన దేశుళ్లలో ఎవరైనా ఒక్క బ్రాహ్మణుడు ఎవరైనా ఉన్నారేమో ఆలోచించండి.అదే సమయంలో ఇతర కులాల్లో దేవుళ్ళు ఉన్నారా? అలోచించండి. వాళ్ళకు దేవుళ్ళ మోదా ఇచ్చిన ఔన్నత్యం బ్రాహ్మణులదే.

0.తన మనుగడకు దోహద పడుతున్న ప్రకృతిని ఆరాధించి దైవంగా కొలవాలని అగ్ని,గాలి,నీరు,భూమి,ఆకాశాలను పంచ భూతాలుగా అభివర్ణించి పూజించాలని చెప్పింది బ్రాహ్మణవాదం.

0.ఇలా మొట్ట మొదలు ప్రపంచానికి నడత,నడక,సంస్కృతీ సాంప్రదాయాలను నేర్పింది బ్రాహ్మణ వాదమే.

0.అటు నిరంతరం విస్తృత పరిశోధనలు చేస్తున్న మోడ్రన్ సైన్సుగానీ,ఆచరణంలో ఉన్న నాస్తికవాదం కానీ అనుసరిస్తున్న హేతువాదం కానీ అరువు తెచ్చుకున్న వామపక్ష భావజాలం కానీ చెప్పలేని చాలా ప్రశ్నలకు ఇదే బ్రాహ్మణవాదం సమాధానం చెప్పింది.

0.భూగ్రహం పరిసరాల్లో ప్రకాశించే సూర్యచంద్రులు,నక్షత్రాలు నక్షత్రమండలాలు,ఇతర గ్రహాలు,వాటి ఆవశ్యకత,సంచారం, గుట్టు మట్లు వాటిమీదుగా ప్రసరించే అతినీలలోహిత కిరణాలు భూగ్రహంపై వాటి ప్రభావాల తీరు లాంటి విషాలెన్నిటినో ఆనాడే విపులీకరించి చెప్పింది బ్రాహ్మణిజం.

0.అనంత విశ్వం,దాని పుట్టు పూర్వోత్తరాలు మానవుడు,మానవ సృష్టి లాంటి సమాధానం చెప్పలేని వాటిని దేవరహస్యాలుగా పేర్కొంది.

0.బ్రాహ్మణవాదం తప్పు అని తేల్చాలనుకునే మేథావులు నాస్తికులు ,హేతువాదులు,సోకాల్డు కమ్యునిస్టులు ముందు జనన మరణాల జీవ రహస్యాన్ని ఛేదించండి.


0.అనంత సృష్టిమూలాల అంతును విడమర్చి లోకానికి చెప్పాలి. వాటిని శోధించి, సేవించి బ్రాహ్మణులను, బ్రాహ్మణ వాదాన్ని తప్పు అనాలి, అంతేకాని ఉత్తగానే అలవోకగా నోటికి వచ్చింది అంటేకుదరదు. మనం నిత్యం ఆచరించేమనసంస్కృతిలోభాగమైన వీటన్నింటినీ వదిలి పెట్టి సంబంధంలేని అంశాలను బ్రాహ్మణ వాదంతో ముడిపెట్టి అసం బద్ధ అభిప్రాయాలు ఏర్పరచుకుని మీరు ఆనాడు చేసిందానికి ఈనాడు మేం ఎంత చేసినా తక్కువే అని వితండవాదం చేస్తూ బ్రాహ్మణుల పట్ల, బ్రాహ్మణ వాదం పట్ల ఒకరకమైన కక్షపూరిత ధోరణిని ప్రదర్శించడం ఏ మాత్రం సరికాదు.అలా అనవసరమైన అంశాలను బ్రాహ్మణిజానికి ముడిపెట్టి మూర్ఖత్వంతో ఒక్కమాట అనే నైతికహక్కు ఎవరికీ లేదు.

## రచయితలకు విజ్ఞప్తి

బ్రాహ్మణులను చైతన్యపరిచే వ్యాసాలు,బ్రాహ్మణ ఔన్నత్యం చాటే వ్యాసాలు,కవితలు,బ్రాహ్మణుల ప్రముఖుల పరిచయాలు(వారిఫోటోతో) మాకు పంపిన మీ పేరుతో ప్రచురించగలం. -సంపాదకులు.

## వికాస మంత్రాలు

**కోపం వచ్చినప్పుడు 10 అంకెలు లెక్కించండి!**




ఎదుటి వారి మీదకు విసిరేందుకై ఎర్రగా కాలే నిప్పుల్ని మన చేతిలోకి తీసుకోవడం లాంటిదే,కోప్పడడం కూడా!

## తనకోపమే తన శత్రువు

0 ఎవరయినా కోప్పడగలరు.అది సులభమే! కానీ సరైన వ్యక్తి పట్ల,సరైన విధంగా,సరైన తీవ్రతతో,సరైన సమయంలో, సరైన కారణంతో,సరైన పద్ధతిలో కోపాన్ని ప్రదర్శించడడం అనేది అందరి వల్లా అయ్యేది కాదు. అది అంత సులభమూ కాదు అని అరిస్టాటిల్ అంటారు.

0 గాంధీజీ గది గోడపై ఇలా రాసి ఉండేది. నీది ఒప్పే అయితే,నువ్వు కోపాన్ని చూపాల్సిన అవసరం లేదు. నీది తప్పే అయితే కోపాన్ని చూపేందుకు నువ్వు సాహసించనే కూడదు.

0 క్రోధావేశాన్ని ప్రదర్శించడం అనేది మనం విషాన్ని తాగుతూ,ఎదుటి వారు చావాలని కోరుకోవడం లాంటిది అని బుద్ధ భగవానుడు చమత్కరిస్తారు.

**నిద్రపోవడానికి మనం సంతోషిస్తాం.మరి దీర్ఘనిద్ర (చావు)అంటే ఎందుకు భయపడాలి?**

# సంధ్యావందనం-బ్రాహ్మణుల ప్రధాన ధర్మం



**మ**న భారతావని కర్మభూమి.ఆధ్యాత్మిక విజ్ఞాన భూమి.వేదాలకు వేద ధర్మాలకు నిలయం.సర్వప్రాణి హితమైనది. సర్వధర్మ మూలమైనవి అయిన వేదాంగముల సారభూతమైన సిద్ధాంతములు ప్రతి మానవుడు ఆచరించవలసి యున్నది. ఏ ధర్మాన్ని బోధించాలన్నా దానికి వేదమే మూలం. **"వేదో ఖిలో ధర్మమూలం"** అని స్మృతులు వక్కాణిస్తున్నాయి. బృహదారిణ్యోపనిషత్ **"వేదం ఋక్ యజ:"** నామరూపాలలో ఈశ్వరుని **"విశ్వాపాతం"**మాత్రమే. విశ్వాసితం అంటే ఊపిరి విడవడం,ఊపిరి లేకుండా ఉండగలమా? ఆ విధంగానే సంస్థితమైయున్నవి. శ్రుతి శాసనం **"స్వాధ్యాయన్మా ప్రమద:"**అనుసరించి బ్రాహ్మణులు వేదవిహిత కర్మానుష్ఠానం స్వధర్మంగా ఆచరించవలసి యున్నది. ఆచరిస్తూనే ఉన్నారు.

ఈ పవిత్ర భారతావనిలో భారతీయ మనుగడకు వేదములే ప్రామాణిక శాసనములు.జననము నుండి మరణము వరకు మానవునికి జరుగవలసిన వివిధ సంస్కారాలకు ఆధారం వేదోక్త అనుశాసనములే.అన్ని వర్గాలలోకి బ్రాహ్మణ జన్మ సర్వోత్ర్కృష్టమైనదని మనందరకు విదితమే. **(బ్రాహ్మణోస్య ముఖమాసీత్-ఋగ్వేదము)**.అదే విధంగా **"అహరహ సంధ్యాముపాసీత"** అను శ్రుతి ఉపనయనం తర్వాత బ్రాహ్మణుడు సంధ్యావందనం అను నిత్యం చేయవలెపపి శాసించుచున్నది. ఇంతవరకు సంధ్యావందనం తెలియని వారు కూడా 20రోజుల శిక్షణతో దీనిని 12నిముషములలో ముగించగలరు. దీనిని ఆచరించుట నిత్యకృత్యములలో ఒక ప్రధాన స్వధర్మమని గుర్తించవలయును. ఇప్పటివరకు ఆచరించనివారు మనస్సాక్షిగా ధృఢసంకల్పం చేసి సంధ్యావందనం ప్రారంభించాలి. ఏడు రోజులు సంధ్యావందనం మానితే మరల ఉపనయనం చేసుకోవలయునని స్మృతి శాసనము. ఇందుకుగాను ఒక గురువు వద్ద గాయత్రి మంత్రము ఉపదేశం పొందితే కొంత అర్హత ఏర్పడుతుంది.అప్పుడు సంధ్యావందనం చేసుకోవచ్చును. -వేదముల సారమైన ఉపనిషత్తులు,శ్రుతులు ఐహిక అముష్మిక ప్రయోజనాలతో గూడిన మానవుని మనుగడకు నిర్దేశములే.

***సంధ్యావందనంలోని క్రియలు:-***

**1.**ప్రాణాయామము ఒక యోగ ప్రక్రియ.శరీరమును మెడను శిరస్సును నిఠారుగా నిశ్చలముగా నుంచి చూపులను ఏ దిక్కుకూ పోనీయక,తన నాసికాగ్ర భాగమునందే దృష్టిని నిలపాలి.తన హృదయంలో పరమాత్మ ధ్యానమే తప్ప ఇతర ఆలోచనలు కలుగకుండునట్లు చేయుట. శరీరంలోని ధాతువులను ఉద్దీపన చేసి శుద్ధ రక్త ప్రసరణకు తోడ్పడి మనస్సును ప్రశాంతతో ఏకాగ్రతలో ఉంచును.

**2.**తెలియకుండా చేసిన పాపము ఏరోజు చేసినది,ఆరోజుననే నివృత్తి అగునట్లు సంప్రోక్షణ క్రియలు.

**3.**బ్రహ్మ,విష్ణు మహేశ్వరుల స్వరూపమైన ప్రత్యక్ష సూర్యభగవానునికి అర్ఘ్య ప్రదానం (దీనివలన సూర్యునికి అడ్డుగా నిలుచు మందేహారుణలనే రాక్షసులు తొలగి సూర్యరశ్మి జీవకోటికి ప్రసరించి జీవ మనుగడకు తోడ్పడును)

**4.**త్రికాల సంధ్యలలో వివిధ నామ రూపములతో భాసిల్లు గాయత్రి మాతకు తర్పణాలు.

**5.**గాయత్రి జపం 108/28సార్లు దీనివలన సద్బుద్ధి ప్రచోదితమై సత్కర్మానుష్టానికి దోహదపడుతుంది.

**6.**చివరికి సూర్యోప్రస్థానము,వేదమంత్రాలు,బ్రహ్మమయము.

పంచభూతాలు,దిక్పాలకులు,గాయత్రిమాత సర్వదేవతా రూపంలో ఆవరించిన మహాశక్తి కనుక సర్వదేవతారాధన సంధ్యావందనములో ఇమిడి ఉన్నది.

**7.**ఉపాసింపబడుదైన గాయత్రి నిర్గుణమగు పరబ్రహ్మము.సంధ్యావందనం బ్రహ్మోపాసనము ఆ బ్రహ్మము సూర్యుని రూపమున సూర్యతేజస్సుగా గాయత్రిగా ఉపాసింపబడుచున్నదని గ్రహించవలెను.

**8.**ప్రాణాయామము నాచరించుట వలన,సమస్త దోషములు దహింపబడును.శరీరము నందలి నాడులు శుద్ధియగును.జ్ఞానము,దీప్తి చెందును.చిత్త స్థైర్యము కలుగును.ఆయురారోగ్య ఐశ్వర్యములను ప్రసాదించును.

**<u>గాయత్రీ మంత్రార్థము (క్లుప్తంగా)</u>**

ప్రేరకుడగు ఏ సవితయను దేవుడు మా యొక్క ధర్మాదులందు గోచరించెడి ఇంద్రియ వృత్తులను ప్రేరేపించుచున్నదో,అట్టి దేవత యొక్క పరబ్రహ్మ స్వరూపమైన తేజస్సు కలదో దానిని ఉపాసించుచున్నాము.

**ప్రతి మనిషిని ఇతరులు మోసగించటం కంటే తన్నుతానే ఎక్కువగా మోసగించుకుంటాడు.**

# ప్రకాశంజిల్లా త్రిపురాంతక మహాక్షేత్రంలో శ్రీబాల త్రిపురసుందరీదేవి వద్ద జరిపే పూజాకార్యక్రమాలు



**బా**త్రిపురసుందరీ దేవి ఆలయంలో ఉత్తరం వైపున ఉన్న చిన్న మస్తానమ్మ అమ్మవారి దగ్గర జరిపే పూజలు-

**చిన్న మస్తానమ్మ పూజలు**

వెయ్యి నిమ్మకాయలు,10బూడిద గుమ్మడి కాయలు,ఎరుపు రకంగా ఉన్న 5రకాల స్వీట్సు, అల్లం,చెరుకు ముక్కలు, 10పూలదండలు,20కొబ్బరికాయలు,తమలపాకులు, వక్కలు,కర్పూరం,పసుపు,కుంకుమ, 5రకాల ఎర్రని పండ్లు ,అమ్మవారికి వస్త్రాలు - దేవస్థానానికి టిక్కెట్టు రూ.1,116/-,పూజారికి సంభావన రూ.1500/- పూజారి సెల్ నెం: 9490042804.

**మంగళవారం లేదా ఆదివారం లేదా అమావాస్యల యందు జరుగును. ముందుగా పూజారిని సంప్రదించి పూజ తేదీని నిర్ధారించుకోవాలి.**

**చండీ హోమం:-** రూ.1,116/- దేవస్థానానికి చెల్లించవలెను. పూజారిని సంప్రదించి ఆయన చేస్తామంటేనే చండీ హోమం చేసుకోవచ్చు. లేదా మీరే చండీహోమం చేసే పూజారిని తెచ్చుకొని దేవస్థానానికి టిక్కెట్టు డబ్బు కట్టి చేసుకోవచ్చును. ఏరోజునైనా అంటే దసరాల్లో లేదా ఉగాది లేదా వంసంతనవరాత్రులలో మినహా చేసుకోవచ్చును. దసరాల్లో దేవస్థానం వారు సామూహిక చండీహోమం చేస్తారు వాటిలో పాల్గొనవచ్చును. అలాగే వసంత నవరాత్రులలో చైత్రమాసంలో అష్టమి,నవమిలలో దేవస్థానం వారు చేసే చండీ హోమంలో పాల్గొనవచ్చును.

**శ్రావణ మాసంలో పౌర్ణమి రోజు లక్ష పుష్పార్చన చేయబడును.**

**స్వామివారి వద్ద పూజలు:-** (కొండమీద) వైశాఖ పౌర్ణమి,రూ.516/- దేవస్థానానికి చెల్లించి ఎవరైనా ఏకాదశ పూర్వక మహన్యాసపూర్వక రుద్రాభిషేకం చేసుకోవచ్చును.నశ్రావణ పౌర్ణమి రోజు నవధాన్యాలతో పూజ స్వామివార్లకు జరుపబడును. స్వామివారి వద్ద లక్ష బిల్వార్చన చేసుకోవచ్చును. టిక్కెట్లు రూ.516/-లు,

**బాల పూజ-** .బ్రాహ్మణ బాలికలు మాత్రమే ఈ పూజలో పాల్గొను అవకాశం కలదు.దసరాలలోను,ఉగాది నుండి పాడ్యమి నుండి దశమి రోజు వరకు,వసంత నవరాత్రులయందు జరుపబడును. రోజుకు ఒకరికి మాత్రమే అవకాశం కలదు. ఒక జంట (దంపతులు) పాల్గొనవచ్చును.నవరాత్రులలో 10మంది బాలికలు రోజుకు ఒకరి చొప్పున పాల్గొనవచ్చును.దేవస్థానం వారు ఎలాంటి ఫీజు వసూలు చేయరు.ఉచితంగా జరుపబడును.

**బైట బాలమ్మ కు పూజలు-** శుక్రవారం,ఆదివారం,మంగళవారం దేవస్థాన పూజారే చేయాలన్నది లేదు,ప్రవేట్ పూజారితోనైనా పూజ చేయించుకోవచ్చు. రవి,పూజారి సెల్: 9440626857.

**బ్రాల త్రిపురసుందరీ దేవి సమక్షంలో పౌర్ణమికి ఇక్కడ నిద్ర చేయడం వలన - జప సాధన, కోర్కెల సాధన కోసం చేయవచ్చును.**

**ప్రతి అమావాస్యరోజు నిద్రచేసి దుష్టశక్తి నివారణ జరుగును.**

**స్వామివారి గుడిలో** చూడదగినవి-

చామరకర్ల రస గణపతి (7అడుగుల విగ్రహం)

త్రికోటేశ్వర స్వామి పాదాలు.చీకటి గుహ

**ప్రతి మాస శివరాత్రికి -** రుద్రహోమాలు ప్రేవేట్ వ్యక్తులచే జరిపించుకోవచ్చును.

# రామాయణంలో వివిధ రకాల పాత్రలు-వాటి విశిష్టత

- శ్రీలక్కరాజు శ్రీనివాసరావు,అద్దంకి.సెల్:9847166751.

## రావణుడు

**రా**మాయణంలో అత్యంత శక్తివంతమైన ప్రతి నాయకుని పాత్ర రావణుడు. ఈతనికి దశగ్రీవుడని, దశకం ఠుడని, లంకేశ్వరుడని, రాక్షసేంద్రుడని, కుంభకర్ణుని సోదరు డని,ఇంద్రజిత్‌కి తండ్రిగా,మాయావిగా,పట్టిన పట్టు విడవని మూర్ఖుడుగా,శివసేనాదుఖదరుడిగా, దేవతలను జయించిన జగజ్జేతగా, మండోదరి ప్రియుడిగా, లంకానగరి వైభవ నిర్మాతగా పలు నామాలు కలవు. ఇతడు విశ్వావ సుబ్రహ్మకు సుమాలి కుమార్తెయగు కైకసి అనువారలకు జన్మించినవారు. రావణునితోపాటు కుంభకర్ణుడు, శూర్పణఖ, విభీషణులు అను సోదర సోదరీమణిని కల్గియిచెను. తల్లితండ్రులు పెట్టినపేరు దశగ్రీవుడు పదితలలు, ఇరవైచేతులతో భీకర స్వరూపంతో జన్మించెను. పుట్టినపుడు దుశ్శకునములు కనిపించెను. జన్మించగానే లోకాలు అధిరిపోయేటట్లు ధ్వని తో (రవము)తో ఏడ్చెను. కనుక అతనికి రావణుడని పేరు సార్ధక మయ్యెను. పెరిగి పెద్దవవాడై బ్రహ్మవర ప్రసాదుడిగా మారెను. మానవులు, వానరులు తప్ప మిగిలిన ఏ జాతి వారు సంహరించరాదనే వరం కోరుకొనెను.

రావణుడు పూర్వజన్మలో జయవిజయులను శ్రీమహావిష్ణువు వద్దనే ద్వారపాలకులు. సనకేశనాది మహ మునులు శాపవసాత్తు కావలివారు మూడు జన్మలను ఎత్తి నిరంతరం శ్రీమన్నారాయదుని ద్వేషిస్తూ లోక కంఠకులై జీవించిరి. తొలిజన్మలో హిరణ్యాక్ష , హిరణ్యకశ్యపులు, రెండవ జన్మ రావణ కుంభకర్ణాదులు, మూడవ జన్మ శశి పాలదంతవక్రులుగా తమ జీవితాలు గడిపిరి.

రావణుడు అరవీరభయంకరుడై లోక కంఠకుడిగా దేవతలకు సింహస్వప్నముకాగా,వీరందరూ శ్రీమహావిష్ణు వుని వేడుకొనిరి. అప్పటికే భూమిపై అనేక వేలమంది రాక్షసులు జన్మించి మానవులు,ఋషులు,తాపసులను,స్త్రీలను బాధించుచూ, నిరంతరం హింసించుచూ దౌర్జన్యంతోను, యజ్ఞయాగాది క్రతువులకు హాని కలిగించెను. రాక్షస సంహార నిమిత్తం శ్రీమహావిష్ణువు, దేవతలు మానవులుగా వానరులుగా బ్రహ్మసంకల్పమున జన్మించిరి.

లంకా పట్టణమున దక్షిణ సముద్రములో నూరు యోజనములతో సువేలా పర్వతము ఆవవల త్రికూట పర్వత ముపై సమున్నతగా మయుడిచే బ్రహ్మ ఆదేశమున నిర్మించబడిన సుందరమైన నగరము. నూరు యోజనాల పొడవు.ముప్పది యోజ నాల వెడల్పు కలిగిన జలా,వన్నగిరి దుర్గములతో శత్రు దుర్భేధ్యమై రాక్షసుల నివాసమై వెలిగెను. మాలి,సుమాలి వంటి రాక్షస ప్రముఖులు చెలరేగి దేవతతలపై దాడులు చేయటం వలన శ్రీహరి దేవతల పక్షం వహించి వేలాదిమంది రాక్షస సమూహాలను తన చక్రాల బంధముతోడను,యుక్తియుక్తములతోను ఓడించెను. వారు పరారీలై పాతాళమున నివసించిరి. కొంతకాలం దానిని విశ్రనాడు కుమారుడిలో పెద్దవాడగు కుబేరుడు పాలించెను. పుష్పక విమానం ధనసంపదలు బ్రహ్మదేవుడు అతనికి కానుకగా ఇచ్చెను.

రావణుడు తపోబలంతో దేవతలను ఓడించడమే కాక, కుబేరుని నుంచి లంకా పట్టణం, పుష్పక విమానమును కూడా వశపర్చుకొనెను. వేలాదిమంది రాక్షసులతో సుఖసంతోషాలు,సకల సంపదలు ఐశ్వర్యాలతో తులతూగెను. కానీ కామమోహితుడై సీతాదేవిని లంకలో తెచ్చి పెట్టుకొని తన వినాశనము తానే తెచ్చుకొనెను. యెందరో ఇది నీకు వద్దని తిరిగి ఆమెను శ్రీరాముడికి ఇవ్వమని హితవు చెప్పినా వినలేదు. మరికొందరు వీరశ్రీరాముని తో రావణుడి కార్యము గొప్పదిగా వ్యక్తీకరించిరి. ఏది ఏమైనా రావణుని పరాక్రమము యుద్దపటిమ,సైనిక సంపత్తి బంధువులు, వారి యుద్ధ నిపుణతను **"యుద్ధకాండ"** వాల్మీకి చక్కగా వివరిం చెను. శ్రీరామునిచేత సంహరింపబడెను. లంకకు విభీషణుని ఉత్తరాధికారిగా ప్రకటించబడి పట్టాభిషిక్తుడయ్యెను.

### ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:.......................................................................

ఊరు:.......................................................................

మీప్రశ్న:..................................................................

.............................................................................

.............................................................................

పంపినవారి సంతకము.

# పూజల్లో కొబ్బరికాయ కుళ్ళితే, కొబ్బరికాయలో పువ్వు వస్తే దేనికి సంకేతం?

హిందువుల సంస్కృతి సంప్రదాయాలలో కొబ్బరికాయకు చాలా ప్రాముఖ్యత ఉంది. ఇవి వివిధ పూజా కార్యక్రమాల్లో దేవతలకు సమర్పించుకుంటారు.అన్ని శుభకార్యాలలో కొబ్బరికాయను పగుల కొడతారు.దీనిని ఆత్మసమర్పణంతో సమానంగా భావిస్తారు. భారతదేశంలో కేరళ రాష్ట్రం కొబ్బరికాయలకు ప్రసిద్ధి.ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరికి గోదావరి జిల్లాలో ప్రసిద్ధి. కొన్ని శతాబ్దాలుగా కొబ్బరికాయకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు.టెంకాయ లేకుండా ఏ చిన్నపూజ కూడా నిర్వహించరు. అలాగే గొప్ప ఇతిహాసాలైన రామాయణం,మహాభారతలో కూడా టెంకాయ గురించి ప్రస్తావించారు.

**పూజల్లో కొబకబరికాయ ఎందుకు ప్రత్యేకం:-** హిందూ సంప్రదాయాల్లో కొబ్బరికాయను మనిషి తలకు ప్రతీకగా భావిస్తారు. కొబ్బరికాయపైన ఉండే పీచు మనిషి జుట్టు,గుండ్రటి ఆకారం మనిషి ముఖం,కొబ్బరికాయలోపల ఉండే నీళ్ళు రక్తం,గుజ్జు లేదా మనసుని సూచిస్తాయి.కొబ్బరికాయను వరలక్ష్మీ వ్రతంలో అమ్మవారి ప్రతి రూపంగా కొలుస్తారు.ఒక చెంబులో కొబ్బరికాయను బోర్లించి,ఆ కాయకు కాటుకతో కన్నులు,పెదాలుగా చిత్రీకరించి,ముక్కు,చెవులు పసుపు ముద్దతో పెట్టి అమ్మవారి ఆకారంకు నగలు అలంకరించి వరలక్ష్మీవ్రతాన్ని ఆచరించడం మన ఆడవాళ్ళకు సాంప్రదాయంగా నిలిచింది.కొన్ని ఆలయాల్లో కొబ్బరికాయను పూజరి కొట్టడం జరుగుతుంది. మరికొన్ని ఆలయాల్లో భక్తులు కొబ్బరికాయను కొట్టి స్వామివారికి సమర్పించే సాంప్రదాయం ఉంది. దేవాలయాలకు వెళ్ళేటప్పుడు తప్పక కొబ్బరికాయను తీసుకువెళ్ళే సాంప్రదాయం ఉంది.ఇంట్లో పండుగలకు తప్పక కొబ్బరికాయను కొట్టే సాంప్రదాయం కలదు. కోర్కెలకోసం ముందుగా మొక్కుకోసం,కోర్కెలు తీరిన తర్వాత కొబ్బరికాయను కొట్టే అలవాటు భారతీయులకు ఉంది.హోమాలు,యజ్ఞాలు చేసేటప్పుడు తప్పక కొబ్బరికాయను కొట్టడం ఆచారమయ్యింది.

**కొబ్బరికాయ చెడిపోతే అపచారమా? అనర్థమా?:-** కొబ్బరికాయ కొట్టినపుడు అది తెల్లగా ఉన్నా,తీర్థం తియ్యగా ఉన్నా చాలా సంతోషంగా,మనసు ప్రశాంతతతగా ఉంటారు. అదే కొబ్బరికాయ చెడిపోతే కంగారు కంగారుగా,ఏదో దిగులుతో ఉంటారు. దీనివలన ఏమవుతుందో ఏమో అని దిగులు,ఆందోళన చెందుతుంటారు.కొబ్బరికాయ కొట్టే సాంప్రదాయం ఎప్పుడు? ఎలా? ప్రారంభమయింది?మీరు అనుకున్నంత అపచారమేమీ లేదు. అసలు భయపడాల్సిన పనిలేదు.కొబ్బరికాయ కొట్టే విధానం తెలిసి ఉండాలి.అప్పుడే అది అడ్డంగా..చూడటానికి అందంగా రెండు ముక్కలుగా పగులుతుంది. కొబ్బరికాయ సమానంగా పగలడం వల్ల మనసులోని ధర్మబద్ధమైన కోరిక నెరవేరుతుందని చెబుతారు.

**కొబ్బరికాయలో "పువ్వు"వస్తే:-** కొత్తగా పెళ్ళయినవారు కొట్టిన కొబ్బరికాయలో పువ్వు ఉంటే అది వారి సంతాన యోగాన్ని పొందుతారనడానికి సూచకంగా భావిస్తుంటారు. ఇలా కొబ్బరికాయ తాను పగిలిన తీరు కారణంగా ఫలితాన్ని ముందుగానే చెబుతుందనే విశ్వాసం బలంగా కనిపిస్తుంది.అందువల్ల **కొబ్బరికాయ కొట్టేటప్పుడు మనసంతా దైవాన్ని నింపుకుని,పరిపూర్ణమైన విశ్వాసంతో కొట్టాలని పెద్దలు చెబుతారు.**

***పూజసమయంలో కొబ్బరికాయ కుళ్ళితే:-*** పూజసమయంలో కొబ్బరికాయ కుళ్ళితే ఎలాంటి దోషమూ ఉండదు.అపచారం అంతకంటేకాదు.కుళ్ళిన కాయను నీళ్ళతో శుభ్రంచేసి మళ్లీ దేవుడికి అలంకరణ చేసి పూజ చేస్తారు.కాయ చెడిపోతే భక్తుని దోషం కాదని చెబుతారు.

**చందాదరులకు గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!**

**యజ్ఞోపవీతం పత్రిక**
**ఉన్న ఇంట**
**సకల సౌభాగ్యాలే !**

**యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా గర్వపడండి!**

**బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను వినియోగించుకొని**

**తలెత్తుకు జీవించండి!**

**తోటి బ్రాహ్మణునికి సహాయపడండి!!**

# మనిషి మరణించినా వినియోగపడే అవయవాలు

**మృ**త్యువు మనిషిగా పుట్టిన తరువాత దాన్ని ఎవరైనా తప్పనిసరిగా అనుభవించాల్సిందే.పుట్టిన ప్రతి ఒక్కరూ.పుట్టిన వారు గిట్టక మానరు. ఆ మాటకొస్తే ప్రతి జీవి అంతే. కానీ ఒకరు ముందు..మరొకరు ఎతరువాత. అయితే చనిపోయిన తరువాత మన శరీరానికి ఏం జరుగుతుంది? సాధారణంగా అవయవాలేవీ పనిచేయవు. అని అందరూ భావిసాకతరు. కానీ మనం మరణించాక కూడా శరీరంలోని కొన్ని అవయవాలు పనిచేస్తూనే ఉంటాయి. ఆసక్తి ఉందా? అయితే వాటి గురించి తెలుసుకుందాం-

1.మనిషి చనిపోయాక కూడా అతని జీర్ణాశయంలో ఉన్న బాక్టీరియా బతికి ఉంటుంది. అది జీర్ణాశయం. పేగుల్లో తిరుగుతూ ఉంటుంది. అయితే శరీరంలో చెడు గ్యాస్ తయారయ్యే కొద్దీ ఆ బ్యాక్టీరియా క్రమంగా బయటికి వెళ్లిపోతుంది.

2.మన శరీరంలో జరిగే శ్వాసక్రియ,గుండె కొట్టుకోవడం వంటి పనులను నియంత్రించే మెదడులోని ఓ భాగం మూత్ర విసర్జనను కూడా నియంత్రిస్తుంది.మూత్ర విసర్జన అనేది ఒక అసంకల్పిత చర్య. అయితే మనిషి చనిపోయాక అతని మెదడు పనిచేయడం కూడా ఆగిపోతుంది. దీంతో మూత్రాశయానికి సంబంధించిన కొన్ని కండరాలు వ్యాకోచించబడతాయి. ఈ నేపథ్యంలోనే మనిషి చనిపోయిన తరువాత ఒక్కోసారి మూత్రం వస్తుంది.

3.తీవ్ర ఒత్తిడిలో ఉండే శరీరం వ్యర్థ పదార్థాలను బయటికి పంపివేస్తుంది. మనిషి మరణం తరువాత ఉత్పన్నమయ్యే గ్యాస్ శరీరంలోని మలాన్నింతటినీ బయటికి పంపివేసేందుకు ప్రయత్నిస్తుంది.చనిపోయాక కూడా ఒక్కోసారి ఇలా మలం బయటికి విసర్జించబడుతుంది.

4.మనిషి చనిపోయాక అతని స్వర పేటిక కూడా కొంత సేపు పనిచేస్తుంది. అదెలాగంటే శరీరంలో గ్యాస్ వస్తుంది. అదే సమయంలో చిన్నపాటి శబ్దం కూడా గొంతు నుంచి వినిపిస్తుంది.

5.శ్వావస,గుండె కొట్టుకోవడం ఆగిపోయి మనిషి మరణించిన దాని తరువాత కొన్ని నిముషాల పాటు మెదడు పనిచేస్తుంది. అపుడుది మనల్ని బతికించేందుకు ప్రయత్నించేందుకు ప్రయత్నిస్తుంది. శరీరంలోని ఆక్సిజన్ ఇతర పోషకాలను గ్రహిస్తూ మనల్ని బతికి ఉంచేలా చేస్తుంది. ఈ సమయంలో సరైన మందులు ఇస్తే ఒక్కోసారి బతికేందుకు అవకాశం ఉంటుంది.అదంతా వైద్యుల నైపుణ్యంపై ఆధారపడి ఉంటుంది. అయినా ఇలాంటి సందర్భాల్లో చాన్స్‌లు కూడా తక్కువగా ఉంటాయి.


6.మనిషి చనిపోయాక అతని శరీరం బిగుసుకుపోయి కండరాలు సంకోచించుకుంటాయి. అయితే కొన్ని కండరాలు మాత్రం పనిచేస్తాయి. వీటి పనితనం వెనుక మెదడు ఆధారనడి ఉండదు. ఈ నేపథ్యంలోనే శరీరంలోని కొన్ని జాయింట్లు,కండరాలు కదలికలను మనం పరిశీలించవచ్చు. చేతులు,కాళ్లవంటి భాగాల్లో దీన్ని మనం గమనించవచ్చు. ఇదెలా ఉంటుందంటే చూసే వారికి ఆ మనిషి బ్రతికి ఉన్నాడేమోనని భ్రమ కలుగుతుంది. ఆ రీతిలో కండరాలు అటు ఇటు కదులుతాయి.

7.చనిపోయిన మనిషికి పోస్టుమార్టం నిర్వహించిన తరువాత కొన్ని సార్లు ఎరెక్షన్ (అంగ స్తంభన) సంభవిస్తుంది. ఇది సాధారణ నిటంటనిలువుగా కుప్ప కూలి వ్యక్తులు చనిపోతే ఇలా జరుగుతుంది.

8.మనిషి మరణించిన తరువాత అతని చర్మ కణాలు ఎక్కువ కాలం వరకు బ్రతికి ఉంటాయి.శరీరం నుంచి ఆక్సిజన్ అందకపోయినా బాహ్య ప్రపంచం నుంచి గాలిని తీసుకున్న చర్మం ఎక్కువ రోజుల వరకు జీవించే ఉంటుంది.

9.గర్భంతో ఉన్న మహిళ చనిపోతే ఆమె శరీరంలో గ్యాస్‌లు ఉత్పన్నమై గర్భంలో ఉన్న బిడ్డను బయటకు పంపుతాయి.

## మిత్తింటి వెంకటరావు ఇక లేరు



బహుగ్రంధ రచయిత,బ్రహ్మర్షి బిరుదాంకితులు విశ్వహిందూపరిషత్ జ్యేష్ఠ కార్యకర్త శ్రీమిత్తింటి వెంకటరావు 2017 మార్చి 8వ తేదీన హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో స్వర్గస్తులయ్యారు. వీరు సెంట్రల్‌గవర్నమెంటులో ఉద్యోగం చేస్తూనే పలు సేవాకార్యక్రమాలు చేశారు. బ్రాహ్మణ సంఘాలపట్ల ఎనలేని సేవలందించారు.1930లో జన్మించిన వీరు 87వ ఏట మృతిచెందారు. గౌతమి సేవాసమితి పేర వేదపాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు ప్రచురించి ఉచితంగా పంచేవారు. చాలా కాలం యాదగిరిగుట్టలో బ్రాహ్మణ సత్రాన్ని నిర్వహించారు.ప్రయాగ,గయలలో సత్రాల ఏర్పాటుకు కృషిచేశారు, అఖిల భారత బ్రాహ్మణ కరివెన సత్రం సీనియర్ సభ్యులుగా చాలాకాలం ఉన్నారు.వీరిమృతికి “యజ్ఞోపవీతం” నివాళులు తెలుపుకుంటున్నది.

# మీ సహకారంతో బ్రాహ్మణుల ఘనతను ప్రపంచానికి చాటుదాం!!

"బ్రాహ్మణ్యో,బ్రహ్మ-కృత్,బ్రహ్మ
బ్రహ్మ,బ్రహ్మ-వివర్ధన:
బ్రహ్మ-విత్ బ్రాహ్మణో,బ్రహ్మీ,
బ్రహ్మ-జ్ఞో,బ్రాహ్మణ-ప్రియ:"

తెలుగు బ్రాహ్మణులు -తెలుగు నేలకూ,తెలుగు జాతికీ,తెలుగు సాహితీసంస్కృతీవికాసాలకూ చేసిన సేవలు ఎవ్వరూ మర్చిపోలేనివి.మర్చిపోరానివి.కానీ,దురదృష్టవశాత్తూ బ్రాహ్మణుల,మరీ ముఖ్యంగా తెలుగు బ్రాహ్మణుల బహుముఖీయులైన సేవలను,అనేకాన కారణాలవల్ల ఈ తెలుగుజాతిని విస్మరించే ధోరణిలో పడుతుంది.కనీసం,మన బ్రాహ్మణులయిన మనవారి ఔన్నత్యాన్ని మనసా వాచా తలుచుకుంటూ,ఆ వారసత్వాన్ని నిలుపుకునే ప్రయత్నం చేయాలి. ఆ క్రమంలోనే తరతరాల తెలుగు ప్రముఖుల చరిత్రను,"కొండ అద్దమందు కొంచమై ఉండదా"అనే రీతిలో ఆ ప్రజ్ఞావంతుల చరిత్రను సూక్ష్మంగా నైనా నిక్షిప్తం చేయాలా అనే ఆలోచనతో ఆరంభం అయిన బృహత్తర కార్యక్రమమిది.తెలుగుజాతికి-సాహిత్యం(ఉదా:నన్నయ్య,తిక్కన,ఎర్రన,శ్రీశ్రీ,మునిమాణిక్యం వగైరా,పాండిత్యం: దివాకర్ల వేంకటావధాని,విశ్వనాథసత్యనారాయణ, ఆరుద్ర, సంగీతం:యస్.పి.బాలసుబ్రహ్మణ్యం,మారెళ్ల కేశవ రావు,ఈమని శంకశాస్త్రి,ఎమ్.చిత్తరంజన్,చిత్రలేఖనం:దామెర్ల రామారావు,బాపు,అడవి బాపిరాజు,నాటకం: ధర్మవరం కృష్ణమాచార్యులు,ఆచార్య ఆత్రేయ,చలనచిత్రం: చిత్తూరు నాగయ్య,సముద్రాల,కె.విశ్వనాథ్,పత్రికారంగం: శివలెంక శంభు ప్రసాద్,ఇంద్రగంటి శ్రీకాంత్శర్మ,తుర్తపాటి కుటుంబ రావు,వరదాచారి,తెలకపల్లిరవి,రామచంద్రరావు,తదితరులు సంఘసంస్కర్తలు: కందుకూరి వీరేశలింగం పంతులు,శాస్త్ర పరిశోధనారంగం: ఎల్లాప్రగడ సుబ్బారావు,,పారిశ్రామిక రంగం: కాశీనాధుని నాగేశ్వరరావు,సేనారంగం: డొక్కాసీతమ్మ సంఘసేవ: ఐ.వ.ఆర్.కృష్ణారావు,కే.వి.రమణాచారి,రాజకీయ రంగం: వి.వి.గిరి,టంగుటూరి ప్రకాశంపంతులు,వావిలాల గోపాలకృష్ణయ్య,ఇలా ఏ రంగంలో సేవ చేసిన తెలుగు బ్రాహ్మణులు ఏ తరంవారయినా,వారి చరిత్రను,,ఇప్పటికే బ్రాహ్మణుల ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియజేసే కృషి చేస్తున్న మాకు మీ సహకారాన్ని అభ్యర్ధిస్తున్నాం."బ్రాహ్మణ మహనీ యులు' 'పేరుతో ఒక పుసతకాన్ని తయారుచేయాలని భావిస్తున్నాం. శాశ్వత ప్రాతిపదికన పుస్తకరూపంలో మేము తయారు చేయాలని, అలాగే ఇంటర్నెట్లో హిందూ బ్రాహ్మిణ్స్ డాట్ కమ్ వారు నెట్లో ఉంచాలని అభిలషిస్తున్నారు.దీనికి మీవంతు సహకారం అందించగలరు.

మీ దృష్టిలో ఉన్న బ్రాహ్మణ మహ్మానుభావులు ఎవరైనా వారి గోత్రనామాలు,వారి చరిత్ర,వీలైతే ఫోటోలతో పంపవచ్చు. సజీవులైతే వారి ఫోటోతో పాటు,వారి చరిత్ర,వారి చిరునామా తెలుపగలరు.తెలుగు బ్రాహ్మలైతే చాలు వారి గురించి వారిప్రజ్ఞాపాటవాలు తెలిపితే 'యజ్ఞోపవీతం'' పత్రికలో ప్రచురించబడడమే గాక ప్రతేకంగా"బ్రాహ్మణ మహనీయులు" పుస్తక రూపంలో ప్రచురిస్తాం. ఇంతేగాక మీరిచ్చిన వివరాలు,ఫోటోలను వెబ్సైట్లో ఉంచబడుతుంది. ఒంకెందుకు ఆలశ్యం వెంటనే మీకు తెలిసిన తెలుగు బ్రాహ్మణుల వారి ప్రజ్ఞాపాటవలను తెలుపుతూ మాకు పంపండి. మీ పేరుతో 'యజ్ఞోప వీతం"లో ప్రచురిస్తాం

మీకు తెలుగుజాతికి అద్భుతమయిన సేవ చేయాలన్న అభిలాష ఉంటేచాలు మీకు తెలిసిన బ్రాహ్మణ ప్రముఖుల గురించి వ్రాసి పంపవచ్చు. అలాగే మీరే ప్రముఖునిగా భావిస్తే మీ గురించి మీరే మీ ఫోటో పంపుతూ వివరాలు పంపండి ప్రచురిస్తాం.ముందు తరాలవారికి మనం స్ఫూర్తిదారులమవుదాం. .పోస్టల్ /కొరియర్లో పంపేందుకు చిరునామా:యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316,ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్,

ఈమైల్స్: ***yagnopaveetham@gmail.com,***
***hindubrahmins.com***
***website:www.yagnopaveetham.com***
***www.hindubrahmins.com***



త్రిపరాంతకం లో మహాశివరాత్రి
సందర్భంగా విరాళాలు పంపిన
వారందరికీ
అమ్మవారి స్వామివారి
ఫోటోను,విబూది,కుంకుమ,ప్రసాదం పంపబడింది. అలా
విరాళాలు పంపి,మీకు ప్రసాదం అందని వారుంటే
తెలుపగలరు. ఒకరిద్దరి చిరునామాలు సరిగ్గాలేక మాకు
తిరగి వాపసు వచ్చాయి. వారి కరెక్టు అడ్రసు తెలిపిన వారికి
తప్పక ప్రసాదం పంపగలము.
యజ్ఞోపవీతం పత్రిక ద్వారా ఈ బృహత్తర కార్యక్రమాన్ని
జయప్రదమొనర్చిన భక్తులందరికీ ధన్యవాదాలు!
మిమ్మల్ని శ్రమకు గురిచేసినందుకు మన్నించండి.
సర్వదా మీకు త్రిపురాంతకేశ్వరుడు,బాలత్రిపురసుందరీమాత
మీకు ఆయురారోగ్య ఐశ్వర్యాలను కలుగజేయాలని
మనసారా కోరుకుంటున్నాం.-**సంపాదకులు.**

**ఎన్ని సంవత్సరాలు జీవించానన్నది కాదు ముఖ్యం . ఏమి పనులు సాధించావన్నది ప్రధానం.**

# పురాణ మీమాంస



శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

*గత సంచిక తరువాయి . ..*

ప్రశ్న: *పంచాంగాలలో వ్రాసే గోచార ఫలితాలు అందరికీ సమాన ఫలితాలు యిస్తాయా?*

***జవాబు:*** గోచారంలో మిధునరాశి వారికి ఉద్యోగప్రాప్తి అంటారు. మిధునరాశిలో అప్పుడే పుట్టిన వారుంటారు. అలాగే 80వసంతాల వృద్ధులు వుంటారు. మరి వారికి ఉద్యోగంతో పనిలేదు కదా! పంచాంగంలో వ్రాసిన ఈ ఫలితం ఎవరికీ అంటే ఉద్యోగ ప్రయత్నాలలో వున్నవారికి మాత్రమే అన్వయం చేయాలి. అలాగే వివాహ విషయం మొదలగు అంశాలు. అయితే వారి పుట్టిన సమయం,తేదీల జాతకం ఆధారం చేసుకుని దాని అనుసంధానంగా దశ అంతర్దశ ఫలితాలకు గోచార ఫలితాలకు సంబంధం పెట్టి ఫఫలితాలు చెప్పాలి. దశ అంతర్ధశ బాగుండి గ్రహచారం బాగుంటే ఫలితాలు ఆశించిన దానికంటే ఎక్కువ స్థాయి ఫలితాలు అందుకుంటారు. అప్పుడు పంచాంగంలో గోచార ఫలితాలు వ్రాసిన రీత్యా శుభఫలితాలు అందుతాయి. అలాగే దశ అంతర్ధశ బాగా లేనప్పుడు గోచారం బాగా లేకుంటే పంచాంగంలో వ్రాసిన చెడు ఫలితాలు అందుతాయి. పంచాంగంలో వ్రాసిన మంచి గోచార ఫలితాలకు అష్టక వర్గ విధానంతో ముడిపెట్టి చెప్పే విధానం జన్మజాతకంతో ముడిపెట్టి చెప్పినదే. అందు వలన పంచాంగంలో ఇచ్చిన గోచారం మరియు జన్మ జాతకంతో ముడిపెట్టి జాతకం చెప్పించుకుంటే ఫలితాలు సంపూర్ణంగా వుంటాయి.

ప్రశ్న: *వివాహం రోజున ఉపనయనం చేయవచ్చా?*

***జవాబు:*** భారతీయ సంస్కృతి మీద జరిగిన ఎన్నో దాడుల ప్రభావంగా వైదిక సంస్కారములు,వాటిని విలువలు ప్రజలకు తెలియని స్థితి ఏర్పడినది. **గర్భాష్టమేషు బ్రాహ్మణ మూపనీయాత,** గర్భంలో కలిపి ఎనిమిదవ సంవత్సరం నడుచుచుండగా ఉపనయనం చేయమని నియమం. ఉపనయనం నాటి నుండి బ్రహ్మచారిగా పిలువబడతారు.**"ద్వాదశ వర్షాణి బ్రహ్మచర్యం ఆచరేత్"** పన్నెండు సంవత్సరములు బ్రహ్మచర్యం పాటించాలి. బ్రహ్మచర్య కాలంలో విద్యాభ్యాసం చేయించి ఆ తరువాత గోదాన వ్రతం,వేద వ్రతములు,స్నాతకం చేసుకొని వివాహం చేసుకోమని బ్రాహ్మణులకు చెప్పబడింది. పదకొండవ ఏట రాజులకు,పన్నెండవ ఏట వైశ్యులకు ఉపనయనం చేసి బ్రహ్మచర్య దీక్షానంతరం వివాహం చేయమని చెప్పారు. నేటి సమాజంలో మన వారికి మన సంప్రదాయములు తెలియవు. తెలుసుకోరు. ఒక వేళ ఎవరయినా ,చెప్తే చాదస్తం అని విసుక్కుం టారు. బ్రిటీషు వారి కాలంలో వచ్చిన ప్రతిబంధకాల దృష్ట్యా వివాహం నాడు ఉపనయనం చేయడం ఆరంభించారు. మరొక కారణం ఆర్థిక స్థితి,ప్రస్తుత సమాజం ఆర్థికంగా బలపడినప్పటికినీ, చిన్నతనములో ఉపనయనం చేయుటకు ప్రజలు మక్కువ చూపించడం లేదు. వివాహం నాడు ఉపనయనం సమర్ధించ తగిన అంశము కాదు.

ప్రశ్న: *ఉపనయనం "వేడుక కాదు"అంటారు నిజమేనా? ఇంకా మంచి వివరాలు చెప్పండి?*

***జవాబు:*** వేడుక కోసం ఉపనయనం చేయరాదు. ఉపనయనం అనేది సంస్కారం మాత్రమే.వేడుకగా కాక సంస్కారం కోసం చేస్తున్న కార్యక్రమంలో సంస్కారవంతులయిన వారు పాల్గొనడం సర్వదా శ్రేయస్కరం.వేడుక కార్యములలో ఎవరయినా పాల్గొనవచ్చు. సంస్కారములలో మాత్రం అందరూ పాల్గొనరాదు. ఉపనయనంతో వేదోక్తమయిన సంస్కారములు యజ్ఞ యాగాది క్రతువులు చేయడం కోసం అధికారం వస్తుంది. గాయత్రీ అనుష్టానంతోనే అన్ని రకాలయిన అనుష్టానములు చేయుటకు అధికారం వస్తుంది. వేదోక్తమయిన కర్మకాండల అన్నీ వేడుక కోసం చేసేవి కావు. గాయత్రీ మంత్రం మీద గౌరవం వున్నవారు గాయత్రీని ఉపదేశం రోజు నుండి అనుష్టిస్తారు. అటువంటి వారు ఉపనయనంలో పాల్గొనాలి. అలాగ కానివారు గాయత్రీ మంత్రం మీద లక్ష్యం లేనివారు అనే కదా అర్థం. ఉపనయనార్హత వున్నవారు వారి పిల్లలకు ఉపనయనం నిశ్చయం చేసిన దగ్గర నుండి అయినా కొంచెం అధిక స్థాయిలో గాయత్రీ మంత్రానుష్టానం చేసి తరువాత ఉపనయనం చేయుట ద్వారా పిల్లలకు మంచి జరుగుతుంది. పిల్లవాడి ఉపనయనం రోజు తండ్రి తప్పనిసరిగా సంధ్యావందనం చేసి ఉపనయనం చేయాలి.సంధ్యావందనం చేయనివాడు మైలవాడు అని శాస్త్రవచనం యిలా చాలా నియమాలు ఉన్నాయి. అన్ని పాటించదగినవే,కానీ మనం సంస్కృతిని వదిలి వేశారు. సంధ్యావందనం చేయువారు ఉపనయనంలో పాల్గొనరాదు. కారణం వారు మైలవారతో సమానమని దేవీభాగవత వచనం.

ప్రశ్న: *సంవత్సర సూతకంలో ఉన్నవారు ఉపనయనము, వివాహములలో పాల్గొనవచ్చా?*

***జవాబు:*** పనికిరాదు.ఒకవేళ పాల్గొన్నా అక్షంతలు వేయుట,బహుమతులు ఇచ్చుట వంటివి చేయరాదు. బట్టలు పెట్టించుకొనరాదు.కేవలం పాల్గొని భోజనం చేసి వెళ్ళవచ్చు.భోజనం చేయనప్పుడు కూడా అందరితో కలిసి కూర్చున్నా ఎవరినీ తగలరాదు.

మహిళా పేజి

# క్రిష్‌తీస్తున్న "మణికర్ణిక" చిత్రం



ప్రముఖ దర్శకుడు క్రిష్ గౌతమీపుత్ర శాతకర్ణి తర్వాత "మణికర్ణిక"అను చిత్రాన్ని తీయడానికి సమాయాత్తమవుతున్నాడు. ఇది ప్రతిష్టాకరమైన చిత్రం కాగలదు.గౌతమీపుత్ర శాతకర్ణిలో నందమూరి బాలకృష్ణ దర్శకునికి తగిన స్వేచ్ఛ ఇవ్వనందున ఎంతో స్ధాయికి చేరుకోవాల్సిన చిత్రం ఒకమాదిరి స్ధాయిలోనే ఆగిపోయింది. మణికర్ణిక అంటే ఎవరు? అని మీరు ప్రశ్నించవచ్చు. ఆమె మనందరికీ తెలిసిన బ్రాహ్మణ వీర వనిత ఝాన్సీలక్ష్మీభాయి.



ఝాన్సీ యవ్వనంలో మనూభాయి. పెళ్ళి తర్వాత లక్ష్మీభాయి, జని సంప్రదాయాలకు భిన్నంగా యుద్ధకళలు నేర్పిన రాచకుమార్తై.. తిరుగుబాట్లు,,అణచితివేతలు..ఈలోపు బ్రిటీష్ దురాక్ర మణలు,కపటోపాయాలు..రాజ్యాన్ని కాపాడుకొనే సాహసం,తెగింపు,ధైర్యం,కొమ్ములు తిరిగినట్లు చెప్పుకునే మగధీరులు కూడా అచ్చెరువొందేలాగా అంతటి బ్రిటీష్ సైన్యంపైకి తిరుగెబాటు జరిపిన ధీరోదాత్తురాలు మర కధానాయికి.

ఝాన్సీలక్ష్మీభాయిపై ఎన్నో కథలు,నవలలు,ఇతర భాషల్లో ఛిత్రాలు,టి.వీ సీరియల్స్ వచ్చాయి. ప్రతిదానిలో వారి స్వంత కల్పనలు చేసి రూపొందించ బడ్డవే.కొన్నివివాదస్పద సంఘటనలకు చోటివ్వక పోతే తప్పక చిత్రం అపురూపంగా రూపొందించవచ్చు.

## ముద్దు పెట్టుకునే సమయంలో కళ్లను ఎందుకు మూసుకుంటారో తెలుసా?

ఈ ప్రపంచంలో ఎన్నో రకాల జీవరాశులు జీవిస్తున్నాయి. వాటిలో మానవుడు కూడా ఒక జాతికి చెందుతాడు. అయితే మనిషి తప్ప ఏ ఇతర జీవరాశి అయినా ప్రేమను.ఆప్యాయతను ఇతర జీవులపట్ల ఎలా పంచుకుంటుంది? జంతువులైతే తమ ముక్కులను ఒకదానితో ఒకటి రాసుకుని ప్రేమను కనబరుస్తాయి. అదే మనిషి విషయానికొస్తే ఆయా ప్రాంతాల వ్యవహార శైలికి అనుగుణంగా కొందరు ఆప్యాయంగా కౌగలించుకుంటారు. మరికొందరు ముద్దు పెట్టుకుని తమ అభిమానాన్ని ఇతరుల పట్ల చాటుకుంటారు. అయితే ఎవరైనా ముద్దు పెట్టుకున్నప్పుడు మీరో విషయం గమనించారా? అదేనండి ముద్దు పెట్టుకునే వారు కచ్చితంగా కళ్ళుమూసుకునే ముద్దు పెట్టుకుంటారు. అవును ఇది నిజమే.అయితే ఎవరైనా కళ్లు మూసుకునే ఎందుకు ముద్దు పెట్టుకుంటారు?అదే మనం తెలుసుకుందాం.

మనిషి సాధారణంగా ఏదైనా ఒక పనిచేస్తూ మరో పని చేయలేం.ఏదైనా కేవలం ఒక పనిపై మాత్రమే మనం శ్రద్ధ వహించగలం.సరిగ్గా ఇదే సూత్రం ముద్దుకు కూడా వర్తిస్తుంది.

ముద్దు పెట్టుకోవడమనేది ఒకరికి మరొకరిపై ఉన్న ప్రేమను తెలియజేస్తేంది

0.ముద్దు పెట్టుకున్నప్పుడు కళ్లు తెరచి ఉంచితే మనం దానిపై సరిగ్గా దృష్టి పెట్టలేం. దీంతో కొంత గందరగోళానికి గురయ్యే అవకాశం ఉంటుంది.

0.ఈ క్రమంలో ముద్దు పెట్టుకునే సందర్భంలో మన కళ్లు ఆటోమేటిక్‌గా అవే మూతపడిపోతాయి. మెదడు ఆ విధంగా కళ్లను ఆపరేట్ చేస్తుంది.

0.ఇంకో విషయమేమిటంటే కళ్లు తెరచి ముద్దు పెట్టుకుందామనుకున్నా అలా చేయలేమట.ఒకవేళ బలవంతంగా, కళ్లు తెరచి ముద్దు పెట్టుకున్నా అది రొమాంటిక్‌గా ఉండదట. ఈ క్రమంలో అసలైన ముద్దు మజాను అనుభవించాలంటే తప్పనిసరిగా కళ్లు మూయాల్సిందేనట.

**ఆలుమగల యుద్ధంలో మొగుని ఆయుధం తెలివి తక్కువతనం అయితే పెళ్లాం ఆయుధం కక్ష.**

# ఈ సూచనలు పాటిస్తే టెన్షన్‌ను నుండి విముక్తి పొందవచ్చు!

ఆరోగ్య యజ్ఞం



మనుషుల్లానక అందరూ ఒకేలా ఉండరు కదా! ఒక్కొక్కరూ ఒక్కో రకమైన మనస్తవం అయి ఉంటుంది. కొందరు ఎప్పుడూ సంతోషంగా ఉంటే, ఇంకొకరు ఎప్పుడూ ఏదో పారెసుకున్నట్లు ఉంటారు. ఇంకా మరికొందరు ప్రతి చిన్న విషయానికి టెన్షన్ పడుతుంటారు. ఏదైనా పని అనుకుంటే అది ఎలా జరుగుతుందోనని భవిష్యత్తు ఎలా ఉంటుందోనని నిత్యం ఆందోళన చెందుతుంటారు. అయితే ఆలాంటి మనస్తత్వం మాత్రం ఎవరికీ ఉండకూడదు. అలా ఉంటే ఒత్తిడి ఆందోళనలతోనే జీవితం గడుస్తుంది. ఇలాంటి వారు ఎప్పటికీ హ్యాపీగా ఉండలేరు. మరి ఇలాంటి వారు టెన్షన్‌ను తగ్గించుకోవాలంటే ఏం చేయాలి? అందుకు కింద ఇచ్చిన సూచనలు పాటించాలి.

**1.**ప్రతి చిన్న విషయానికి ఆందోళనపడేవారు ముందుగా తమకు ఏ అంశం పట్ల ఆందోళన ఉందో బుక్‌లో వ్రాసుకోవాలి. ఉదాహరణకు: ఒక పార్టీ అరేంజ్ చేస్తున్నారనుకుందాం. అప్పుడు ఇలాంటి వారు దాని గురించే ఆలోచిస్తూ టెన్షన్ పడుతుంటారు. పార్టీ ఎలా జరుగుతుంది...? ఏవైనా ఇబ్బందులు వస్తాయా? గెస్ట్‌లు తృప్తి చెందుతారా? లేదంటే ఇబ్బందులు వస్తాయేమా? అని ఆలోచిస్తూ టెన్షన్ పెట్టుకుంటారు. అలాంటి స్థితిలో ఉన్న వారు తమకు ఉన్న టెన్షన్ ఏమిటో రాయాలి. ఏయే అంశాల వల్ల టెన్షన్ నెలకొంటుందో రాయాలి. దీని వల్ల సగం వరకు టెన్షన్ ఇట్టే తగ్గిపోతుంది. పలువురు సైంటిస్టులు దీన్ని ప్రయోగాత్మకంగా రుజువు చేశారు కూడా.

**2.**ఆందోళన తగ్గించుకునేందుకు ఉపయోగపడే రెండో అంశం మెడిటేషన్. బాగా టెన్షన్‌లో ఉన్నప్పుడు ఏకాంతంగా కొంతసేపు మెడిటేషన్ చేయాలి. చుట్టూ ఎలాంటి సౌండ్స్ లేకుండా ప్రశాంతంగా ఉండే వాతావరణంలో కనీసం 30సెకండ్ల నుంచి 2 నిమిషాల పాటు చాలా తక్కువ సమయం మెడిటేషన్ చేసినా ఫలితం ఉంటుంది. ఆందోళన బాగా తగ్గుతుంది.

**3.**టెన్షన్‌లో ఉన్నప్పుడు వ్యాయామం చేసినా ఫలితం ఉంటుంది. వ్యాయామం వల్ల మెదడు షార్ప్‌గా మారుతుంది. దీంతో మూడ్‌లో మార్పు వస్తుంది. తద్వారా టెన్షన్ తగ్గుతుంది. వాకింగ్ రన్నింగ్,జాగింగ్,ఎరోబిక్స్,స్విమ్మింగ్ వంటి వ్యాయామాలు ఏవి చేసినా చాలు ఫలితం ఉంటుంది.

చదవండి! సాయిసన్నిధి

**బాబా ఆత్మీయుల మాసపత్రిక**

వార్షిచందా రూ. 200/-, విడిప్రతి రూ. 15/-

**చిరునామా:-**

సాయిసన్నిధి, 5/51, శివాలయం వీధి, మార్కాపురం-523316.
ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్. సెల్: 9966250595.

**చందాదారులకు విజ్ఞప్తి:**

పోస్టల్‌వారు చందా నెంబరు,
చందా ముగింపు వివరాలు అడ్రసుపై
ప్రింట్‌చేయ కూడదని
తెలిపినందున,మీచందా నెంబరు,ఇతర
వివరాలు తెలుపలేకపోతున్నాం.
-సంపాదకులు.

**ప్రజాస్వామ్యంలో ఎదురయ్యే తాత్కాలిక వైఫల్యాల కంటే నియంతృత్వ వైఫల్యాలే ప్రజలకు ఎక్కువ నష్టం కలిగిస్తాయి.**

# ఉద్యోగ నోటిఫికేషన్స్

## విద్యా,ఉద్యోగ సమాచారం

తెలంగాణ గురుకుల టీచర్ పోస్టుల రాతపరీక్షల షెడ్యూల్

**గురుకుల ట్రైయిన్డ్ టీచర్** 4362పోస్టులు,దరకాస్తుకు చివరి తేది-4-5-2017

**పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్స్-**921,లైబ్రేనియన్ (స్కూల్) ఇన్ రెసిడెన్షియల్-256.

**ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ ఇన్ రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూట్ సొసైటీ**-616.

**సాఫ్ట్ నర్స్ ఇన్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ సొసైటీస్**-583

మ్యూజిక్ టీచర్స్-197.

క్రాఫ్ట్ టీచర్స్-43,ఆర్ట్ టీచర్స్-372,ఫిజికల్ ఎడ్యుకేషనల్ డైరెక్టర్స్-6

**టి.ఎస్‌పి.ఎస్‌సీ పొల్యూషన్ కంట్రోలు బోర్డు పరీక్షలు**-మే 13,14తేదీల యందు జరుగును.

**తెలంగాణాలో పి.జి ఎంట్రెన్స్ పరీక్షలు** -మేనెల 18వతేదీలోగా పూర్తవుతాయి.

**దేనా బ్యాంకు పీ.ఓ.పోస్టులు:-** 300పోస్టులు,పిజీ సర్టిఫికెట్ ఇన్ బ్యాంకింగ్ । ఫైనాన్స్-వయసు-20-29, దరకాస్తు ఫీజు-400,ఆన్‌లైన్ ఎగ్జామ్,దరకాస్తుకు చివరితేది: 9-5-2014.పరీక్ష: 11-6-2017.

**స్టాఫ్ సెలక్షన్ కమీషన్ 2017-2018 షెడ్యూలు**

**కంబైంన్డ్ జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్-**దరకాస్తుకు చివరితేది 5-5-2017 పరీక్ష-15-6-2017.

**కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ (టైర్-1)** 16-6-2017-పరీక్ష తేది: 1-8-2017 నుండి 20-8-2017 వరకు.

**గురుకుల టీచర్ పోస్టులు (తెలంగాణ)**-7,306, రాతపరీక్ష: స్క్రీనింగ్ టెస్టు: 28-5-2017

బ్యాకు ఆఫ్ ఇండియా 702పోస్టులు, చివరితేది: 12-5-2017.

**హె.ఇ.సిలో 100పోస్టులు(హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ లిమిటెడ్** నాన్ ఎగ్జిగ్యూటివ్‌ట్రైనీలు.

విద్యార్హత:10వ తరగతి,వయసు: మార్చి 1నాటికి 28ఏళ్ళు,ఆన్‌లైన్ దరకాస్తులు: 5-5-2017.

**యూపీఎస్‌సీ 179 అసిస్టెంట్ కమాండెంట్ పోస్టులు**

పరీక్ష తేది: జులై 23,2017.పీజు రూ.200/-,ఆన్‌లైన్ దరకాస్తుకు చివరి తేది:మే5వతేది.

ఓఎన్‌జీసీలో 721గ్రాడ్యుయేట్ పోస్టులు:-ఇంటర్వ్యూ తేది: మే 23వ తేది.

**ఇండియన్ నేవి:-**సెయిలర్స్ పోస్టులు అక్టోబరు 1వతేదీకి 21సం॥లు లోపు ఉండాలి. ప్రిలిమినరీ టెస్టు: జులై 10వతేదీ నుండి 14వరకు.ఫైనల్: సెప్టెంబరు 4 నుండి 8వ తేదీ వరకు.

**దేనా బ్యాంకు ప్రొబేషనరీ ఆఫీసర్స్:** డిగ్రీ,,చివరితేది: 9-5-2017.ఆన్‌లైన్ ఎగ్జామ్: 11-6-2017.

**ఎయిర్‌మెన్ రిక్రూట్‌మెంట్-2017-2018**

**యూపీఎస్‌సీ టెక్నికల్ ఆఫీసర్స్:-**దరకాస్తుకు చివరితేది: మే11వతేది

**త్వరలో టీఎస్‌పీఎస్సీ ద్వారా 1092 వైద్యపోస్టులకు త్వరలో నోటిఫికేషన్.**

**శక్తి భౌతిక సామర్థ్యం నుంచి రాదు. అది దృఢ దీక్ష నుంచి ఉద్భవిస్తుంది.**

రెగ్యులర్ చిన్నారులపేజి

# శీలసంపద

-శ్రీమహాభారతం లోని కథ



ఖాండవ వన దహనమప్పుడు లోకైక వీరుడైన అర్జునుడు తనను రక్షించినందుకు కృతజ్ఞతగా మయాసురుడు మయసభను నిర్మించి ధర్మరాజుకు ఇవ్వాలని సంకల్పించు కున్నాడు.మయాసురుడు ఆ భవ్య మయసభను పవిత్ర హిమాలయాలలో నిర్మించి,తన మాయా శక్తితో ఇంద్రప్రస్థానికి తెచ్చాడు. మయసభలోని అద్భుతాలను పొగడడానికి మాటలు చాలవు. మయసభ అంతా కనక, రత్న,మణిమయం. మయసభలోని స్థంభాలు,ద్వారాలు,తోరణాలు వనాలు,తటాకాలు అన్నీ మణిమయాలే. రాజసూయ యాగానికి వచ్చిన ఎందరికీ సంభ్రమాశ్చ ర్యాలు కలిగించి నభూతో నభవిష్యతి అని పొగడబడినది ఆ మయసభ. మయసభ విభవం పాండవులు అదృష్టం చూసి దుర్యోధనుని అసూయ మాత్సర్యాలు మరింత చెలరేగాయి. పాండవులు కీర్తి సంపదలను తలచుకొని తీవ్రంగా దు:ఖిస్తూ తన తండ్రి అయిన ధృతరాష్ట్రుని వద్దకు వచ్చి తనబాధను చెప్పుకొన్నాడు దుర్యోధనుడు. మత్సరమనే ఘోర సర్పముచే కాటువేయబడ్డ తన కొడుకుకి ఇలా హితవు చెప్పాడు ధృతరాష్ట్రుడు.

కుమారా! నీకు మాత్రం తక్కువ ఐశ్వర్యమున్నదా? ఈ లోకంలో సంతృప్తి ఉన్నవాడే ధనవంతుడు. సంతృప్తి లేకుండా కుబేర సంపద ఉన్న వాడు సంతోషంగా ఉండలేడు నాయనా! శీలవంతుడైన ధర్మనందుని శ్రీలక్ష్మీ ఎన్నడూ విడువదు. శీలవంతుని ఆశ్రయించే సకల సంపదలు,సుగుణములు ఉంటాయి కాబట్టి నీవు కూడా ధర్మాత్ములైన పాండవుల వలె శీలవంతుడగుకమ్ము. తానుతో సిరిసంపదలు వాటంతట అవే వస్తాయి. కుమారునికి ఒక ఇతిహాసము చెప్పాడు.

ప్రహ్లాదుడు సర్వగుణ సంపన్నుడు. విద్యాపారంగతుడు. పరమ విష్ణు భక్తుడు. ధర్మం తప్పకుండా తన ప్రజలను పాలించేవాడు. తన సౌశీల్య ప్రభావం చేత త్రిలోకాధిపత్యం,ఇంద్రత్వం ప్రాప్తించింది ప్రహ్లాదునికి. చతుర్భువనాలను జనరంజికంగా పాలించసాగాడు ఆ ప్రహ్లాదుడు. ఇలా ప్రహ్లాదుని వలన పదవీభ్రష్టుడైన శచీపతి గురువైన బృహస్పతులైన వారిని తనకు మళ్ళీ ఇంద్రపదవి సిద్ధించే ఉపాయం చెప్పమని ప్రార్ధించాడు. బృహస్పతి విష్ణావతారుడైన పరశురాముని ఆశ్రయించమని చెప్పాడు. గురువాజ్ఞ పాటించి ఇంద్రుడు భార్గవ రాముడ్ని శరణు జొచ్చి ఉపాయం బోధించమని ప్రార్ధించాడు. అతనికి అంత శక్తి ఎలా వచ్చిందో అతనినే అడుగు. ఆశక్తిని అతడి వద్దనుండి పుచ్చుకోవాలని చెప్పాడు భార్గవుడు.

విద్యార్జన గురుసుశ్రూష వలనే సాధ్యమని తెలిసిన దేవేంద్రుడు విప్రవేషం ధరించి ప్రహ్లాదునికి శిష్యుడై అతనిని భక్తితో సేవించడం మొదలు పెట్టాడు. అలా ఎంతో కాలం ప్రహ్లాదుని సేవించినాడు వజ్రి. ప్రసన్నుడైన ప్రహ్లాదుడు నాయనా! ఏమి కోరి నన్ను సేవిస్తున్నావు? అని విప్రవేషంతో ఉన్న ఇంద్రుని అడిగాడు. శచీపతి తన అభీష్టం వ్యక్త పరిచాడు అపుడు ప్రహ్లాదుడు –

కుమారా! నేనెప్పుడూ రాజునని గర్వించను.ఎవరినీ నొప్పించను. వారికి హితమే చేస్తాను. ఈర్ష్య,అసూయ,ద్వేషం,పగ మొదలైనవి నా దరిచేర నివ్వను. అడిగినవాడికి లేదనకుండా సంతోష పెడతాను. నా పురాకృత పుణ్యం వలన నాకీ సౌశీల్యము అబ్బినది అని చెప్పాడు. ఓ దయామయా! దానశీల నీ శీలం నాకు ప్రసాదించు అని అడిగాడు ఇంద్రుడు. అయ్యో పాపం అని ప్రహ్లాదుడు తన శీలాన్ని దేవేంద్రునికి దానం ఇచ్చి పంపేశాడు.

ఇంద్రుడు వెళ్లాడో లేదో ప్రహ్లాదునిలోనుండి ఒక దివ్య తేజపుంజం పురుషాకృతి దాల్చి బయటకు వచ్చింది. నీవెవరు? అని ఆశ్చర్యంగా అడిగాడు ప్రహ్లాదుడు.నేను నీ శీలాన్ని ఆ విప్రునికి నన్ను దానం ఇచ్చావు కదా వెళ్ళుతున్నాను అని చెప్పి వెళ్లిపోయింది శీలం. ఒక తేజస్సు తరువాత ఒకటి ప్రహ్లాదుని వీడి పోయినాయి. ఒక తేజస్సు అన్నది నేను సత్యం.శీలాన్ని ఆశ్రయించి ఉంటాను. శీలంతోపాటు నేను నిన్ను విడుస్తున్నాను. మరొక తేజస్సు అన్నది రాజా! నేను ఋజు ప్రవర్తనం సత్యము లేని చోట నేనుండలేను. నేను బలం సత్ప్రవర్తన లేని వానివద్ద నేను ఉండను అని వెళ్ళిపోయింది బలం.చివరికి ఆదిలక్ష్మి బయటకు వచ్చి నేను శ్రీలక్ష్మిని బలం ఉన్నచోటే నేను ఉంటాను అని అన్నది. అప్పుడు ప్రహ్లాదుడు అమ్మా లోకమాతా! నీవు నన్ను విడచి పోతున్నావా,ఈ అభాగ్యునిపై దయ చూపవా,వెళ్ళద్దు తల్లీ! ఆ విప్రుడు ఎవరు తల్లి అని ప్రార్ధించాడు అతడు దేవేంద్రుడు పోగొట్టుకున్న రాజ్యమును సంపాదించకోవడానికి నీ వద్దకు వచ్చాడు. అన్ని సంపదలకు మూలమైన శీలము నీవతనికి దానం ఇచ్చావు కావున శీలాన్ని అనుసరించి మేమందరం వెళుతున్నాము అని సార్వాణి చెప్పింది. నిజమైన శ్రీహరి భక్తులకు సాధ్యం కానిది ఏమున్నది? ప్రహ్లాదుడు తన సద్గుణాలను సంపదలను ఆచిర కాలంలోనే సంపాదించుకున్నాడు కనుక నీ వెళ్లప్పుడూ సౌశీల్యుడవై వర్ధిల్లు నాయనా! అని కుమారునికి హితవు చెప్పాడు ధృతరాష్ట్రుడు.

***పిల్లలూ మనమీ కథలోని నీతిని మరొక మారు చూద్దాం!***

సౌశీల్యం యొక్క ప్రాముఖ్యత మనకీ కథ ద్వారా తెలిసినది. శీలమున్న వాడి వద్దనే సకల సంపదలుంటాయి. కాబట్టి మొదట శీలవంతులము కావడం ముఖ్యం.

**మొదలెట్టేముందు అన్ని పనులూ కష్టంగా కనిపిస్తాయి.**

# మహాశక్తి రూపిణి

శైవసాహిత్యంలో అభినవ అన్నమయ్య,గేయరత్న,కవితారత్న **పేకేటిరత్న.కె.కె.**




మహిమాన్విత రూపిణే మహాశక్తి రూపణి
నీవే దిక్కు తల్లీ..ఓ ఓ ఓ నీవే మా దిక్కు తల్లీ
పుణ్యభూమి ఆంధ్రావనిలో వెలసిన తల్లీ
కరుణించి కాపాడు తల్లీ...ఓ ఓ ఓ కరుణించి కాపాడు తల్లీ //మహిమాన్విత//
మమతల మాగాణి రత్న మయ భూమి
సుజల గంగా భూమి సుజన భూమియందు //2//
త్రైలోక్య పతి మహదేవ దేవేరివై
వెలసిన మా తల్లి విజయవాటికేశ్వరి //మహిమాన్వత//
దక్షాధ్వర ధ్వంసకా భీమనాధు దేవేరివై
సప్తగోదావరి క్షత్ర దక్షవాటికేశ్వరివై //2//
శక్తి పీఠ సంస్థితా భోగ మోక్షపురవాసినీ
త్రైలోక్య కళ్యాణి మాణిక్యాంబికా
పురుహూతికా దేవి భగవతి భవానివై //2//
పాపఘ్ని పరమేశ్వరి శివ అర్ధాంగినీ
శ్రీపీఠ నివాసినీ బ్రతుకుశక్తి నొసగవే /మహిమాన్విత//
రతనాల సీమ రాయలసీమ యందు
జంతు సంతతికి మోక్షమిచ్చిన శివుని //2//
శ్రీకాళహస్తీశ్వర దేవేరియైన తల్లి
జ్ఞాన ప్రసూనాంబికా జ్ఞాన శక్తినీయవే //మహజమాన్విత//
శిఖర దర్శనంతో పునర్జన్మ రాహిత్యం
కలుగజేయ భవుని ధామం శ్రీగిరి యందు //2//
అరుణాసుర సంహారిణివైనట్టి తల్లీ
భ్రమరాంబికా మాకు రక్షణ నొసగవే //మహిమాన్విత//




# సీతాదేవి మడి ఇది.

నిజానికి ఈ సీతమడి విశేషం ఏమిటంటే రామాయణం ప్రకారం ఈ ప్రాంతం (ఇప్పుడు బీహార్‌లో ఉంది) జనకుడి పాలనలో ఉండేది.. పునౌరా (ఇపుడు పునరాథాం)లో జనకుడు నేలను దున్నుతుంటే తనకు సీత దొరికింది...దేవుడిచ్చిన బిడ్డగా తీసుకెళ్లి పెంచుకుంటాడు. జనకుడి నివాసంగా పేర్కొనే జనక్‌పూర్ ఇప్పుడు నేపాల్‌లో ఉంది. అది ఈ సీతామడికి దాదాపు 60కిలోమీటర్ల దూరం... ఈ సీతామడి జిల్లా సరిహద్దులు కూడా నేపాల్‌తో కలిసే ఉంటాయి.సీత దొరికిన స్థలంలో చాలామంది భక్తులు పూజలు చేస్తుంటారు. ఉత్తరప్రదేశ్‌లోనూ వారణాసి,అలహాబాద్ మధ్యలోనూ ఓ సీతామడి ఉంది. అయితే అది కొత్తగా వెలసిన ప్రాంతంలా కనిపిస్తుంది.దాన్ని సీత స్వచ్ఛందంగా భూమాత ఒడిలోకి వెళ్లిపోయిన స్థలంగా భక్తుల నమ్మకం.ఇదీ కథ.

# వెంకటగిరిలో వైభవంగా జరిగిన శంకరజయంతి ఉత్సవాలు








ఏప్రిల్ 27 వతేదీ నుండి 30వ తేదీవరకు నెల్లూరు జిల్లా వెంకటగిరి శంకరమఠంలోశ్రీశంకరజయంతి ఉత్సవాలు నిర్వ హించారు. 27వ తేది నుండి 4రోజులపాటు ఉదయం మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు జె.వి.యస్. శాస్త్రి ఆధ్వ ర్యంలో జరిగాయి. ప్రతిరోజు సాయంత్రం పి. రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో చక్కగా మధురంగా నామ సంకీర్తన చేశారు. మైలవరం మురళీకృష్ణ సంస్కృత ఆంధ్రసాహితీవేత్త ఉత్సాహభరితంగా ఆదిశంకరాచార్య విజయం ప్రవచనం చేశారు.కంభంపాటి సుబ్రహ్మణ్యం ఆంధ్ర,ఆంగ్ల, తమిళ భాషా సాహితీవేత్త సనాతన ధర్మానికి ఆధ్యులూన గురువులు త్రిమతా చార్యులు ద్వైత,విశిష్టాద్వైత, అద్వైత మతాచార్యుల విశిష్టతను వివరంగా ప్రవచనం చేశారు. శంకరబాల వికాస్ బాలబాలికలచే ఆధ్యాత్మిక స్ఫూర్తి సద్గుణాల ఘనత తెలియచేసేలా శ్రీమతి కరుణసాగర్ మరియు సుంకర రవికుమార్ దర్శకత్వంలో చక్కగా నృత్య,నాటిక,ప్రదర్శనలు,పద్య,శ్లోక పఠనం చేసి శ్రోతలను ఆనందపరవసులను చేశారు.30వతేదీన వి.వి.యస్. వినోదకుమార్ శంకరమఠం నిలయ విద్వాంసులు గాయకులు గంటన్నర సేపు గాత్ర కచేరి చేశారు. మే 2వతేదీన 8సంవత్సరాల బాలుడు చి॥ నాగసాయి వెంకట కౌసిక్ సుస్వరంతో చక్కగా వేదపఠనం చేశారు. -భాస్కర సూర్యనారాయణ

**ఎదుటి వారిని భయపెట్టేలా వాదించే వాళ్లు తమ తెలివి తేటలు సహజంగానే తక్కువ అని తెలియజేస్తారన్న మాట.**



# మే నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి (దైవమ్ సౌజన్యంతో)

**మేషం :**



మధ్యమ ఫలితాలు ఉన్నాయి. మీ మీ రంగాల్లో ఆచీ,తూచీ వ్యవహరించాలి. ఆత్మవిశ్వాసమే శ్వాసగా ముందుకు సాగితే విజయం వరిస్తుంది.అడ్డుతగిలే వారు ఉన్నారు.కీలక విషయాల్లో పెద్దల జూచనలు అమృత గుళికల్లా పనిచేస్తాయి. ఎట్టిపరిస్థితుల్లోనూ బద్ధకాన్ని దరి చేరనీయకండి. ఆరోగ్యమే మహాభాగ్యమని మరువకండి. శ్రీఆంజనేయస్వామి ఆరాధన శుభప్రదం.

**వృషభం:**




మధ్యమ ఫలితాలు ఉన్నాయి. చేపట్టిన పనిలో శ్రమ పెరగకుండా చూసుకోవాలి. స్వల్పధనలాభం ఉంది. ఒక విషయంలో మనోసంతోషాన్ని పొందుతారు. ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం. బంధుమిత్రులతో వివాదాలకు పోకూడదు. ఆర్థిక నియంత్రణ అవసరం. గిట్టని వారితో జాగ్రత్త. విదేశీయానం సూచితం. విష్ణుసహస్రనామాలు చదివితే మంచి జరుగుతుంది.

**మిథునం:**




మిశ్రమ కాలం. మీ బలా బలాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగితే సత్ ఫలితాలు వస్తాయి. ఆటంకాలకు భయపడవద్దు. అనుకున్న పని నెరవేరుతుంది. ఆరోగ్యం సహకరిస్తుంది. సంతోషంగా గడుపుతారు. వస్త్ర,ధాన్యాది లాభాలు,మనోధైర్యం,విద్య,వినోద సుఖం కలుగుతాయి. ఆర్థిక విషయాల్లో ఆచీ తూచీ వ్యవహరించండి. కోపం అదుపులో పెట్టుకోండి. కొన్ని సంఘటనలు భయాందోళనలు కలిగిస్తాయి. సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సందర్శన మేలు చేస్తుంది.

**కర్కాటకం:**



చిత్తశుద్ధితో చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు.నూతన వస్త్ర లాభం.గురువుల పట్ల భక్తిశ్రద్ధలు ఉంటాయి. మీ స్వధర్మం మిమ్మల్ని కాపాడుతుంది. కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు రాకుండా జాగ్రత్తపడాలి. కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయంలో శ్రద్ధ చూపండి. ఆర్థికంగా పొదుపు సూత్రాన్ని పాటించాలి. స్థాన చలనం సూచితం. అధికారుల కోపానికి లోనవక ఓర్పుగా వ్యవహరించండి. శివారాధన వల్ల మంచి జరుగుతుంది.

**సింహం :**



మొదలు పెట్టిన పనులు మందకొండిగా సాగుతాయి. ఉత్సాహంగా పనిచేయాల్సిన సమయమిది. ఆర్థిక ప్రణాళికలతో సంపాదనలో స్థిరత్వం వస్తుంది. బంధుమిత్రులను కలుస్తారు. ఒక ముఖ్యమైన విషయంపై పెద్దలను కలుస్తారు. ఫలితం అనుకూలంగా ఉంటుంది. మాటవిలువను కాపాడుకోవాలి. శత్రువర్గం పెరుగుతుంది. నిరుత్సాహం చెందవద్దు. గోవిందనామాలు చదివితే మంచి జరుగుతుంది.

**కన్య :**



భాధ్యతాయుతంగా పనిచేస్తే సత్ఫలితాలు అందుకుంటారు. మీ ధర్మాన్ని గ్రహించి పనులు చేయాలి. మిత్రులవల్ల మేలు జరుగుతుంది. ఖర్చులు పెరుగుతాయి. స్వల్ప అనారోగ్య సమస్యలు వస్తాయి. రక్త సంబంధీకులతో ఆచీ,తూచీ వ్యవహరించాలి.శ్రమ అధికమవుతుంది. ప్రయాణాల్లో అజాగ్రత్త వద్దు. దత్తాత్రేయ స్వామి ఆరాధన మంచి ఫలితాన్ని ఇస్తుంది.

**తుల :**



మధ్యమ ఫలితాలు ఉన్నాయి. ఆత్మవిశ్వాసంతో పనులను పూర్తి చేస్తారు. కీలక వ్యవహారాల్లో తోటివారి సలహాలు మేలు చేస్తాయి. వ్యాపార విషయాల్లో స్వంత నిర్ణయాలు పనిచేయవు. ఏ పనీ చేసినా కుటుంబ సభ్యులకు చెప్పి చేయడం ఉత్తమం. ఎవ్వరితోనూ విభేధించకండి. ఆదాయం కంటే వ్యయం పెరుగకుండా చూసుకోవాలి. అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. శ్రీలలితాదేవి నామస్మరణ ఉత్తమం.

**వృశ్చికం:**




మంచి కాలం. మీరు అనుకున్న పనిని విజయవంతంగా పూర్తిచేయగలుగుతారు. వస్త్ర,ధాన్య లాభాలు ఉంటాయి. ఆరోగ్యం సహకరిస్తుందిఇ. మనోధైర్యం కలిగి ఉంటారు. విద్యార్థులు విద్యలో రాణిస్తారు. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.ఆదాయ మార్గాలు పెరుగుతాయి. కుటుంబ సభ్యుల వల్ల శ్రమ అధికమవుతుంది.మనో విచారం కలిగించే సంఘటనలకు దూరంగా ఉండాలి. విష్ణు ఆలయ సందర్శనం శ్రేయోదాయకం.

మిగతా ప్రక్క పేజీలో . . .

34వ పేజీ తరువాయి. . .

**ధనుస్సు:**



మనోధైర్యంతో అనుకున్నది సాధిస్తారు. గంభీరంగా ఉంటారు. విందు,వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులను కలుస్తారు.సంతోషకరమైన జీవితాన్ని గడుపుతారు. బుద్ధి బలంతో ధన లాభం ఉంటుంది. సాహసానికి పరీక్షా కాలం. పై అధికారులతో అతి చనువు పనికి రాదు. అందరికీ ఆమోద యోగ్యమైన పనులు చేయడం ద్వారా విజయాలకు త్వరగా చేరుకోవచ్చు. నృశింహస్వామి ఆరాధన చేస్తే మంచిది.

**మకరం :**



వృత్తి ఉద్యోగ వ్యాపారాది రంగాల్లో చక్కగా రాణిస్తారు. మీ పనితీరుకు ప్రశంసలు లభిస్తాయి. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. ధన,వస్త్ర లాభాలు కలుగుతాయి. గొప్ప వ్యక్తుల సాంగత్యం కలుగుతుంది. వ్యాపారంలో ఆర్ధిక ఇబ్బందులు ఎదురవకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. దుష్టజన సహవాసం వల్ల తప్పుడు నిర్ణయాలు తీసుకుంటారు. స్వల్ప ఆనారోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి.గణపతి ఆరాధన వల్ల విఘ్నాలు తొలగుతాయి.

**కుంభం :**



నూతనోత్సాహంతో కొత్త పనులకు శ్రీకారం చుడతారు. పనిలో శ్రమ పెరిగినప్పటికి మనోభీష్టం నెరవేరుతుంది. ఆదాయ మార్గాలు పెరుగుతాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. మీరు తీసుకునే నిర్ణయాలు మీ భవిష్యత్తును నిరేశిస్తాయి."ఆలశ్యం అమృతం విషం" అనే మాటను మరువకండి. బంధుమిత్రులవల్ల మేలు జరుగుతంది. భోజన సౌఖ్యం ఉంటుంది. ఆరోగ్యం పర్వాలేదని పిస్తుంది. కొన్ని సంఘటనలు మనో విచారాన్ని కల్గిస్తాయి. సాయిసత్‌చరిత్ర చదివితే మంచి జరుగుతుంది.

**మీనం :**



ఉత్సాహంగా పనిచేసి మంచిపేరు సంపాదిస్తారు. విజయాన్ని అందుకుంటారు. ఆర్ధిక స్థోమత పెరుగుతుంది. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. కుటంబ వాతావరణం అనుకూలంగా ఉంటుంది. ఆరోగ్యం అన్ని విధాలా సహకరిస్తుంది. దుష్టులకు దూరంగా ఉండండి. అనవసర విషయాల్లో తలదూర్చకుండా ఉండటం మంచిది. శివ నామస్మరణ ఉత్తమం.


## యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది. **కొద్ది కాపీలే ఉన్నాయి.**

వెల రూ.300/-,కావలసిన వారు సంప్రదించగలరు-

***యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.***


## జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు.............................................................

పుట్టిన తేది...................................

పుట్టిన సమయం..............................ఉదయం/రాత్రి

పుట్టిన స్థలం...................... (దగ్గరిపట్టణంపేరు)............

వృత్తి..............................

ఫోన్/సెల్ నెం................................................

మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి)...........................

.............................................................................

.............................................................................

<u>గమనిక:</u>

కూపన్ యజ్ఞోపవీతం

చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము


## ఇంటర్‌నెట్‌లో

## మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాలు ఉంచడమేగాక,**3**నెలల పాటు యజ్ఞోపవీతం పత్రికలో ఫోటోతో ఉచితంగా ప్రచురిస్తూ,**3**నెలలు పత్రికను ఉచితంగా మీకు పంపబడుతుంది.

కేవలం **రూ.1050/-** మాత్రమే.

**వివరాలకు:**

సెల్:9966250595


**మనం మొదటి దెబ్బ కొట్టాం అంటే,వాదనలో ఓడిపోయినట్టు ఒప్పుకున్నామన్న మాట.**

# యజ్ఞోపవీతం వివాహబంధం

**వరుడు కావలెను:**- ఆరువేల నియోగి, శింగంపల్లి సాయి లక్ష్మీ లావణ్య, 19-2-1991,ఉద॥ 9.45ని॥లకు,భారద్వాజస, అశ్వనీ ప్రధమ పాదం, ఇంటర్,డి.ఇ.డి, డిగ్రి (పథమ సం॥),5", చామనచాయ,**కా.వి:**ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం,**కాంటాక్టు:** శింగంపల్లి శ్యాంప్రసాదరావు, కొండారెడ్డిపల్లి, 523227,హనుమంతునిపాడుమండలం,పోస్టు,ప్రకాశంజిల్లా,సెల్:**9441842317.**

**2.**ఆరువేల నియోగి,వాకిచెర్ల కాంతిసుధ **(డైవర్సీ),**8-12-1980, ఆత్రేయస, మూలా నక్షత్రం-2వపాదం,డిప్లొమా (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్),5",తెలుపు,టాటా ఇన్సూరెన్సు నెలకు రూ.9,500/-, **కా.వి:** మంచి ఉద్యోగం, నెలకు.రూ.50వేలు పైబడి ఉండాలి,వైదీకి/నందవైదీకులైనా ఫర్వాలేదు.**కాంటాక్టు:**వి.వెంకట సుబ్బయ్య,అడ్వకేట్,న్యూ బద్వేల్ రోడ్డు,గిద్దలూరు,ప్రకాశంజిల్లా,సెల్: 9989372426.(3-1)

**3.**ములకనాడు,బెడుతూరి సాయికీర్తన,7-7-1994,భరద్వాజ,మృగశిర,తెలుపు,యం.ఫార్మశి, **కా.వి:** మంచి సాంప్రదాయం, ప్రభుత్వ ఉద్యోగం, **కాంటాక్టు:** బి.యస్.యన్.శర్మ,ప్లాట్ నెం.201,బి.యం.ఆర్.రెసిడెన్సీ,శారదా మందిరం దగ్గర,శారదానగర్,అనంతపురం-**ఫోన్ నెంబరు తెలుపలేదు.**(1-1)

## వధువు కావలెను



**1.శ్రీవైష్ణవ,**దిట్టకవి శ్రీరామచంద్ర విజయసారధి కౌశికస,ఆరుద్ర-2పాదం, 28-1-1972,, అర్ధ రాత్రి 1.37నిముషాలు, 5.5", బి.యస్.సి., పి.సి డి.పి. యం (యం.బి.ఏ-హెచ్.ఆర్), యం.ఏ., (ఫిలాసఫి), విజయవాడలో ఇంటిపరకరముల హోల్‌సేల్ షాపులో పార్టనర్ షిప్,నెలకు రూ.20వేలు ఆదాయం, రూ.20లక్షల యఫ్.డిలు కలవు,4ఎకరముల మాగాణి కలదు,( సుమారు 6కోట్ల విలువ జేయును), యఫ్.డిలమీద వడ్డీగా రూ.60వేల వడ్డీ వచ్చును. **కా.వి:** శ్రీవైష్ణ లేదా వైఖానస శాఖలకు చెందినదై ప్రధమ వివాహ వధువై ఉండవలెను.చదువు,కట్నకానుకల గురించి పెద్దగా పట్టింపులేదు. **కాంటాక్టు:** డి.పి.యస్.ఆచార్యులు, మంటడ గ్రామం,కృష్ణాజిల్లా,-521256, ఫోన్:08676- 235392, సెల్:8790 468016,**మరో కాంటాక్టు :** కె.ఏ.యల్.కుమారి ,పెనుగొండ, పశ్చిమగోదావరిజిల్లా, ఫోన్:08819- 246431,సెల్: 995 9128561.(5-5)

**2.ప్రధమశాఖ,**వేలూరు వేంకట ఫణికృష్ణ,10-4-1981,కౌండిణ్యస,ఆరుద్ర-4వ పాదం,బి.యస్.సి. యం.బి.ఏ., 5.10",సాఫ్టువేర్ ఇంజనీర్,యల్ అండ్ టి ఇన్‌ఫోటెక్,బెంగళూరు,నెలకు రూ.65వేలు,కా.వి: ఏదైనా డ్రిగ్రీ,యం.బి.ఏ/యం.సి.ఏ/యం.యస్.సి,చదవిన అమ్మాయి,శాఖపట్టింపులేదు,**కాంటాక్టు:** వి.వి.మధుసూధన్ (టీచర్),ఆక్స్‌ఫర్డ్ స్కూలు ప్రక్కన, ఇ.నెం.9-231(3), నీలకంఠం వారి వీధి, కనిగిరి-523230, ప్రకాశంజిల్లా, సెల్:986651 4532, 9014741177.(6-3)

**3.వైదీకి,తెలగాణ్యులు,**కందర్ప శ్రీధర్,8-11-1975,హరితస,పూర్వాషాడ-2వ పాదం,బి.యల్.,5.5",లాయర్‌గా ప్రాక్టీసు,**కా.వి:** పది చదివినా గృహిణిగా ఉంటేచాలు,సంతానం లేని ద్వితీయ వివాహం చేసుకొనే అమ్మాయి అయినా ఫర్వాలేదు.**కాంటాక్టు:** కె.సూర్యభాస్కర్,17-31-8,టీచర్స్ కాలని,లలితానగర్, రాజమండ్రి,సెల్: 7382287199.(6-2)

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు గర్వపడు !**
**బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన సంప్రదాయాలను ఆచరించు !**
**ఆదర్శవంతునిగా ప్రవర్తించు ! .**
**ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్థి !!**


### చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా 20వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి 30వతేదీలోగా పత్రిక మరోకాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. *పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స్ మాత్రమే పంపండి.*
ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్ధన. -సంపాదకులు



# బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం -హైదరాబాద్

శ్రీ.ఎ. సుదర్శనరావు, బి-17,యఫ్:2,కేంద్రీయవిహార్,మియాపూర్,హైదరాబాద్-500049.
ఫోన్: 040-23046192,సెల్:9963203924.



## వరులు:

**1.**భారద్వాజస,ఆరువేల నియోగులు,ఉండవల్లి వేణు మాధవ్ ,4-10-1988, రాత్రి.11.50,అనంతపురం, పుష్యమి-3, 5.11", బి.టెక్,ఇన్ఫోటెక్, సాఫ్టువేర్ ఇంజనీర్,హైదరాబాద్,నెలకు రూ.75 వేలు,తండ్రి: శేషప్రసాదు,ఉండవల్లి,సెల్: 9849364203, 08645-272312.

**2.**కౌండిన్యస,ఆరువేలనియోగి,పొత్తూరి వెంకటశ్రీరామ్, 20-10-88,ఉదు॥ 4.30లకు,శ్రవణం-4 పాదం, 5.11", బి.టెక్, సాఫ్టువేర్ ఇంజనీర్, ఎం.యస్., 75000యు.యస్.ఏ డాలర్లు, తండ్రి: పూర్ణచంద్రరావు, గుంటూరు,సెల్: 9849668985.

**3.**కౌశికస,వైదీకి,వెలనాడు,అంబడిపూడి శ్రీనివాసు, డైవర్సీ,2-5-1987, మంథని,ఉదు॥ 8.40ని॥లకు, 5.11",మృగశిర-4,బిటెక్ సాఫ్టువేర్ ఇంజనీర్,తండ్రి: శివప్రసాద్,హైదరాబాద్ సెల్: 09866828956, 040- 27626852.

**4.**హరితస,ఆరువేల నియోగులు,వి.కిరణ్, 19-1-1979,ఉదు॥ 9.36,హైదరాబాద్,5.0",డిగ్రి. యం.బి.ఏ., హెచ్ ఆర్.మేనేజరు, వార్షికంగా రూ.6 లక్షలు,తల్లి: వి,రమాదేవి,సెల్: 9494017700

**5.**శ్రీవత్స,వైదీకి,వెలనాడు,పోతుకుచ్చి శ్రీరామ కుమార్ మల్లిక్, 26-5-1974,ఉదు॥ 10.28 లకు యం.బి.ఏ., సొంత వ్యాపారం, నెలకు రూ. 30వేలు ఆదాయం, 5.10", కాంటాక్టు: యమ్. కమల, ఏలూరు, సెల్: 9705191005.

## వధువులు:

**1.**హరితస,వైదీకి,వెలనాడు,టి.అరుణ,16-9-1990,ఉదు॥ 11.07,విజయవాడ,ఆశ్లేష-3,5.8",బి.టెక్,తండ్రి: టి. భరత్ కుమార్, హైదరాబాద్, సెల్:913362670, 9866183223

**2.**కౌండిన్యస,వైదీకి,వెలనాడు, చల్లా హర్షిత,హరితస, 7-5-19 77,మధ్యా॥2.25,కొత్తగూడెం,శ్రవణం-4 ,5.3",అందం,బి.టెక్,యం.యస్.,యు.యస్.ఏ.,సాఫ్టువేర్ ఇంజనీర్,మంచి జీతం, తండ్రి: సిహెచ్.శివరామ్ ,హైదరాబాద్,ఫోన్: 040- 3540372, సెల్:9704770791, 9049561160.

**3.**కౌండిన్యస,నందవరికి,సుంకేసుల అనూష, 30-10-89,5",యం.టెక్,సాఫ్టువేర్ ఇంజనీర్,హైదరాబాద్ ,స్వాతి-4,తండ్రి: రాము,టెలిఫోన్స్,మహబూబ్‌నగర్,సెల్: 9491307178,ఫోన్:08542-2447577.

**4.**శ్రీవత్సస,మధ్వ,యు.స్వాతి,7-6-1992,రాత్రి.7.40ని॥లకు, 5.1",బి.టెక్.,ఐ.టి., వార్షికంగా రూ.6లక్షల 30వేలు, **కాంటాక్టు:**వి.వి.కృష్ణ,హైదరాబాద్,సెల్: 9014120091, 800870 0333.

**5.**జమదగ్ని,మధ్వ,ప్రతినిధి అనూష,19-2-1986, మృగశిర- 3,బి.టెక్.,కంప్యూటర్స్,ఉద్యోగం,హైదరాబాద్, **కాంటాక్టు:** జి.యస్.ప్రసాద్,సెల్: 9985190286, 040-27731659.

## నెల్లూరులో ఘనంగా జరిగిన వివాహ పరిచయవేదిక

బాలాజీనగర్ బ్రాహ్మణ సంఘం మరియు రాష్ట్ర బ్రాహ్మణ వివాహ పరిచయ వేదికల సమాఖ్య ఆధ్వర్యంలో నెల్లూరులోని శ్రీకురువాడ సత్యనారాయణ కళ్యాణమండపంలో మార్చి 26వతేదీన ఘనంగారిగింది. 13జిల్లాల ప్రతినిధులు సుమారు 400మంది పేర్లు నమోదు చేసుకున్నారు. దాదాపు 30సంబంధాల వాళ్ళు వివాహానికి సంసిద్ధులయ్యారు.ఈ వేదికకు హాజరైనవారికి భోజన,వసతిని నెల్లూరుజిల్లా బ్రాహ్మణసంఘం ఏర్పాటు చేశారు.గుడ్ల దోసవాసు దేవరావు,ఇసుకపల్లి కామేశ్వరరావు,కొండూరి ఉమామహేశ్వరరావు,డి.ప్రభాకరరావు తదితరులు హాజరయ్యారు.(వంకా శ్రీహరిప్రసాదరావు)

# జూన్ ౨౯నుండి జులై ౧వరకుశ్రీఓరుగంటిమవేంకట రమణయ్య శతజయంతి ఉత్సవాలు!

ప్రముఖస్వాతంత్ర్యసమరయోధులు,సీనియర్ జర్నలిస్ట్ కీ॥శే॥ ఓరుగంటి వేంకట రమణయ్యగారి శతజయంతి ఉత్సవాలు జూన్ 29వ తేదీ నుండి జులై 1వ తేదీ వరకు మూడురోజులు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించాలని నిర్ణయించినట్లు మే 4వతేదీన శ్రీ ఓరుగంటి వేంకటరమణయ్య కాన్ఫరెన్సుహాల్‌లో జరిగిన ఉత్సవ కమిటి హడ్‌హాక్ కమిటీలో నిర్ణయించినట్లు డా॥అన్నపురెడ్డి వీరారెడ్డి తెలిపారు.జూన్ 2వ తేదీన మొదటి రోజు ప్రెస్ క్లబ్ నుండి ర్యాలీని,అనంతరం ఓ.వి.ఆర్ విగ్రహానికి పూలమాల,ఆ తదుపరి ప్రెస్‌క్లబ్‌లో సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.జూన్ 30వతేదీ రెండవ రోజు ప్రెస్‌క్లబ్‌లో బీదలకు వస్త్రదానము,అన్నదానం,అనంతరం సభ నిర్వహించబడుతుందని, జులై1వ తేదీన ప్రెస్‌క్లబ్‌లో సభను నిర్వహించబడుతుందని వీరారెడ్డి తెలిపారు. ప్రతిరోజూ ఆంధ్రరాష్ట్రంలో పేరెన్నికగల సంపాదకులు ప్రజాశక్తి సంపాదకులు తెలకపల్లి రవి,విశాలాంధ్ర సంపాదకులు రాఘవాచారి,సీనియర్ పాత్రికేయులు తుర్లపాటి కుటుంబరావు,పొత్తూరి వెంకటేశ్వరరావులను ప్రస్తుత ప్రెస్ అకాడమీ చైర్మన్ వాసుదేవ దీక్షితులను ఆహ్వానించి ఘనంగా సన్మానించాలని నిర్ణయించినట్లు వీరారెడ్డి వివరించారు.ఓరుగంటి వేంకటరమణయ్య సమకాలికులను కూడా సత్కరించాలని నిర్ణయించినట్లు తెలిపారు.స్థానిక యం.యల్.ఏను మాజీ యం.యల్.ఏలతో పాటు ఒంగోలు యం.పి.వై.వి.సుబ్బారెడ్డి,ఒంగోలు యం.యల్.సి,మాగుంట శ్రీనివాసరెడ్డి ,జిల్లా మంత్రి సిద్దారాఘవరావును ఆహ్వానించాలని నిర్ణయించినట్లు చెప్పారు.ఈ సమావేశంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నూకాని వెంకట రమణ,నెలనెలావెన్నెల కార్యదర్శి కె.వి. రమణారెడ్డి,ఆధ్యాత్మిక ప్రవచకులు తాళ్ళూరు.దుర్గావెంకటేశ్వరరావు, ఓరుగంటి వేంకటరమణయ్య కుమారులు సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటి మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

**గమనిక:** ఈ పేజీలో ఒకనెల ప్రచురించడానికి వధూ/వరులు రూ.100/-,ఫోటోతో రూ.200/- పంపిన ప్రచురించ గలం.3నెలలు రెగ్యులర్‌గా ప్రచురించుటకురూ.250/-,ఫోటోతో ప్రచురణకు-రూ.500/-చెల్లించవచ్చు . -సం॥

## ఈకూపన్ పంపుతూ మీ అబ్బాయి లేదా అమ్మాయి వివరాలు మాత్రమే ప్రచురించుటకు రూ.100/- (నెలకు) ఫోటోతో అయితే రూ.200/- పంపితే ప్రచురిస్తాము.వరుసగా 6నెలలకు రూ.500/-, ఫోటోతో 6నెలలకు రూ.1000/- చెల్లించాలి.

ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:................................................................................................

పుట్టిన తేదీ:..........................

నెల:..............................సంవత్సరం:..................................

శాఖ.................................. గోత్రం:..............................

నక్షత్రం:...................................

చదువు:........................................

ఎత్తు:..................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:.......................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:.....................................................................

.................................................................................................................................

పూర్తి చిరునామా::-...................................................................................................

.................................................................................................................................

ఫోన్:...............................సెల్:..................................

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595,**
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325,Editor:Oruganti Mallik**

## యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.




+




=150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా యివ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

## పాఠకులకు అద్భుత అవకాశం !

# సాయి సన్నిధి

బాబా భక్తుల ఆత్మీయ మాస పత్రిక

5 మంది చందా దారులను చేర్చిన వారికి ఒకరికి వార్షిక చందా ఉచితంగా ఇవ్వబడును.
వార్షిక చందా రూ. 200/-
వివరములకు : సాయిసన్నిధి, 5/52, శివాలయం వీధి, మార్కాపురం,
ప్రకాశం జిల్లా. సెల్ : 9966250595
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆన్‌లైన్ అకౌంట్ నెం. 30760713875 ఇంటర్ నెట్ బ్యాంకింగ్ వారి కొరకు IFS Code : SBIN0012918,
సిండికేట్ బ్యాంక్ అకౌంట్ నెం. 36672200102293 సాయిసన్నిధి లో చేయవచ్చు.


## మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. **400/-** మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

Licenced to Post Without Prepayment No. PMGK/RNP/Yagnopaveetham-2016-2018 Despatch Date : every Month 4th
May 2017 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20595/2007, Postal Licence No. LFNP/YV/NDL-2/1-1-2017 to 31-12-2019

Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com



Cell : 9966250595
9912417906



# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

## శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర,
## త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం. ప్రకాశం జిల్లా.

శ్లో॥ వారణాశ్యామ్ ఏకలక్షంతు । గయాయాం ద్విలక్షకం ॥ ప్రయాగే సప్త లక్షంతు ।
గోసమేతంతు శ్రీ గిరౌ ॥ పశ్చిమోత్తం పూర్వంచ । దక్షిణ ద్వారమేవచ ॥

భావం : కాశిలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన ఎంత పుణ్యమో, శ్రీశైల ప్రాగ్ద్వారమగు ఈ త్రిపురాంతక క్షేత్రమునందు ' ఒక ముద్ద ' పెట్టినను అంతటి పుణ్యం లభించును.

మీ పెళ్ళి రోజు, పుట్టిన రోజు లేదా మీ పితరుల జ్ఞాపకార్థం మీరు కోరిన తిథి లేదా తేదిన **శాశ్వత అన్నదానము** ఒక రోజు అన్నదానం జరుగుటకు రూ. 2,116/- లు.



**మన సత్రంలో గోశాల వున్నది.**
**గోశాలకు విరాళము ఇవ్వదలచినవారు**
ఒక నెల పశు గ్రాసమునకు : రూ. 5,116/- లు.
గో పూజకు : రూ. 216/- లు, చెల్లించవలయును.

మన సత్రములోని కళ్యాణ సదన్‌లో కార్యక్రమాలు నిర్వహించుటకు కేవలం రూ. 2,116/-లు చెల్లించి ఒక్కరోజు కార్యక్రమాలు నిర్వహించవచ్చు. ఈ కళ్యాణ మండపంలో ఒక ఏ.సి. రూము, ఒక నాన్ ఏ.సి. రూము కూడా కళ్యాణ మండపం తీసుకున్న వారికి ఉచితంగా ఇవ్వబడుతుంది. (కరెంటు చార్జీలు + క్లీనింగ్ చార్జీలు అధనం)

**అపర కర్మ కార్యక్రమాలు :** తద్దినం / ఏడాది కార్యక్రమములు ఈ సత్రంలో నిర్వహించుకునే వసతి కలదు. ముందుగా మాకు తెలిపిన ఆ తేదీల యందు రిజర్వేషన్ చేసి అన్ని వసతులు కల్పించబడును.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం SBI Markapur Online SB A/c. No. 32192389779 / IFS Code SBIN0012918 లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.
SBI Online Tripuranthakam Current A/c No. 34626606882, IFS Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 5/51, శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా. సెల్ :9966250595, 9912417906

ఇట్లు : అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur.

Edited, Printed, Published & Owned by Oruganti Mallik, 5/51,Sivalayam Street, Markapur-523316., Prakasam Dt., Cell : 9440458966,
Printed at Sai sannidhi offset , 5/51, Sivalayam Street, Markapur, Ph:08596-222325. Editor : ORUGANTI MALLIK